# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 27 అక్టోబర్ 2025 | సంపుటి: 22 | సంచిక: 35 | వెల: రూ.7 | పేజీలు: 12+8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## మరో స్లీపర్ బస్సులో మంటలు

### ప్రయాణికులు సురక్షితం

### ఆగ్రా-లఖ్‌నవూ ఎక్స్‌ప్రెస్‌వేపై ఘటన



**న్యూఢిల్లీ, అక్టోబర్ 26 (నినాదం):** ఆగ్రా-లఖ్‌నవూ ఎక్స్‌ప్రెస్‌వేపై మరో ప్రైవేటు బస్సులో మంటలు చెలరేగాయి. దిల్లీ నుంచి లఖ్‌నవూ మీదుగా గోండా ప్రాంతానికి వెళ్తున్న ఏసీ స్లీపర్ బస్సులో రెవ్రి టోల్ ప్లాజా సమీపంలో ఆదివారం మంటలు చెలరేగాయి. తెల్లవారుజామున 4:45 గంటల ప్రాంతంలో టోల్ ప్లాజాకు 500 మీటర్ల ముందు బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగినట్లు అధికారులు తెలిపారు. దీంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ ప్రయాణికులందరినీ కిందకు దించేయడంతో పెద్ద ..మిగతా 2లో



## సీఎం రేవంత్ ఎన్నికల ప్రచార షెడ్యూల్ ఖరారు

**హైదరాబాద్, అక్టోబర్ 26 (నినాదం):** సీఎం రేవంత్‌రెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచార షెడ్యూల్ ఖరారైంది. అక్టోబర్ 28వ తేదీనగ బహిరంగ సభతో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారాన్ని న రోడ్ షోతో ఆరంభించనున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ ఆదివారం(అక్టోబర్ 26వ తేదీ) వెల్లడించారు. నాలుగు రోడ్ షోలు, ఒక బహిరంగ సభలో సీఎం రేవంత్ పాల్గొంటారని ..మిగతా 2లో

వచ్చే వారం నుంచి 15 రాష్ట్రాల్లో 'సర్' ప్రాసెస్! 2

# ల(కి)క్కు ఎవరికో?

## నేడు మద్యం దుకాణాల టెండర్ల డ్రా

జిల్లాలో 88 దుకాణాలకు 3,899 దరఖాస్తులు

దరఖాస్తుదారుల్లో ఉత్కంఠ.. లాటరీపై గంపెడాశెలు..

వరుస ఎన్నికల నేపథ్యంలో "సిండికేట్"గా దరఖాస్తు..

అదృష్టం వరించాలని ఇష్ట దైవాలకు ప్రత్యేక పూజలు.. మొక్కులు..

తగిలితే జాక్ పాట్.. లేదంటే రూ.3లక్షలు ఫట్..



*భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మద్యం దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకున్న వారిలో ఉత్కంఠ నెలకొంది. కిక్కు లక్కు తమను వరిస్తుందా లేదా అని సోమవారం తీసే లాటరీపై గంపెడాశలతో ఎదురు చూస్తున్నారు. దరఖాస్తుల స్వీకరణ ముగియడంతో టెండర్ దారుల్లో ఉత్కంఠ నెలకొంది. ఈ సారి లక్ష్మి కటాక్షం ఎవరిని వరించబోతుందోనన్న ఆసక్తి ప్రతి ఒక్కరిలో కనిపిస్తోంది.*

*భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబరు 26 (నినాదం)*

కొత్తగా టెండర్ వేసిన వారు మొదటి అవకాశంపై ఆశలు పెట్టుకుంటున్నారు. ఇష్టదైవాలకు పూజలు చేసుకుని మొక్కులు మొక్కుకుంటున్నారు. అయితే డ్రాను పారదర్శకంగా నిర్వహించేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు కొత్తగూడెం క్లబ్ లో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈసారి ఆశించిన స్థాయిలో దరఖాస్తులు రాకపోయిన ఆదాయం మాత్రం గతం కంటే పెరిగింది. గత సీజన్లో భారీ పోటీ, అధిక దరఖాస్తులతో జిల్లాలో టెండర్లు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. 88 మద్యం దుకాణాలకు 5057 దరఖాస్తులు, రూ.2 లక్షల (నాన్ రీఫండబుల్ ఫండ్) ద్వారా సుమారు రూ.100 కోట్ల మేర ఆదాయం సమకూరింది. అయితే ఈసారి పరిస్థితి భిన్నంగా ఉంది. దరఖాస్తు ఫీజు రూ.3 లక్షలకు పెంచడంతో టెండర్ దారులు నిరాశకు గురయ్యారు. దీంతో జిల్లాలోని 88 మద్యం దుకాణాలకు 3899 టెండర్లు దాఖలయ్యాయి. రూ.116కోట్ల మేర ఆదాయం వచ్చింది.

**రూ. 3లక్షల డిపాజిట్..**

టెండర్ల ప్రక్రియలో పాల్గొనే వ్యాపారులు ప్రతీ దరఖాస్తుకు రూ.3లక్షల నాన్ రీఫండబుల్ డిపాజిట్ చెల్లించాలి. లక్కు తగలకపోతే ఆ మొత్తం తిరిగి రాదు. ఈ కారణంగా చాలా మంది కొత్తగా వ్యాపారం ప్రారంబించాలనుకున్న వారు వెనుకడుగు వేశారు. గతంలో పదుల సంఖ్యలో దరఖాస్తులు వేసి లక్కు తగలకపోయినా అనుభవం ఉన్న వ్యాపారులు ఈసారి దూరంగా ఉన్నారు. అలాగే రెండేళ్లుగా మద్యం అమ్మకాలపై కట్టుదిట్టమైన నియంత్రణలు, ధరల పెరుగుదల, కొత్త లైసెన్సింగ్ నిబంధనలు వ్యాపార లాభాలను తగ్గించాయి. దీంతో గతంలో కంటే దరఖాస్తులు వెయ్యికి పైగా తగ్గాయి. ఏపీ నుండి కూడా గతంలో పోటీ ఉండేది. కానీ ..మిగతా 2లో



## కొమరం భీమ్ తరతరాలకు స్ఫూర్తి

### మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ

జీఎస్టీలో మార్పులు ఈ సారి పండుగ సీజన్లో అన్ని వర్గాల్లో సంతోషాన్ని తీసుకువచ్చాయని ప్రధాని మోదీ అభివర్ణించారు. 127వ మన్‌కీ బాత్ ఎపిసోడ్‌లో ఆయన మాట్లాడారు. ఈ సారి సీజన్లో దేశీయ వస్తువుల కొనుగోళ్లు గణనీయంగా పెరిగాయన్నారు. వంట నూనె వినియోగాన్ని 10 శాతం తగ్గించాలని రాసిన లేఖకు సానుకూల స్పందన వచ్చిందని వెల్లడించారు.

**న్యూఢిల్లీ, అక్టోబర్ 26 (నినాదం):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం రోజున తన నెలవారీ రేడియో కార్యక్రమం "మన్ కీ బాత్"లో "జల్, జంగల్, జమీన్ హమారా" నినాదం కోసం ప్రాణాలర్పించిన ఆదివాసీ పోరాట యోధుడు కొమురం భీమ్ గురించి ప్రస్తావించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం రోజున తన నెలవారీ రేడియో కార్యక్రమం "మన్ కీ బాత్"లో "జల్, జంగల్, జమీన్ హమారా" నినాదం కోసం ప్రాణాలర్పించిన ఆదివాసీ పోరాట యోధుడు కొమురం భీమ్ గురించి ప్రస్తావించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన కొమరం భీమ్‌కు మోదీ ఈ సందర్భంగా నివాళులర్పించారు. భీమ్ ధైర్యం, త్యాగం గురించి ప్రస్తావించిన మోదీ... ఆయన లక్షలాది మంది హృదయాలపై, ముఖ్యంగా గిరిజన సమాజంలో చెరగని ముద్ర వేశారని అన్నారు. అలాగే, ..మిగతా 2లో

## సమన్వయం కొరవడితే సంతనే!

### 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం లక్ష్యం..!

### 156 రైస్ మిల్లులు.. 50కి పైగా డిఫాల్టర్లు

*జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు సీజన్ ప్రారంభమైంది. జిల్లా ఉన్నతాధికారులకు మిల్లర్లకు మధ్య సమన్వయం కొరవడితే రైతులు ఇబ్బంది పడాల్సి ఉంటుంది. ఖరీఫ్ లో ధాన్యం కొనుగోలు అంశంలో అనేక సవాళ్లు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి.*



**జగిత్యాల ప్రతినిధి అక్టోబర్ 26 (నినాదం):** జిల్లాలో మూడు లక్షల 15 వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. ఐదు లక్షల మెట్రిక్ టన్నుల వరకు దిగుబడి రానుంది. దీనికి అనుగుణంగా అధికారులు ఏర్పాటు చేసుకోవాలి. ఈ ధాన్యం కొనుగోలు అంశంలో కీలకమైనది హమాలీ సమస్య.. బీహార్ ఎన్నికలు ఉండడంతో హమాలీలు కొరత తీవ్రంగా ఉండబోతుందని తెలుస్తుంది. అడపాదడుపబడుతున్న వర్షాలు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు జరుగుతుంది. గత రెండు రోజుల క్రితం జిల్లాలోని హార్వెస్టర్ యజమాలతో జిల్లా ఉన్నతాధికారులు సమావేశం ఏర్పాటు చేసి వరి కోతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పి పంపించారు. ఐదు లక్షల మెట్రిక్ ధాన్యం కొనుగోలు చేయాల్సిన అవసరం ఉంటుందని అధికారులు ఒక అంచనాకు వచ్చారు. జిల్లాలో 92 బాయిల్డ్ రైస్ మిల్లులు 64 రా రైస్ మిల్లులు ఉన్నాయి. ఇందులో 50 మందికి పైగా మిల్లర్లు డిఫాల్ట్ జాబితాలో ఉన్నారు. జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్లు రైస్ మిల్లర్లతో సమన్వయం చేసుకొని ఈ ఖరీఫ్ గండాన్ని గట్టుఎక్కించాల్సిన అవసరం ఉంటుంది. కానీ జిల్లాలోని మిల్లర్లకు కలెక్టర్ కు మధ్య విభేదాలు పొడ చూపినట్లు ప్రచారం నడుస్తుంది. జిల్లాకు చెందిన ఓ రైస్ మిల్లరు ఈ మధ్యనే కలెక్టర్ ను కలవడానికి వెళ్లి అవమానానికి గురైనట్లు తెలుస్తుంది. గత రబీలో ..మిగతా 2లో




## దేశంలో 22 ఫేక్ యూనివర్సిటీలు

### యూజీసీ హెచ్చరిక

**న్యూఢిల్లీ, అక్టోబర్ 26 (నినాదం):** కోట్లా ముబారక్‌పుర్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ ఇంజినీరింగ్ సంస్థ విషయంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తాజాగా మరోసారి హెచ్చరికలు జారీ చేసింది. అనుమతులు లేని డిగ్రీ కోర్సులను నిర్వహిస్తోందని పేర్కొంది. ఆ సంస్థ జారీ చేసే డిగ్రీలకు ఎలాంటి విలువ లేదని తెలిపింది. అసలు ఈ విశ్వవిద్యాలయాన్ని కేంద్ర, రాష్ట్ర ..మిగతా 2లో

## బస్సు ప్రమాద కుటుంబ సభ్యులకు మృతదేహాల అప్పగింత

### కర్నూలు బస్సు దుర్ఘటనలో 19 మంది మృతి

డీఎన్ఏ పరీక్షల ద్వారా మృతులను గుర్తించిన అధికారులు

ప్రమాదం తర్వాత పారిపోయిన పిలియన్ రైడర్ అరెస్ట్



కర్నూలు, అక్టోబర్ 26 (నినాదం): కర్నూలు సమీపంలో జరిగిన ఘోర బస్సు అగ్ని ప్రమాదంలో మృతి చెందిన 19 మందిలో 18 మంది మృతదేహాలను డీఎన్ఏ పరీక్షల అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. 2

## నెంబర్ ప్లేట్ ఒక్కటే వాహనాలు మూడు

ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి.. నిబంధనలు బేఖాతారు

ప్రమాదం జరిగితే పరిస్థితి ఏమిటి ?

పలుమార్లు చెప్పిన పట్టించుకోని రవాణా శాఖ అధికారులు 6

## పులి పోయింది.. చిరుత వచ్చింది






### సరిహద్దులు దాటుతున్న వన్యమృగాలు

నాలుగు మాసాల క్రితం రెండు పులుల సంచారం

మళ్లీ తాజాగా మహాముత్తారం అడవుల్లోకి చిరుత

అప్రమత్తంగా ఉండాలంటున్న ఫారెస్ట్ అధికారులు



**గత నాలుగ మాసాల క్రితం జయశంకర్ భూపాలపల్లి, ములుగు, పెద్దపల్లి జిల్లాల్లో పెద్దపులి సంచరించిన విషయం తెలిసిందే. కొద్ది రోజుల తర్వాత తిరిగి దండకారణ్యంలోకి పెద్దపులి వెల్లిపోగా తాజాగా మహాముత్తారం అడవుల్లోకి చిరుత ప్రవేశించి భయాందోళనలు సృష్టిస్తోంది.**

*- జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం)*

ఇటీవలి కాలంలో సరిహద్దులు దాటి తూర్పు అడవుల్లోకి వన్యమృగాలు ప్రవేశిస్తున్నట్లు తెలుస్తోంది. ఛత్తీస్ గడ్, మహారాష్ట్ర అడవుల్లో ఉండే వన్యమృగాలు దారి తప్పి సరిహద్దులు దాటుతున్నాయి. తాజాగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం అడవుల్లో సంచరిస్తున్న చిరుతపులితో పరిసర గ్రామాల ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

**గొర్రెల మందపై దాడి..**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం జీలపల్లి పంచాయతీ పరిధి వర్లపల్లి గ్రామ సమీపంలో శుక్రవారం రాత్రి గొర్రెల మందపై చిరుత పులి దాడి చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. ఈ దాడిలో రెండు గొర్రెలు మృతి చెందాయి. శనివారం ..మిగతా 2లో




## ఇంట్లో ఈగల మోతా... బయట పల్లకిల మోతా.!

### కాంగ్రెస్‌పై హరీశ్‌రావు సెటైర్లు

**హైదరాబాద్, అక్టోబర్ 26 (నినాదం):** కాంగ్రెస్‌లో అంతర్గత కలహాలు ఉధృతంగా కొనసాగుతున్నాయంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శలు గుప్పించారు. "ఇంట్లో ఈగల మోతా.. బయట పల్లకిల మోతా కాంగ్రెస్ పరిస్థితి," అని ఆయన ఎద్దేవా చేశారు. పంపకాల విషయంలో తేడాలు రావడంతో మంత్రులు, ముఖ్యమంత్రి ఒకరినొకరు తన్నుకుంటున్నారని వ్యాఖ్యానించారు. "మొన్న కొండా సురేఖ ..మిగతా 2లో

## జూబ్లీహిల్స్‌లో గెలుపు మాదే

### మంచి మెజారిటీతో గెలుస్తాం

### టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్



**న్యూఢిల్లీ, అక్టోబర్ 26 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నగర పరిధిలో ఉన్న జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగనున్న ఉప ఎన్నికలో గెలుపు తమదేనని ధీమా వ్యక్తం చేశారు టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్. ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న ఆయన మీడియాతో చిట్‌చాట్‌లో పాల్గొన్నారు. దీనిలో భాగంగా ..మిగతా 2లో

## బస్సు ప్రమాద కుటుంబ సభ్యులకు
# మృతదేహాల అప్పగింత

**మొదటి పేజీ తరువాయి...**

గత రెండు రోజులుగా కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించిన డీఎన్ఏ పరీక్షల ప్రక్రియ ఆదివారం పూర్తి కావడంతో అధికారులు మృతదేహాలను కుటుంబాలకు అందజేశారు. కర్నూలు జిల్లా కలెక్టర్ ఎ. సిరి ఈ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించారు. మృతుల కుటుంబాలకు మరణ ధృవీకరణ పత్రాలు కూడా జారీ చేశారు. మృతదేహాలను వారి స్వస్థలాలకు తరలించేందుకు అధికారులు ప్రత్యేక అంబులెన్సులను ఏర్పాటు చేశారు. మృతులలో ఆరుగురు ఆంధ్రప్రదేశ్, ఆరుగురు తెలంగాణకు చెందిన వారు కాగా.. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన చెరో ఇద్దరు, ఒడిశా, బీహార్‌కు చెందిన ఒక్కొక్కరు ఉన్నారు. మరో మృతదేహాన్ని గుర్తించాల్సి ఉండటంతో దానిని జీజీహెచ్‌లోనే భద్రపరిచారు. ఇంతలో, చిత్తూరు జిల్లాకు చెందిన ఓ వ్యక్తి తన తండ్రి ఈ ప్రమాదంలో మరణించి ఉండవచ్చని పోలీసులను ఆశ్రయించడంతో, డీఎన్ఏ పరీక్ష ద్వారా గుర్తింపు ప్రక్రియ పూర్తి చేస్తామని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.

**ప్రమాదం జరిగిందిలా...**

హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతున్న ఈ ప్రైవేట్ బస్సులో ఇద్దరు డ్రైవర్లతో సహా మొత్తం 46 మంది ప్రయాణిస్తున్నారు. ఆదివారం తెల్లవారుజామున 3 నుంచి 3:15 గంటల మధ్య కర్నూలు శివార్లలోని చిన్నటేకూరు వద్ద ఈ దుర్ఘటన జరిగింది. రోడ్డు డివైడర్‌ను ఢీకొని కిందపడి ఉన్న ఓ మోటార్ సైకిల్‌ను బస్సు వేగంగా వచ్చి ఢీకొట్టింది. సుమారు 200 మీటర్ల దూరం బైక్‌ను ఈడ్చుకెళ్లడం వల్ల నిప్పురవ్వలు చెలరేగి, బైక్ నుంచి లీకైన ఇంధనం కారణంగా బస్సుకు భారీగా మంటలు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు చిన్నారులతో సహా 19 మంది సజీవ దహనం కాగా, ఇద్దరు డ్రైవర్లు సహా 27 మంది అద్దాలు పగలగొట్టుకుని ప్రాణాలతో బయటపడ్డారు.

**దర్యాప్తులో కీలక విషయాలు**

పోలీసుల దర్యాప్తులో ఈ ఘటనకు కారణమైన పరిస్థితులు వెలుగులోకి వచ్చాయి. బి. శివశంకర్ (22) అనే యువకుడు మద్యం మత్తులో బైక్ నడుపుతూ డివైడర్‌ను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అతని వెనుక కూర్చున్న ఎర్రిస్వామి అలియాస్ నాని స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ప్రమాదం తర్వాత, రోడ్డు మధ్యలో పడి ఉన్న బైక్‌ను పక్కకు తీసేలోపే వేగంగా వచ్చిన బస్సు దానిని ఢీకొట్టింది. బస్సుకు మంటలు అంటుకోవడం చూసి భయంతో నాని అక్కడి నుంచి పారిపోయాడు. ప్రమాదానికి ముందు పెట్రోల్ పంపు వద్ద రికార్డయిన సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా పోలీసులు ఎర్రిస్వామిని గుర్తించి, అతని స్వగ్రామం తుగ్గలిలో అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై ఓ ప్రయాణికుడి ఫిర్యాదు మేరకు పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బస్సు డ్రైవర్ మిరియాల లక్ష్మయ్య, వి కావేరి ట్రావెల్స్ యజమాని వేమూరి వినోద్ కుమార్‌లపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


**Chola** Enter a better life

**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032, తమిళనాడు

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ('ది రూల్స్') నిబంధనల క్రింద

సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(లు)లలోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** (ది సెక్యూర్డ్ క్రెడిటార్) **అధీకృత అధికారి** అయిన దిగువ సంతకముదారు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. డిమాండ్ నోటీసులను స్వీకరించకుండా రుణగ్రహీతలు తప్పించుకుంటున్నారని క్రింది సంతకముదారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందువలన నిబంధనల ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా ఈ నోటీసు అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల) సారాంశం దిగువ పేర్కొనబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత/లు & సహ-రుణగ్రహీత/లు ల పేరు మరియు చిరునామా | రుణ మొత్తం | డిమాండ్ నోటీసు తేది & చెల్లించవల్సిన బకాయి మొత్తం | ఆస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నం.(లు).: HL10KHL000046211 1. శ్రీ/శ్రీమతి చింతనిప్పు నవీన్ 2. శ్రీ/శ్రీమతి చింతనిప్పు అనూష చిరునామా: ఇంటి నెం. 1-38/1, వి. వెంకటాయపాలెం, ఖమ్మం, అంగెలిన నర్సింగ్ హోమ్, వివి పాలెం, తెలంగాణ-507318 ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 1-38/1, వి. వెంకటాయపాలెం, ఖమ్మం రెవెన్యూ, వి. వెంకటాయపాలెం గ్రామ రెవెన్యూ పరిధి & గ్రామ పంచాయతీ, అంగెలిన నర్సింగ్ హోమ్, వివి పాలెం -507318. | రూ. 25,00,000/- | 30.09.2025 తేది: 10.09.2025 నాటికి రూ. 25,98,952/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల తొంభై ఎనిమిది వేల తొమ్మిది వందల యాభై రెండు మాత్రమే) | తెలంగాణ, ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మం॥, వెంకటపాలెం గ్రా॥ వద్ద (కూల్చివేసిన ఇంటి నెం. 1-38/1) 276.66 చ॥గ॥ల విస్తీర్ణములో సగం పూర్తైన నివాస స్థలం యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 60 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** శకుంతల ఇల్లు, **ఉత్తరం:** పి. సుబ్బారావ్ ఖాళీ స్థలం, **దక్షిణం:** 50 అడుగుల వెడల్పు రోడ్డు. పైన పేర్కొన్న ఈ రోజు, నెల మరియు సంవత్సరమును స్వయముగా అతను/ ఆమెను సాక్షిగా సెట్ చేసుకున్నారు. |
| 2. | రుణ ఖాతా నం.(లు).: HL24MOO000075290 1. శ్రీ/శ్రీమతి జి వెంకటేష్ 2. శ్రీ/శ్రీమతి జి కవిత చిరునామా: ఇంటి నెం. హెచ్‌ఐజి 4, హౌసింగ్ బోర్డ్ కాలనీ, మహబూబ్‌నగర్, హౌసింగ్ బోర్డ్ పార్క్ దగ్గర, మహబూబ్‌నగర్, హెచ్.ఓ. తెలంగాణ - 509001 ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 10-3-85/2, ప్లాట్ నెం. 02 భాగము, ఏనుగొండ, ఏనుగొండ, మహబూబ్‌నగర్, తెలంగాణ-509001. | రూ. 23,70,000/- | 30.09.2025 తేది: 10.09.2025 నాటికి రూ. 24,32,790/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల ముప్పై రెండు వేల ఏడు వందల తొంభై మాత్రమే) | తెలంగాణ, మహబూబ్‌నగర్ జిల్లా, ఎనుగొండ గ్రా॥ & మం॥ వద్ద సర్వే నెం. 455 లో 100 చ॥గ॥ల భూమి విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 2 భాగము, వార్డు నెం. 10, బ్లాక్ నెం. 3, కొత్త నిర్మించబడిన ఇంటి నెం. 10-3-85/2 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 2లోని మిగిలిన భాగము, **పడమర:** 25 అడుగుల రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 1, **దక్షిణం:** ప్లాట్ నెం. 2లోని మిగిలిన భాగము. పైన పేర్కొన్న ఈ రోజు, నెల మరియు సంవత్సరమును స్వయముగా అతను/ ఆమెను సాక్షిగా సెట్ చేసుకున్నారు. |
| 3. | రుణ ఖాతా నం.(లు).: HL04ULY000018404 1. శ్రీ/శ్రీమతి శివకృష్ణ జుంజునూరి 2. శ్రీ/శ్రీమతి వెంకట దుర్గ నడ్డి చిరునామా: ఇంటి నెం. 1-47, సదాశివపేట, సత్తుపల్లి, ఖమ్మం, మీసేవ ఎదురుగా, సత్తుపల్లి, తెలంగాణ-507303 ఇంకా ఇక్కడ కూడా: సర్వే నెం. 39, ఇంటి నెం. 3-92 (కొత్తది), ఇంటి నెం. 4-17 (పాతది), సదాశివుని పాలెం, సత్తుపల్లి, ఖమ్మం, రైస్ మిల్ ఎదురుగా, సత్తుపల్లి- 507303. | రూ. 24,00,000/- | 30.09.2025 తేది: 10.09.2025 నాటికి రూ. 25,37,468/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల ముప్పై ఏడు వేల నాలుగు వందల అరవై ఎనిమిది మాత్రమే) | తెలంగాణ, ఖమ్మం జిల్లా, సత్తుపల్లి మం॥, సదాశివునిపాలెం గ్రామ పంచాయతీ గ్రా॥ వద్ద సర్వే నెం. 39 లో 484 చ॥గ॥ల భూమి విస్తీర్ణములో నిర్మించబడిన బోరుతో ఆర్‌సిసి రూఫ్ గృహము ఇంటి నెం. 3-92 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 28 అడుగుల జి.పి రోడ్డు, **పడమర:** చర్చి, **ఉత్తరం:** వినుకొండ అశోక్, **దక్షిణం:** కరంటి రాములు. పైన పేర్కొన్న ఈ రోజు, నెల మరియు సంవత్సరమును స్వయముగా అతను/ ఆమెను సాక్షిగా సెట్ చేసుకున్నారు. |
| 4. | రుణ ఖాతా నం.(లు).: HL25HBD000111589 1. శ్రీ/శ్రీమతి వినిల్ కుమార్ అక్కెల్లి 2. శ్రీ/శ్రీమతి అక్కెల్లి ఇందిర 3. శ్రీ/శ్రీమతి అక్కెల్లి రాములు చిరునామా: ఇంటి నెం. 18-204/14/1, ఈశ్వర్ కాలనీ, షాద్నాగ, ఫరూఖ్‌నగర్, శివాలయం టెంపుల్, మహబూబ్‌నగర్, తెలంగాణ-509216 ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 4-4, విఠ్యాల్ గ్రా॥ మరియు గ్రామపంచాయతీ, ఎన్ఎ, విఠ్యాల్ గ్రా॥, ఫరూఖ్‌నగర్ మం॥, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509410. | రూ. 24,00,000/- | 30.09.2025 తేది: 10.09.2025 నాటికి రూ. 23,10,610/- (రూపాయలు ఇరవై మూడు లక్షల పది వేల ఆరు వందల పది మాత్రమే) | రంగారెడ్డి జిల్లా, ఫరూఖ్‌నగర్ మం॥, విఠ్యాల్ గ్రా॥ వద్ద 121.36 చ॥గ॥ల విస్తీర్ణములో ఉన్న ఇంటి నెం. 4-4 (అసెస్‌మెంట్ నెం. 601) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఎ. మధుసూధన్ ఖాళీ ప్లాటు, **దక్షిణం:** ఎ. రత్నమ్మ ఇల్లు, **తూర్పు:** మల్లయ్య & ఇతరుల ఇల్లు, **పడమర:** జి.పి. రోడ్డు. |
| 5. | రుణ ఖాతా నం.(లు).: HL04DCH000049712 1. శ్రీ/శ్రీమతి ఝాన్సీ రాణి సిరికొండ 2. శ్రీ/శ్రీమతి రవీందర్ సిరికొండ చిరునామా: ఇంటి నెం. 6-6-4/1/ఎ, పి. నెం. 6ఎఫ్, 2వ అంతస్తు, ఫేజ్-2, వనస్థలిపురం, హుడా కమ్యూనిటీ హాల్, హయత్‌నగర్, తెలంగాణ-500070 ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 4-3సి371హెచ్1, పి.నెం. 371/హెచ్, సర్వే నెం. 108/జి, దేశ్‌ముఖి గ్రా॥, పోచంపల్లి మం॥, బిబి నగర్, నల్గొండ జిల్లా, బస్టాప్ దగ్గర, భువనగిరి-508126. | రూ. 25,00,000/- | 30.09.2025 తేది: 10.09.2025 నాటికి రూ. 25,83,423/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల ఎనభై మూడు వేల నాలుగు వందల ఇరవై మూడు మాత్రమే) | తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, పోచంపల్లి మం॥, దేశ్‌ముఖి గ్రా॥ వద్ద సర్వే నెం. 108/ఎన్ లో 150 చ॥గ॥ల భూమి విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 71/హెచ్1 లోని గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 1000 చ॥అ॥లు, మొదటి అంతస్తు 1000 చ॥అ॥లు, ఆర్‌సిసి రూఫ్‌తో మొత్తం ప్లింత్ ఏరియా 2000 చ॥అ॥లు కలిగిన నివాస జోన్‌లోని ఇంటి నెం. 4-3సి371హెచ్1 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 371/హెచ్2, **పడమర:** 33 అడుగుల రోడ్డు, **ఉత్తరం:** 33 అడుగుల రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 390/హెచ్1. పైన పేర్కొన్న ఈ రోజు, నెల మరియు సంవత్సరమును స్వయముగా అతను/ ఆమెను సాక్షిగా సెట్ చేసుకున్నారు. |
| 6. | రుణ ఖాతా నం.(లు).: LAP1HBD000049302 1. శ్రీ/శ్రీమతి కమాండ్ల శ్రీనివాస్ 2. శ్రీ/శ్రీమతి కమాండ్ల లత చిరునామా: ఇంటి నెం. 2-133/3/ఎ, బాలాపూర్, బాలాపూర్, కెవి రంగారెడ్డి, భులక్ష్మమ్మ దేవాలయం, బండ్లగూడ, తెలంగాణ-500005 ఇంకా ఇక్కడ కూడా: ప్లాట్ నెం. 1, సర్వే నెం. 359, బాలాపూర్ గ్రా॥, సరూర్‌నగర్, రంగారెడ్డి, భూలక్ష్మమ్మ దేవాలయం, బండ్లగూడ-500005. | రూ. 16,00,000/- | 30.09.2025 తేది: 30.09.2025 నాటికి రూ. 20,05,452/- (రూపాయలు ఇరవై లక్షల ఐదు వేల నాలుగు వందల యాభై రెండు మాత్రమే) | తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ మం॥, బాలాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 359 లో 105 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 1/భాగము యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 20 అడుగుల రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 1/భాగము, **ఉత్తరం:** 18 అడుగుల రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 2. పైన పేర్కొన్న ఈ రోజు, నెల మరియు సంవత్సరమును స్వయముగా అతను/ ఆమెను సాక్షిగా సెట్ చేసుకున్నారు. |

డిమాండ్ నోటీసులను పాటించవలసిందిగా మరియు చెల్లింపు వసూలయ్యే తేది వరకు వర్తించు వడ్డీ అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో పాటు అందులో మరియు ఇకమీదట పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి **60 రోజులలోగా** చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం రుణగ్రహీత(ల)చే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి వారి స్థిరాస్తి/ఆస్తులపై పొందిన సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీత(లు) గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తిగా రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టం క్రింద మరియు అందులోని నిబంధనల క్రింద అమ్మకం లేదా లభించే ఏదేని ఇతర పరిష్కారం కోరడం ద్వారా దానిని పరిమిత బదిలీ కాకుండా దానితో పాటు సెక్యూర్డ్ ఆస్తి(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ హక్కు కలిగియుంటారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులు వినియోగించుకునే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల) **అటాచ్ చేయుటకు మరియు లేదా సీలు చేయుటకు** కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ సాధికారత కలిగియున్నారు. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలసిన బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేనట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు తమకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది మరియు చట్టంలోని తదుపరి సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన ఆస్తులను వారి యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏవేని ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్ర (సాధారణ కార్యకలాపాలు మినహా) బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం లేదా వ్యవహరించుట నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకముదారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకముదారు నుండి ఏ పని రోజునైన సాధారణ కార్యాలయ పనివేళలో పొందవచ్చును.

ప్రదేశం: ఖమ్మం/మహబూబ్‌నగర్/రంగారెడ్డి/యాదాద్రి భువనగిరి, తెలంగాణ — సం/- అధీకృత అధికారి

తేది: 30.09.2025 — చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున


## సమన్వయం కొరవడితే సంతనే!

**మొదటి పేజీ తరువాయి...**

కొనుగోలు చేసిన ధాన్యం విషయంలో మాట్లాడడానికి సదరు రైస్ మిల్లరు కలెక్టర్ ను కలిసే ప్రయత్నం చేస్తే కనీస పలకరింపు లేకుండా తేలికగా మాట్లాడాలని సదర్ రైస్ మిల్లరు జిల్లాలోని మిల్లర్ల వద్ద కన్నీటి పర్యంతమైనట్లు తెలుస్తుంది. ఖరీఫ్ సీజన్ ముంచుకొస్తున్న సందర్భంలో ఉన్నతాధికారుల తీరు జిల్లాలో చర్చంగా మారింది. బీహార్ ఎన్నికల నేపథ్యంలో విపరీతమైన లేబర్ కొడతా ఉండబోతుందని అధికారులే చెబున్నారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో ఎప్పటినుంచో తీవ్రమైన అసౌకర్యాలు వెంటాడుతున్నాయి. వీటన్నింటిని అధిగమించి దాన్యం ప్రైవేటు వ్యాపారులు కొనడానికి ముందుకు రాకపోవడం లేదు .జిల్లాలో పూర్తి ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేయాల్సిన అవసరం ఏర్పడుతుందని అధికారులు చెబున్నారు. ప్రభుత్వం మద్దతు ధర కంటే ప్రైవేట్ వ్యాపారులు మరి దారుణంగా. క్వింటాల్ రూ 1700 కింటాల్ చొప్పున అడుగుతున్నారని రైతులు వాపోతున్నారు. దీంతో రైతులు ప్రభుత్వం మద్దతు ధరకే అమ్మడానికి మొగ్గ చూపుతున్నట్లు తెలుస్తుంది. జిల్లాలో ఉన్న 156 రైస్ మిల్లులో 50 కి పైగా రైసుమిల్లులు డిఫాల్ట్ జాబితాలో ఉన్నాయి మిగిలిన 100 మిల్లులు 5 లక్షల మెట్రిక్ ధాన్యాన్ని దించుకోవా ల్సిన అవసరం ఉంది. ఇప్పటి నుంచే మిల్లర్లు తమకు ధాన్యం అవసరం లేదని పోయిన రబీ ధాన్యం తాలూకు బియ్యం పెట్టాల్సి ఉందని చెప్తున్నారు. బలవంతంగా రైస్ మిల్లర్లకు దాన్యం అప్పగించే జీవో తీసుకొస్తామని అధికారులు మిల్లర్లు బెదిరిస్తున్నారని మిల్లర్ అసోసియేషన్ లో ఒక చర్చ నడుస్తుంది. అలాంటి సమస్య ఉత్పన్నమైతే కావాలనే డిఫాల్ట్ జాబితాలు నమోదు అవుతామని కొంతమంది రైస్ మిల్లర్లు తెగేసి చెప్తున్నారు. ఇన్ని ప్రతికూల పరిస్థితుల్లో మిల్లర్లను సమన్వయం చేసుకోవాల్సిన ఉన్నత అధికారం ఉంది కదా అని ఒంటెతో పోగడులతో వ్యవహరిస్తే రైతుల ముందు ప్రభుత్వం చులకన అవ్వడమే కాకుండా రైతులు రోడ్డెక్కాల్సిన పరిస్థితులు దాపరిస్తాయి. ఇప్పటికే గత రబీ ఖరీఫ్ లో తీసుకున్న ధాన్యం సంబంధించిన బియ్యం తీసుకోవడంలో ఎఫ్ సి ఐ అధికారులు వ్యత్యాసం చూపుతున్న రని మిల్లర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పెద్ద మిల్లర్లు డిఫాల్ట్ జాబితాలో చేరే ప్రమాదం ఉందని దీనిని అధికారులు కచ్చితంగా సరి చేయాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు.

## జూబ్లీహిల్స్‌లో గెలుపు మాదే

**మొదటి పేజీ తరువాయి...**

జూబ్లీహిల్స్ అసెంబ్లీకి జరిగే ఎన్నికల్లో విజయం సాధిస్తామన్నారు. ఈ ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలుపు సొంతం చేసుకుంటామన్నారు. 'జూబ్లిహిల్స్‌లో 46 వేల ఇళ్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయి. రాష్ట్రంలో పరిస్థితులు అన్నింటిని హైకమాండ్ అన్ని గమనిస్తుంది. అందరం హైకమాండ్ రాడార్ లో ఉన్నాం. మంత్రుల పంచాయతీ ముగిసిన అధ్యాయం. ఎవరైనా, ఎక్కడైనా కులాల గురించి, మతాల గురించి మాట్లాడటం ఆక్షేపణీయం. గోడలకు చెవులు ఉండే సమయం. జాగ్రత్తగా మాట్లాడాలి. కొంతమంది ఎమ్మెల్యేలకు డిసిసి బాధ్యతలు ఇచ్చే అవకాశం ఉంది. కొన్ని చోట్ల ఎమ్మెల్యేలు డిసిసి బాధ్యతలు తీసుకోవడం మంచిది. ఎమ్మెల్యేలకు డిసిసి పదవులు డబుల్ పోస్టులుగా చూడం. కుటుంబాలు అంటే అప్పటికే పార్టీలో ఉండి, సర్వీస్ చేస్తుంటే అడ్డంకి ఉండదు. ఉన్నపళంగా తెరపైకి వచ్చి పోస్టులు అడిగితే ఇవ్వరు. నేను పార్టీలో ఉన్నా.. నాకొడుకు ఇప్పటిప్పుడు వచ్చి పోస్ట్ అడిగితే ఇవ్వరు. రెండు పదవులు ఉండొద్దు అనే నిబంధన ఉంది. ఒక పదవికి సెలెక్ట్ అయితే, ఇంకో పదవికి రాజీనామా చేస్తారు. కేంద్రం నుంచి సరైన విధంగా రాష్ట్రానికి సహకారం లేదు. రాజకీయాలు ఎన్నికల వరకే, అభివృద్ధి కోసం అందరూ కలిసి పని చెయ్యాలి. మెట్రో ఫేస్ టూకు కిషన్‌రెడ్డి అడ్డుపడుతున్నారు. కిషన్‌రెడ్డికి బాధ్యత లేదా?,' అని ప్రశ్నించారు.

## మరో స్లీపర్ బస్సులో మంటలు

**మొదటి పేజీ తరువాయి...**

ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక బృందాలు ఘటనా స్థలానికి చేరుకొని..మంటలు ఆర్పివేశారు. బస్సులో ఉన్న దాదాపు 39 మంది ప్రయాణికులు సురక్షితంగా బయట పడ్డారు. మొదట బస్సు చక్రంలో ప్రారంభమైన మంటలు వాహనంలోని మిగిలిన భాగాలకు వ్యాపించినట్లు డ్రైవర్ జగత్ సింగ్ తెలిపాడు. ప్రమాదం విషయం తెలుసుకున్న ప్రైవేటు బస్సు యాజమాన్యం ప్రయాణికులకు మరోబస్సును ఏర్పాటు చేసింది. బస్సుకు మంటలు అంటుకోవడానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## దేశంలో 22 ఫేక్ యూనివర్సిటీలు

**మొదటి పేజీ తరువాయి...**

ప్రభుత్వాలకు సంబంధించి ఏ చట్టం కింద ప్రారంభించలేదని యూజీసీ స్పష్టం చేసింది. యూజీసీ డేటా ప్రకారం దేశంలో 22 గుర్తింపులేని యూనివర్సిటీలను నిర్వహిస్తున్నారని తేలింది. వీటిల్లో 9 దేశ రాజధాని దిల్లీలో ఉన్నాయి. ఐదు ఉత్తర్‌ప్రదేశ్‌లో ఉండగా.. మిగిలినవి కేరళ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరిల్లో నిర్వహిస్తున్నట్లు యూజీసీ గణాంకాలు చెబుతున్నాయి. దిల్లీలోని విద్యార్థులను బ్రోకర్ నెట్‌వర్క్‌లతో మాయచేసి.. ఈ విశ్వవిద్యాలయాలు ఆకర్షిస్తున్నాయి. తమ సంస్థలకు పేర్లు పెట్టే సమయంలో 'నేషనల్', టెక్నాలజీ, మేనేజ్‌మెంట్, ఇన్‌స్టిట్యూట్ వంటి పదాలు వాడుతున్నారు. ఇక యూపీలో విద్యాపథ్, పరిషద్, ఓపెన్ యూనివర్సిటీ వంటి పదాలను వినియోగిస్తున్నారు.

విద్యార్థులు ఏదైనా సంస్థలో చేరే సమయంలో దాని పేరు సెక్షన్ 2(ఎఫ్) లేదా 3 కింద యూజీసీ గుర్తించిన జాబితాలో ఉందో లేదో చెక్ చేసుకోవాలి. ఇక ఏఐసీటీఈ, పీసీఐ, ఎన్ఎంసీ వంటి కౌన్సిల్స్ నుంచి ఆయా సంస్థల్లో ఏ కోర్సుల నిర్వహణకు అనుమతులు లభించాయో సరిచూసుకోవాలి.

## వచ్చే వారం నుంచి 15 రాష్ట్రాల్లో 'సర్' ప్రాసెస్!

**న్యూఢిల్లీ, అక్టోబర్ 26 (నినాదం):** వచ్చే వారం నుంచి కేంద్ర ఎన్నికల సంఘం 10 నుంచి 15 రాష్ట్రాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) చేపట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, బెంగాల్‌లో తొలుత సర్ ప్రక్రియ ప్రారంభం కానుందని సంబంధిత అధికారులు వెల్లడించారు. ఎన్నికల కమిషన్ ఇప్పటికే రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారులతో (సీఈవోలు) రెండు సమావేశాలు నిర్వహించిందన్నారు. సీఈవోలు కూడా తమ రాష్ట్రాలకు చెందిన చివరి సర్ తర్వాత ప్రచురించిన ఓటరు జాబితాలను వెబ్‌సైట్లలో ఉంచారు. ఉత్తరాఖండ్‌లో చివరి సర్ ప్రక్రియ 2006లో జరిగింది. చాలా రాష్ట్రాలు 2002, 2004 మధ్య ఓటరు జాబితాలో చివరి సర్ ప్రాసెస్ నిర్వహించినట్లు తెలుస్తున్నది. తమిళనాడులో వచ్చే వారం నుంచి సర్ ప్రాసెస్ ప్రారంభమవుతుందని మద్రాస్ హైకోర్ట్‌కు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది.

## ల(కి)క్కు ఎవరికో?

**మొదటి పేజీ తరువాయి...**

అక్కడి ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ఏపి నుండి దరఖాస్తుదారులు అంత ఆసక్తి చూపలేదు.

**వరుస ఎన్నికల నేపథ్యంలో "సిండికేట్"గా దరఖాస్తు..**

పెరిగిన దరఖాస్తు ఫీజుల నేపథ్యంలో ఎప్పటి నుంచో ఇదే వ్యాపారం కొనసాగించేవారు ఎక్కువ షాపులు దక్కించుకోవాలని కొంతమంది సిండికేట్ గా ఏర్పడి దరఖాస్తు చేసినట్టు తెలుస్తోంది. అంతేకాకుండా బాగా డిమాండ్ ఉన్న షాపులను దక్కించుకోవాలని ఎక్కువ మొత్తంలో టెండర్ లు ఆయా షాపులకు దరఖాస్తు చేశారన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఆమతేకాకుండా హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న స్థానిక సంస్థల ఎన్నికల సైతం ఒక కొలిక్కి రానుండడంతో పాటుగా, మున్సిపాలిటీ, సర్పంచ్ వంటి ఎన్నికలు వరుసగా ఉండే అవకాశం ఉండనుండడంతో మద్యం షాపులకు, వాటి అనుబంధంగా నడిపిస్తున్న బెల్ట్ షాపులకు ఫుల్ గిరాకీ ఉంటుందని భావించి ఈ సారి ఫీజు పెంచినా చాలా మంది సిండికేట్ గా దరఖాస్తు చేసుకున్నారని చర్చలు జరుగుతున్నాయి.

**నేడు కొత్తగూడెం క్లబ్ లో డ్రా...**

తెలంగాణ హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారి ఎస్.జానయ్య ఆధ్వర్యంలో ఎక్సైజ్ అధికారులు మద్యం షాపుల టెండర్ల డ్రా కార్యక్రమానికి కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సారథ్యంలో జరగనుంది. ఉదయం 10 గంటల నుండి ఈ డ్రా కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించనున్నారు. డిసెంబరు 1 నుంచి కొత్త మద్యం పాలసీ అమలులోకి రానుంది. గత నెల 26 నుంచి ఈ నెల 18 వరకు ప్రభుత్వం దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇవ్వగా, 3799 దరఖాస్తులు వచ్చాయి. బిసి బంద్ నేపథ్యంలో ఆఖరి రోజు దరఖాస్తు చేసుకునేందుకు వీలు లేకపోవడంతో ప్రభుత్వం ఈ నెల 23 వరకు గడువు పొడిగించింది. దీంతో మొత్తం 88 దుకాణాలకు గాను 3899 దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. లక్కీడ్రాను కార్యాలయం సముదాయంలో నిర్వహించడం జరుగుతుందని, టెండరు దారులు సకాలంలో హాజరు కావాలని జిల్లా ఎక్సైజ్ అధికారి ఎస్. జానయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## సీఎం రేవంత్ ఎన్నికల ప్రచార షెడ్యూల్ ఖరారు

**మొదటి పేజీ తరువాయి...**

కాంగ్రెస్ స్పష్టం చేసింది. ఈ నెల 28వ తేదీన సీఎం రేవంత్ బహిరంగ సభకు ప్లాన్ చేసిన కాంగ్రెస్.. ఈ సభను పోలీస్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు తెలిపింది. ఆపై అక్టోబర్ 30, 31, నవంబర్ 4,5 తేదీలలో సీఎం రోడ్ షో చేపట్టనున్నట్లు కాంగ్రెస్ తెలిపింది. పలువురు సినీ ప్రముఖులు కాంగ్రెస్ ప్రచారంలో పాల్గొననున్నారు.

## పులి పోయింది... చిరుత వచ్చింది

**మొదటి పేజీ తరువాయి...**

ఉదయం మంద వద్దకు వెళ్లిన యజమాని మేడిపల్లి రామయ్య తాను రక్షణ కోసం ఏర్పాటు చేసిన కంచెలో ఒక గొర్రె చనిపోయి ఉండటం గమనించి మందలోని గొర్రెలను లెక్కించాడు. రెండు గొర్రెలు తక్కువగా అనిపించడంతో సమీపంలో వెతుకగా ఓ చెట్టుపై గొర్రె మృతదేహం కన్పించడంతో చిరుత పులి పనే అని అనుమానిస్తున్నట్లు తెలిపారు.

**పాదముద్రల గుర్తింపు**

మహాముత్తారం మండలం వర్లపల్లి గ్రామ సమీపంలో గొర్రెల మందపై చిరుతపులి దాడి చేసిందనే సమాచారం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు సమీపంలోని పరిసరాలను పరిశీలించారు. ఈ మేరకు అడుగులను గుర్తించి అవి చిరుతపులి పాదముద్రలని ధృవీకరించారు. అటవీ ప్రాంతంలో చిరుత సంచరిస్తుందని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలంటూ ఫారెస్ట్ అధికారులు ప్రజలకు సూచనలు చేశారు. చిరుతకు ఎలాంటి హాని తలపెట్టొద్దని, లేదంటి వన్యప్రాణుల రక్షణ చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**భయాందోళనలో గ్రామస్థులు**

మహాముత్తారం అటవీ ప్రాంతంలో చిరుత పులి సంచరించడం కలకలం రేపుతోంది. గతంలో కాటారం పారెస్టు డివిజన్ పరిధిలో పులి సంచరించిన ఘటనలు మరువక ముందే చిరుతపులి సంచారం అటవీ గ్రామాల ప్రజలకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. తాజాగా గొర్రెల మందపై చిరుత దాడి చేయడంతో సమీప గ్రామాల ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. ముఖ్యంగా పశువుల యాజమానులు, కాపర్లు భయాందోళనకు గురవుతున్నారు. ఎప్పుడు ఎటువైపు నుంచి చిరుత వచ్చి తమ జీవాలపై దాడి చేస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. ఫారెస్టు అధికారులు రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## కొమరం భీమ్ తరతరాలకు స్ఫూర్తి

**మొదటి పేజీ తరువాయి...**

కొమరం భీమ్ కథ తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని కూడా ప్రధాని మోదీ చెప్పారు. "ఇప్పుడు నేను మిమ్మల్ని గతస్మృతిలోకి తీసుకెళ్తాను. 20వ శతాబ్దం ప్రారంభంలో ఊహించుకోండి! ఆ సమయంలో స్వేచ్ఛకు ఎక్కడా ఆవకాశం లేదు. బ్రిటిష్ వారు భారతదేశం అంతటా దోపిడీ చేస్తూ... అన్ని హద్దులను దాటేశారు. ఆ కాలంలో హైదరాబాద్‌లో దేశభక్తిగల ప్రజలపై అణచివేత మరింత భయంకరమైనదిగా ఉండేంది. వారు క్రూరమైన, కనికరం లేని నిజాం దురాగతాలను కూడా భరించవలసి వచ్చింది. అప్పుడు పేదలు, అణగారిన, గిరిజన వర్గాలపై జరిగిన దారుణాలకు అవధులు లేవు. వారి భూములను లాక్కున్నారు... భారీ పన్నులు కూడా విధించారు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన తెలిపినవారి చేతులు కూడా నరికివేయబడ్డాయి" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.


అప్పుడు యువకుడిగా ఉన్న కొమురం భీమ్... ఈ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారని ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. "అటువంటి క్లిష్ట సమయాల్ల, సుమారు 20 సంవత్సరాల వయస్సు గల యువకుడు ఈ అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడ్డాడు. ఈ రోజు నేను ఆ యువకుడి గురించి ఒక ప్రత్యేక కారణం కోసం చర్చిస్తున్నాను. అతని పేరును వెల్లడించే ముందు అతని ధైర్యం గురించి నేను మీకు చెబుతాను

నిజాంకు వ్యతిరేకంగా ఒక మాట మాట్లాడటం కూడా నేరం అయిన ఆ కాలంలో ఆ యువకుడు సిద్ధిఖీ అనే నిజాం అధికారిని బహిరంగంగా సవాలు చేశారు. రైతుల పంటలను జప్తు చేయడానికి సిద్ధిఖీని నిజాం పంపాడు. కానీ అణచివేతకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో సిద్ధిఖీని ఆ యువకుడు చంపారు. అనంతరం అరెస్టును కాకుండా విజయవంతంగా తప్పించుకోగలిగారు. నిజాం నిరంకుశ పోలీసుల నుంచి తప్పించుకుని... ఆ యువకుడు వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న అస్సాంకు చేరుకున్నారు.

నేను చెబుతున్న ఆ గొప్ప వ్యక్తి కొమరం భీమ్. ఆయన జయంతి అక్టోబర్ 22న జరిగింది. కొమరం భీమ్ ఎక్కువ కాలం జీవించలేదు. ఆయన కేవలం 40 సంవత్సరాలు మాత్రమే జీవించారు, కానీ ఆయన జీవితకాలంలో లెక్కలేనన్ని మంది ప్రజల హృదయాలపై, ముఖ్యంగా గిరిజన సమాజంపై చెరగని ముద్ర వేశారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాడుతున్న వారిలో ఆయన కొత్త బలాన్ని నింపారు. ఆయన వ్యూహాత్మక నైపుణ్యాలకు కూడా ప్రసిద్ధి చెందారు. నిజాం పాలనకు ఆయన పెద్ద సవాలుగా మారారు. 1940లో నిజాం మనుషుల చేతిలో ఆయన హత్యకు గురయ్యారు. ఆయన గురించి వీలైనంత ఎక్కువ నేర్చుకోవడానికి యువత ప్రయత్నించాలని నేను కోరుతున్నాను" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## ఇంట్లో ఈగల మోతా... బయట పల్లకిల మోతా!

**మొదటి పేజీ తరువాయి...**



కుమారుడు, నిన్న జూపల్లి కృష్ణారావు ఎలా మాట్లాడారో చూశారు కదా క్యాబినెట్‌లోనే మంత్రులు, ముఖ్యమంత్రి బట్టలూడదీసుకొని తిట్టుకున్నారట," అని హరీశ్‌రావు విమర్శించారు. ప్రజల గురించి కాంగ్రెస్‌కు పట్టడం లేదని, పదవుల కోసం, వాటాల కోసం మాత్రమే ఆ పార్టీ నేతలు పోరాడుతున్నారని అన్నారు. ప్రజలకు మళ్లీ మేలు జరగాలంటే కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాల్సిందేనని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన వడ్డెర సంఘం సమావేశానికి హరీశ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "వడ్డెర సమాజం అభివృద్ధి చెందాలని మేము కోరుకుంటున్నాం. కేసీఆర్ ప్రభుత్వం ఈ సమాజానికి అనేక రకాలుగా సహాయం చేసింది. సిద్దిపేటలో వడ్డెరల కోసం ట్రాక్టర్లు అందించాం," అని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తమపై అక్రమ కేసులు పెట్టి డబ్బులు వసూలు చేస్తోందని వడ్డెర సోదరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. "కేసీఆర్ ఉన్నప్పుడు హైదరాబాదులో బిల్డింగులు నిర్మించే పనుల్లో వడ్డెరలకు పని దొరికేది, చేతినిండా ఆదాయం ఉండేది," అని గుర్తుచేశారు. కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాదులో లక్ష డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. అయితే, "రేవంత్ రెడ్డి ఆ ఇళ్లను కూలగొట్టించాడు," అని విమర్శించారు. పేదల ఇళ్లు కూల్చకుండా ఉండాలంటే, హైదరాబాదు అభివృద్ధి ఆగిపోకుండా ఉండాలంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. "రేవంత్ రెడ్డి ప్రజల ఇళ్లు కూల్చినా, ప్రజలే తనకు ఓటు వేశారంటూ విర్రవీగుతున్నాడు," అని అన్నారు.మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామన్న హామీతో గ్యారంటీ కార్డు ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పటివరకు వాగ్దానాలు నెరవేర్చలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. "రెండు వేల పెన్షన్‌ను నాలుగు వేల చేస్తామన్న మాట నిలబెట్టారా? కేసీఆర్ కాలంలో రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2000కి పెంచాం. కానీ ఇప్పుడు వృద్ధులకూ రూ.4000 ఇవ్వలేదు, మహిళలకు రూ.2500 కూడా ఇవ్వలేదు," అని ఆయన ప్రశ్నించారు. "జూబ్లీహిల్స్‌లో ఓటుతో రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పాలి. డబ్బు మూటలతో, గుండాలతో అధికారాన్ని నిలబెట్టుకోవాలనుకుంటున్న రేవంత్ రెడ్డిని ఓటుతో శిక్షించాలి," అని పిలుపునిచ్చారు.

## మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

MANAPPURAM HOME FINANCE LTD.

ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్

CIN: U65923KL2010PLC039179

యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, "కనకియా వాల్ స్ట్రీట్", అంధేరి-కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబయి-400093. సంప్రదించు నెం. 022-68194000/022-66211000.

### స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ "(యాక్ట్), 2002 (2002 యొక్క 54) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** ("ఎంఎహెచ్ఓఎఫ్ఐఎల్") వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరియున్నారు. సదరు రుణగ్రహీత బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు "(యాక్ట్)లోని రూల్ 9తో చదవబడు సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరపరాదనియు ఒక వేళ జరిపినట్లయితే వాటి సంబంధిత ఆస్తుల కొరకు దిగువ తెలిపిన విధంగా **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి ఛార్జ్‌కి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు/ రుణ ఖాతా నెంబర్/బ్రాంచ్ | ఆసక్తి వ్యక్తీకరించిన తనఖాపెట్టబడిన స్థిరాస్తి వివరణ | డిమాండ్ పంపిన నోటీసు తేది & రావలసిన బకాయి మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | గంట రమనర్సమ్మ, గంట దినేష్, గంట ఆలీజా, గంట రవి/ NHL01110015465/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్డు | తెలంగాణ పిన్ కోడ్: 508222, సూర్యాపేట జిల్లా, జాజిరెడ్డి గూడెం, తాలూకా, రామన్నగూడెం గ్రా॥, 180.00 చ॥గ॥ల విస్తీర్ణము 200.00 చ॥అ॥ల (ఏసిసి షీట్ రూఫ్) గల ఇంటి నెం. 15-75 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గంట అయోధ్య ఇల్లు, పడమర: గంట నాగరాజు ఇల్లు, దక్షిణం: కుంభం జానయ్య ఇల్లు, ఉత్తరం: 12 అడుగుల వెడల్పు రోడ్డు. | 19.07.2025 & రూ. 313796/- | 24-10-2025 |
| 2 | రాంపోగు మెర్లిన, రాంపోగు నవీన్/ MHL01110036703/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్డు | తెలంగాణ-503185, నిజామాబాద్ జిల్లా, బోధన్ వద్ద 166.66 చ॥గ॥ల ఏరియా లో ఉన్న ఇంటి డోర్ నెం. 1-1-1210/1 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బి. దేవ దాస్ ఇల్లు, పడమర: 30 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: 20 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: అల్తాస్ ఖాన్ ఇల్లు. | 19.07.2025 & రూ. 528537/- | 24-10-2025 |
| 3 | మాదాసి గంగ, మాదాసి రాజేష్/ MHL01090026277/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్డు | తెలంగాణ-505184, పెద్దపల్లి జిల్లా, మంథని ప్రాపర్ మరియు మం॥, ఎరుకలగూడెం వీధి లోకాలిటీలో 90.75 చ॥గ॥ల ఏరియా విస్తీర్ణములో ఉన్న డోర్ నెం. 3-96 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: సర్వోజి ఇంటి నెం. 96/ఎ, పడమర: మసాను రాములు ఖాళీ భూమి, దక్షిణం: జీపి రోడ్డు, ఉత్తరం: కుక్కాడపు రాజయ్య ఖాళీ భూమి. | 18.07.2025 & రూ. 424473/- | 24-10-2025 |
| 4 | కూన లక్ష్మి, కూన శ్రీధర్, లక్కాటి రవీందర్/ NHL0000000629/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్డు | తెలంగాణ-503003, నిజామాబాద్ జిల్లా, మల్లూర్ మం॥, బోర్గాన్ (కె) గ్రా॥ వద్ద మొత్తం స్థలం ఏరియా 92.83 చ॥గ॥లు లేదా 77.61 చ॥మీ॥లు మరియు ఆర్‌సిసి రూఫ్ ఫ్లింత్ ఏరియా 317.08 చ॥అ॥ల స్థలం విస్తీర్ణములోని జి.పి. నెం. 1-57 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: జంగం రాజయ్య ఖాళీ స్థలం మరియు లేన్, పడమర: జంగం సిదయ్య ఇల్లు, దక్షిణం: ఆలమయ్య ఇల్లు, ఉత్తరం: రోడ్డు, శివాలయం మరియు పాఠశాల ఇల్లు. | 22.07.2025 & రూ. 358482/- | 24-10-2025 |

తేది: 27.10.2025, ప్రదేశం: తెలంగాణ

సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

BRANCH SHIFTING

మా విలువైన కస్టమర్ల కోసం, మా

ABDULLAPURMET

బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 26.01.2026 నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

Muthoot Finance Ltd
Ground Floor, H.No:-3-24,
Abdullapurmet Village & Mandal,
Ranga Reddy District, Telangana State,
Pin – 501505.
Phone No - 04029701582,
09188902862, 09633017499.
Email id : mgabd4736@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

BRANCH SHIFTING

మా విలువైన కస్టమర్ల కోసం, మా

PALONCHA

బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 26.01.2026 నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

Muthoot Finance Ltd
Ground Floor, HNO:10-1-1-, KSP Road,
Palwancha Village & Mandal, Palwancha,
Bhadradri District, Kothagudem,
Telangana State, Pin – 507115.
Phone No - 08744252980,
09188904324, 09567169177.
Email id : mgpal2492@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENOIR CIVIL JUDGE: MEDCHAL MALKAJGIRI DISTRICT AT :: MALKAJGIRI**

**O.S. No. 761 of 2025**

Between:

Smt Panjala Santhoshini & another ..... Plaintiffs

AND

The Mandal Revenue Officer, Uppal Mandal
All Concerned ... Defendant no. 1& 2

To,

Whom so ever it may Concerned, Whereas the Plaintiffs has filed the above said suit for Declaration Legal status praying this Hon'ble court to declare the Plaintiffs No.1 & 2 as Legal Heirs of Late Panjala Ramesh, who died intestate on 17-08-2025 That the above said suit is posted on 25-11-2025 at 10:30. A.M. before the above said Hon'ble court. If any Person or persons are having any interest, right or any objections they shall appear before the said Hon'ble Court by person or through Advocate, failing which the matter will be decided on merits.

// By the Order of the Court //

Sd/- B Abhishek Goud
K Swachandra, V Srikanth
Advocates
Moulali, Malkajgiri, Hyd.
Ph. 9700707982, 8143619619

## స్థపతి ఈమని శివనాగిరెడ్డిని కలిసిన మిరియాల వెంకటరమణ గుప్తా




**మధిర, అక్టోబర్ 26 (నినాదం):** మధిర పట్టణంలోని రైల్వే కాలనీ పరిసరాల్లో శ్రీ కోదండ రామాలయస్వామి వారి దేవస్థానం పునర్నిర్మాణాన్ని ఆధ్యాత్మిక, పురావస్తు శాస్త్రీయ సూత్రాలతో అభివృద్ధి చేయాలని మధిర పట్టణ సంకల్పించారు. ఆదివారం ఉదయం 11 గంటలకు దేవాలయ అభివృద్ధికి సంబంధించిన సూచనలు, శాస్త్రీయ మార్గదర్శకాలు, స్థపతి సాంప్రదాయాలు, ప్రణాళికలపై చర్చించారు ప్రముఖ చరిత్రకారుడు, పురాతత్వవేత్త, అనేక చారిత్రక పురాతన స్థలాల తవ్వకాల్లో పాల్గొన్న నిపుణుడు, అమరావతి బుద్ధ విహార సీఈవో మరియు మాజీ తెలంగాణ రాష్ట్ర నాగార్జున బుద్ధవనం ప్రాజెక్ట్ చీఫ్ ఆర్కియాలజిస్ట్ డాక్టర్ ఈ మని శివ నాగిరెడ్డి మధిర పట్టణానికి విచ్చేసిన సందర్భంగా వారికి మర్యాదపూర్వకంగా మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా కలవడం జరిగింది.

## గ్రంథాలయానికి రైటింగ్ ప్యాడ్స్ అందజేత



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్26(నినాదం):** జిల్లా కేంద్ర గ్రంథాలయానికి భద్రాద్రి కొత్తగూడెం గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కల్లూరి చౌదరి రైటింగ్ ప్యాడ్స్ అందజేశారు. ఈ సందర్భంగా కల్లన చౌదరి విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. కష్టపడి చదువుతున్న నిరుపేద కుటుంబాల నుండి వచ్చి గ్రంథాలయాలను ఉపయోగించుకోవడం చాలా సంతోషకరమని, తన ద్వారా ఇలాంటి సహాయాన్ని అందించడం మనసుకు తృప్తిగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు జి మణి మృదుల, యూత్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మీదేవి, పెల్లి ఈశ్వర్, పాఠకులు పాల్గొన్నారు.

## వర్షిత కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలి



**భీమదేవరపల్లి అక్టోబర్ 26 (నినాదం):** ఆదివారం రోజు గత మూడు రోజుల క్రితం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో పివి రంగారావు బాలికల గురుకుల పాఠశాలలో 10వ తరగతి అమ్మాయి శ్రీ వర్షిత ఉరి వేసుకుని చనిపోయిన హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామంలో ఆమె తల్లిదండ్రులను వసం తిరుపతి, వసం మమత లను బి ఎస్ పి పార్టీ పక్షాన వారి యొక్క ఇంటి వద్ద పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా హుస్నాబాద్ బి ఎస్ పి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ గత 10,రోజుల క్రితం జిల్లా గద్ద గురుకుల పాఠశాలలో ఎనిమిదవ తరగతి విద్యార్థి సాయి ఉరివేసి చనిపోయిన సంఘటన మరువక ముందే , వంగర గురుకుల పాఠశాలలో విద్యార్థిని శ్రీ వర్షిత చనిపోవడం ప్రభుత్వ ఉపాధ్యాయుల నిర్లక్ష్యం వల్ల, అదేవిధంగా మధ్యాహ్న భోజనం కాంట్రాక్టర్ వేధింపులు వల్ల చనిపోవడానికి కారణమని తల్లిదండ్రులు ఆరోపణ చేయడం జరుగుతుంది. శ్రీ వర్షిత చదువు పట్ల సామాన్య ప్రతిభ, నాణ్యత విషయంలో మెను ప్రకారం భోజనాలు పెట్టాలని పలు సందర్భాలలో 10వ తరగతి క్లాస్ లీడర్ గా పలు సందర్భాలలో మధ్యాహ్న భోజన కార్మికులను కాంట్రాక్టర్ ను పసకట విషయంలో అడిగినట్లు తెలుస్తుంది. ఇట్టి విషయంలో ఆమెను వేధింపులకు గురి చేయడం వల్లే చనిపోయిందని ప్రధానంగా ఆరోపణలు వస్తున్నాయి. ఇట్టి విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తక్షణమే విచారణ జరిపి చనిపోయిన శ్రీ వర్షిత కుటుంబానికి 50 లక్షల రూపాయలు నష్టపరిహారం, అదేవిధంగా వారి కుటుంబంలో అర్హులైన వారికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని బి ఎస్ పి పార్టీ పక్షాన కోరడం జరుగుతుంది. వారి కుటుంబానికి న్యాయం చేయకపోతే బిఎస్పీ పార్టీ పక్షాన న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని తెలియజేయడం జరుగుతుంది. కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పశ్చిమ బిఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు వెల్పుల రాజు, దువ్వాల జగన్నాథం, వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

IKF Home Finance

ఫీనిక్స్-టవర్ 3 చే ఈక్వినాక్స్, 10వ అంతస్తు, డైమండ్ హిల్స్, లూంబిని అవెన్యూ, రాయిదుర్గ్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ-500081

### డిమాండ్ నోటీసు

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ('ది రూల్స్') నిబంధనల క్రింద**

సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ది సెక్యూర్డ్ క్రెడిటార్) **అధీకృత అధికారి** అయిన దిగువ సంతకముదారు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరారు. డిమాండ్ నోటీసులను స్వీకరించకుండా రుణగ్రహీతలు తప్పించుకుంటున్నారని క్రింది సంతకముదారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందువలన నిబంధనల ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా నోటీసు అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(లు) సారాంశం దిగువ పేర్కొనబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత/లు & సహ-రుణగ్రహీత/లు ల పేరు మరియు చిరునామా | రుణ మొత్తం | డిమాండ్ నోటీసు తేదీ & చెల్లించవలసిన బకాయి మొత్తం | ఆస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|---|
| 1 | రుణ ఖాతా నం.(లు).: LNMNC03723-240008549 1. శ్రీ/శ్రీమతి అనిల్ కుమార్ యార 2. శ్రీ/శ్రీమతి సుష్మ పూర్మ క్ర.సం. 1 & 2 ల చిరునామా: సిఎస్‌పి కాలనీ, మారేడుపాక, రామగుండం, పెద్దపల్లి, కరీంనగర్, తెలంగాణ, ఇండియా. క్ర.సం. 1 & 2 ల చిరునామా: ఇంటి నెం. 7-4-296/8, సిఎస్‌పి కాలనీ, జనగాం శివారు, రామగుండం ఎంసి పరిధి, పెద్దపల్లి జిల్లా, తెలంగాణ-505211. | రూ. 8,00,000/- | 13.10.2025 & 10.10.2025 నాటికి రూ. 8,48,051.62 (రూపాయలు ఎనిమిది లక్షల నలభై ఎనిమిది వేల యాభై ఒకటి మరియు పైసలు అరవై రెండు మాత్రమే) | పెద్దపల్లి జిల్లా, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మరియు మం॥ పరిధిలు, జనగామ గ్రా॥ వద్ద 90.62 చ॥గ॥ల ఎల్‌పి భూమి విస్తీరణము కలిగి ఎసిసి ఫ్లింత్ ఏరియా 520.24 చ॥అ॥లు & ఎసిసి షీట్ వరండ ఫ్లింత్ ఏరియా 92.62 చ॥అ॥లు & ఎసిసి షీట్ టాయిలెట్ ఫ్లింత్ ఏరియా 45 చ॥అ॥ల గల ఇంటి నెం. 7-4-296/8 యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** మల్లేష్ ఇల్లు, **తూర్పు:** గణేష్ ఇంటి నెం. 7-4-296/7/1, **పడమర:** జి. మల్లయ్య ఇంటి నెం. 7-4-296/9. |
| 2 | రుణ ఖాతా నం.(లు).: LNMRG03723-240010192 1. శ్రీ/శ్రీమతి ధనావత్ దర్సు 2. శ్రీ/శ్రీమతి ధనావత్‌సుజాత క్ర.సం. 1 & 2 ల చిరునామా: ఇంటి నెం. 3-65, బడాయి గడ్డ, రగడప, త్రిపురం (మం॥), నల్గొండ, తెలంగాణ, ఇండియా. క్ర.సం. 1 & 2 ల చిరునామా: ఇంటి నెం. 3-65, రగదప రెవెన్యూ ఏరియా, త్రిపురారం (మం॥), ప్రైమరీ స్కూల్ దగ్గర-508207. | రూ. 6,50,000/- | 13.10.2025 & 10.10.2025 నాటికి రూ. 7,08,100.42 (రూపాయలు ఏడు లక్షల ఎనిమిది వేల ఒక వంద మరియు పైసలు నలభై రెండు మాత్రమే) | నల్గొండ జిల్లా, త్రిపురారం మం॥, రగడప రెవెన్యూ గ్రా॥, బడాయిగడ్డ గ్రామపంచాయతీ, బ్లాక్ నెం. 03 వద్ద 242 చ॥గ॥ల విస్తీర్ణములో ఉన్న ఇంటి డి.నెం. 3-65 యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** బాట, **దక్షిణం:** ధనావత్ సూర స్థలం, **తూర్పు:** ధనావత్ హాతి భూమి, **పడమర:** ధనావత్ సైద ఇల్లు. |
| 3 | రుణ ఖాతా నం.(లు).: LXECI02024-250011973 1. శ్రీ/శ్రీమతి కాలిశెట్టి గాయత్రిదేవి 2. శ్రీ/శ్రీమతి కాలిశెట్టి శ్రీనివాస్ క్ర.సం. 1 & 2 ల చిరునామా: కేరాఫ్ కాలిశెట్టి శ్రీనివాస్, ఇంటి నెం. సి 10 478, ప్లాట్ నెం. 89ఎ, సత్యనారాయణ కాలనీ, రోడ్ నెం. 9, బస్‌స్టాప్ దగ్గర, మేడ్చల్ మల్కాజ్‌గిరి, 8, రంగారెడ్డి, తెలంగాణ, ఇండియా. క్ర.సం. 1 & 2 ల చిరునామా: 150 చ॥గ॥లు లేదా 125.4 చ॥మీ॥లు కలిగి 900 చ॥అ॥ల బిల్టప్ ఏరియా, ప్లాట్ నెం. 42 భాగములోని ఇల్లు, సగం పూర్తైన నివాస ఇండిపెండెంట్ గృహము-500083. | రూ. 45,00,000/- | 13.10.2025 & 10.10.2025 నాటికి రూ. 49,22,290.42 (రూపాయలు నలభై తొమ్మిది లక్షల ఇరవై రెండు వేల రెండు వందల తొంభై మరియు పైసలు నలభై రెండు మాత్రమే) | మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మం॥, నాగారం గ్రా॥ & మున్సిపాలిటీ వద్ద సర్వే నెం. 87 భాగములో 150.0 చ॥గ॥లు (450.0 చ॥గ॥లలోనిది) కలిగిన ప్లాట్ నెం. 42 ఉత్తర భాగములో ఆర్‌సిసి రూఫ్‌తో 900 చ॥అ॥ల బిల్టప్ ఏరియా కలిగి సగం పూర్తైన నివాస గృహము యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** ప్లాట్ నెం. 41, **దక్షిణం:** ప్లాట్ నెం. 42 మధ్య భాగము, **తూర్పు:** ప్లాట్ నెం. 11, **పడమర:** 30' వెడల్పు రోడ్డు. |
| 4 | రుణ ఖాతా నం.(లు).: LNJGT04323-240010091 1. శ్రీ/శ్రీమతి కారం తిరుపతి 2. శ్రీ/శ్రీమతి కారం లత క్ర.సం. 1 & 2 ల చిరునామా: ఇంటి నెం. 1-64, బోర్నపల్లి, కరీంనగర్, తెలంగాణ, ఇండియా. క్ర.సం. 1 & 2 ల చిరునామా: ఇంటి నెం. 1-64, బూర్నపల్లి గ్రా॥, బస్టాండ్ దగ్గర-505460. | రూ. 8,00,000/- | 13.10.2025 & 10.10.2025 నాటికి రూ. 8,67,071.42 (రూపాయలు ఎనిమిది లక్షల అరవై ఏడు వేల డెబ్బై ఒక్కటి మరియు పైసలు నలభై రెండు మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, జగిత్యాల జిల్లా, రాయికల్ మం॥, బోర్నపల్లి గ్రా॥ వద్ద మొత్తం ఏరియా 181.95 చ॥గ॥లు లేదా 152.18 చ॥మీ॥లలో 538.33 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా కలిగిన టైల్డ్ రూఫ్ ఇంటి నెం. 1-64 (అసెస్‌మెంట్ నెం. 96) యావదాస్తి. సరిహద్దులు: **తూర్పు:** రోడ్డు, **పడమర:** కారం రాజలింగం ఇల్లు, **ఉత్తరం:** కారం నడిపి రాజం స్థలం, **దక్షిణం:** దారి. |
| 5 | రుణ ఖాతా నం.(లు).: LNCHA00323-240010705 1. శ్రీ/శ్రీమతి నాయుడు కృష్ణం రాజన 2. శ్రీ/శ్రీమతి రాజన పూర్ణ క్ర.సం. 1 & 2 ల చిరునామా: కూకట్‌పల్లి, హైదరాబాద్, క్లాసిక్ వెనుకవైపు, బాటా షోరూమ్, రంగారెడ్డి, తెలంగాణ, ఇండియా. క్ర.సం. 1 & 2 ల చిరునామా: సాకేత్ క్లాసిక్, ప్లాట్ నెం. 64, నిజాంపేట్ గ్రా॥, బాచుపల్లి మం॥, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-500090. | రూ. 48,00,000/- | 13.10.2025 & 10.10.2025 నాటికి రూ. 52,12,603.12 (రూపాయలు యాభై రెండు లక్షల పన్నెండు వేల ఆరు వందల మూడు మరియు పైసలు పన్నెండు మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, బాచుపల్లి మం॥, నిజాంపేట గ్రా॥ వద్ద సర్వే నెంలు. 140, 141 & 142 లలోని ప్లాట్ నెం. 64పై నిర్మించబడిన 28.0 చ॥గ॥ల (912 చ॥గ॥లలోనిది) భూమి అవిభాజ్యవాటా కలిగి 1220.0 చ॥అ॥ల బిల్టప్ ఏరియా గల (కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్‌లతో కలుపుకొని) 'సాకేత్ క్లాసిక్" లోని (మొదటి అంతస్తు) ఫ్లాట్ నెం. 103 యావదాస్తి. కొనుగోలు చేసిన భూమి సరిహద్దులు: **ఉత్తరం:** పొరుగువారి భూమి, **దక్షిణం:** 30 వెడల్పు రోడ్డు, **తూర్పు:** పొరుగువారి భూమి, **పడమర:** ప్లాట్ నెంలు. 54, 55, 56, 57 & 58. కొనుగోలు చేసిన ఫ్లాట్ సరిహద్దులు: **ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఖాళీ ప్రదేశం. |
| 6 | రుణ ఖాతా నం.(లు).: LNSRD01722-230007402 1. శ్రీ/శ్రీమతి పాశ ఉస్మాన్, 2. శ్రీ/శ్రీమతి బషీర్ షేక్ 3. శ్రీ/శ్రీమతి ఫరేధ బేగం, 4. శ్రీ/శ్రీమతి షేక్ రఫీఖ్ 5. శ్రీ/శ్రీమతి షేక్ రుబీన క్ర.సం. 1,2,3,4 & 4 ల కొరకు చిరునామా: శంకర్‌పల్లి, భవాని నగర్, రంగారెడ్డి, తెలంగాణ, ఇండియా. క్ర.సం. 1,2,3,4 & 4 ల కొరకు చిరునామా: ప్లాట్ నెం. 26, శంకర్‌పల్లి, రంగారెడ్డి-501203. | రూ. 18,25,000/- | 13.10.2025 & 10.10.2025 నాటికి రూ. 19,18,058.92 (రూపాయలు పంతొమ్మిది లక్షల పద్దెనిమిది వేల యాభై ఎనిమిది మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | రంగారెడ్డి జిల్లా, శంకర్‌పల్లి మం॥, సింగపూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 322 లో 105 చ॥గ॥లు దానికి సమానమైన 27.79 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 26 యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** ప్లాట్ నెం. 27, **దక్షిణం:** ప్లాట్ నెం. 25, **తూర్పు:** రోడ్డు, **పడమర:** కంది రోడ్డు. |
| 7 | రుణ ఖాతా నం.(లు).: LNCHA00323-240009677 1. శ్రీ/శ్రీమతి బల్‌రావమ్ దొమ్మట 2. శ్రీ/శ్రీమతి దొమ్మట విజయ క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: తెలంగాణ-500051, హిందుస్తాన్ కేబుల్స్ లిమిటెడ్, చిన చెర్లపల్లి, రంగారెడ్డి, తెలంగాణ, ఇండియా. క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: సెయింట్ మార్ఫ్స్ హై స్కూల్ దగ్గర, తుకారంగేట్, సికింద్రాబాద్, తెలంగాణ రాష్ట్రం-500026. | రూ. 16,00,000/- | 13.10.2025 & 10.10.2025 నాటికి రూ. 17,67,422.62 (రూపాయలు పదిహేడు లక్షల అరవై ఏడు వేల నాలుగు వందల ఇరవై రెండు మరియు పైసలు అరవై రెండు మాత్రమే) | హైదరాబాద్, సికింద్రాబాద్, నార్త్ లాలాగూడ, తుకారంగేట్ వద్ద 75 చ॥గ॥లు లేదా 62.7 చ॥మీ॥ల విస్తీర్ణములో ఉన్న ఇంటి నెం. 10-5-779/5/ఎ/2 (పిటిఐఎన్ నెం. 1181010599) యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** 10-5-779/1/ఎ, **దక్షిణం:** ఇంటి నెం. 10-5-779/5/ఎ, **తూర్పు:** పొరుగువారి ఇల్లు, **పడమర:** 20 అడుగుల రోడ్డు. |
| 8 | రుణ ఖాతా నం.(లు).: LNKRM03722-230006262 1. శ్రీ/శ్రీమతి భాగం గోపాల్ 2. శ్రీ/శ్రీమతి రమ బాగం క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: ఇంటి నెం. 10-4-50, ఇందిరా నగర్, సిరిసిల్ల, తెలంగాణ రాష్ట్రం-505301, కరీంనగర్, తెలంగాణ, ఇండియా. క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: ఇంటి నెం. 10-4-50, ఇందిరా నగర్, సిరిసిల్ల, తెలంగాణ రాష్ట్రం-505301, హనుమాన్ దేవాలయం దగ్గర-505301. | రూ. 9,50,000/- | 13.10.2025 & 10.10.2025 నాటికి రూ. 9,78,882.92 (రూపాయలు తొమ్మిది లక్షల డెబ్బై ఎనిమిది వేల ఎనిమిది వందల ఎనభై రెండు మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, రాజన్న సిరిసిల్ల జిల్లా, సిరిసిల్ల మం॥, సిరిసిల్ల మున్సిపాలిటీ, ఇందిరానగర్ లొకాలిటీ వద్ద మొత్తం ఏరియా 99.00 చ॥గ॥లు లేదా 82.77 చ॥మీ॥లు, 290.61 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా కలిగిన ఆర్‌సిసి ఇంటి నెం. 10-4-50 (అసెస్‌మెంట్ నెం. 1105003511) యావదాస్తి. సరిహద్దులు: **తూర్పు:** 20 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** ఎండి ఉస్మాన్ సఫియా ఇంటి నెం. 10-4-56, **ఉత్తరం:** ఎండి దర్వేష్ జమిల ఇంటి నెం. 10-4-51, **దక్షిణం:** నంది శంకర్ ఇంటి నెం. 10-4-49. |
| 9 | రుణ ఖాతా నం.(లు).: LNKOD04022-230006526 1. శ్రీ/శ్రీమతి భూక్య ఉమ్లా 2. శ్రీ/శ్రీమతి భూక్య హుస్సేన క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: సూర్యాపేట (జిల్లా), 508204, మట్టంపల్లి (గ్రా॥ & మం॥), నల్గొండ, తెలంగాణ, ఇండియా. క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: టి జామ్లతాండ (ఆర్), మట్టంపల్లి (మం॥), సూర్యాపేట (జిల్లా)-508204, ప్రభుత్వ స్కూల్-508204. | రూ. 6,50,000/- | 13.10.2025 & 10.10.2025 నాటికి రూ. 6,70,957/- (రూపాయలు ఆరు లక్షల డెబ్బై వేల తొమ్మిది వందల యాభై ఏడు మాత్రమే) | సూర్యాపేట జిల్లా, మట్టంపల్లి మం॥, యాతవకిల్లా రెవెన్యూ పరిధి మరియు జామ్ల తాండ జి.పి. పరిధి వద్ద 253 చ॥గ॥ల స్థలం విస్తీర్ణములో నిర్మించబడిన నివాస ఇంటి నెం. 3-33 యావదాస్తి. **ఉత్తరం:** భూక్య సేవియ ఇల్లు, **దక్షిణం:** బనోతు శౌరి ఇల్లు, **తూర్పు:** ఆర్ & బి రోడ్డు, **పడమర:** జి.పి. రోడ్డు. |
| 10 | రుణ ఖాతా నం.(లు).: LNSRP03723-240008833 1. శ్రీ/శ్రీమతి చింతల పార్వతమ్మ 2. శ్రీ/శ్రీమతి చింత గురవయ్య 3. శ్రీ/శ్రీమతి చింత సురేష్ క్ర.సం. 1, 2 & 3 ల కొరకు చిరునామా: ఉంద్రుగొండ (గ్రా॥), చివ్వేమ్ల మం॥, నల్గొండ, తెలంగాణ, ఇండియా. క్ర.సం. 1, 2 & 3 ల కొరకు చిరునామా: ఉంద్రుగొండ గ్రామపంచాయతీ & గ్రా॥, సూర్యాపేట జిల్లా -508213. | రూ. 7,00,000/- | 13.10.2025 & 10.10.2025 నాటికి రూ. 7,58,716.42 (రూపాయలు ఏడు లక్షల యాభై ఎనిమిది వేల ఏడు వందల పదహారు మరియు పైసలు నలభై రెండు మాత్రమే) | సూర్యాపేట జిల్లా, చివేముల మం॥, ఉంద్రుగొండ గ్రా॥, ఉంద్రుగొండ గ్రామపంచాయతీ వద్ద 139 చ॥గ॥లు దానికి సమానమైన 116.22 చ॥మీ॥ల విస్తీర్ణములో 288 చ॥అ॥ల ఆర్‌సిసి ఫ్లింత్ ఏరియా కలిగిన నివాస ఇంటి డోర్ నెం. 2-3 (అసెస్‌మెంట్ నెం. 112) యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** నరేంద్రుని శ్రీకాంత్ ఇల్లు, **దక్షిణం:** తల్లడ లక్ష్మమ్మ ఇల్లు, **తూర్పు:** సిసి రోడ్డు, **పడమర:** సిసి రోడ్డు. |
| 11 | రుణ ఖాతా నం.(లు).: LNSRD01022-230005450 1. శ్రీ/శ్రీమతి చింతామణి శ్యామ్ 2. శ్రీ/శ్రీమతి చింతామణి వర్ష క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: సంగారెడ్డి, దయానంద్ రోడ్, మెదక్, తెలంగాణ, ఇండియా. క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: రంగంపేట్, కుల్చారం, సంగారెడ్డి, తెలంగాణ-502381. | రూ. 9,70,000/- | 13.10.2025 & 10.10.2025 నాటికి రూ. 9,95,726.92 (రూపాయలు తొమ్మిది లక్షల తొంభై ఐదు వేల ఏడు వందల ఇరవై ఆరు మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | మెదక్ జిల్లా, కుల్చారం మం॥, రంగంపేట గ్రా॥ & జి.పి. వద్ద మొత్తం ఏరియా 606.00 చ॥అ॥లు లేదా 67.33 చ॥గ॥లు దానికి సమానమైన 56.26 చ॥మీ॥లు కలిగి ఆర్‌సిసిసి బిల్టప్ ఏరియా 408.00 చ॥అ॥లు లేదా 45.33 చ॥గ॥లు దానికి సమానమైన 37.90 చ॥మీ॥లు మరియు 198.00 చ॥అ॥లు లేదా 22.00 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 18.39 చ॥మీ॥ల ఖాళీ స్థలంలోని ఆర్‌సిసి షాప్ రూముల జి.పి. నెం. 5-85/1 యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** నాగరాజు ఖాళీ స్థలం, **దక్షిణం:** పద్మ నర్సిములు ఇల్లు, **తూర్పు:** సాంబ అంజయ్య ఇల్లు, **పడమర:** సిసి రోడ్డు. |
| 12 | రుణ ఖాతా నం.(లు).: LNSDD01823-240009159 1. శ్రీ/శ్రీమతి పూర్ణ చారి రాళ్ళబండి 2. శ్రీ/శ్రీమతి మూతి లింగం రాళ్ళబండి 2. శ్రీ/శ్రీమతి రాళ్ళబండి శ్వేత క్ర.సం. 1, 2 & 3 ల కొరకు చిరునామా: ఇంటి నెం. 25-75, చేర్యాల, సిద్దిపేట, వరంగల్, తెలంగాణ, ఇండియా. క్ర.సం. 1, 2 & 3 ల కొరకు చిరునామా: ఇంటి నెం. 21-31, గాంధీ రోడ్, చేర్యాల, సిద్దిపేట, తెలంగాణ-506223, గాంధీ చౌరస్తా దగ్గర-506223. | రూ. 38,90,000/- | 13.10.2025 & 10.10.2025 నాటికి రూ. 41,37,299.92 (రూపాయలు నలభై ఒక్క లక్ష ముప్పై ఏడు వేల రెండు వందల తొంభై తొమ్మిది మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | సిద్దిపేట జిల్లా, చేర్యాల మం॥ మరియు గ్రా॥ వద్ద 137-40 చ॥గ॥ల ఏరియా విస్తీర్ణములో ఉన్న గృహము డి.నెం. 21-31 గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: **తూర్పు:** శ్రీ కారెడ్ల మధవ రెడ్డి భవనము, **పడమర:** శ్రీ తూము నర్సిములు భవనము, **ఉత్తరం:** శ్రీ ఉప్పాల చంద్రమౌళి భవనము, **దక్షిణం:** సిద్దిపేట -చేర్యాల - జనగాం పి.డబ్ల్యు.డి రోడ్డు. |
| 13 | రుణ ఖాతా నం.(లు).: LNWRG04923-240007452 1. శ్రీ/శ్రీమతి రాజ్ కుమార్ గజ 2. శ్రీ/శ్రీమతి సుమలత గజ క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: ఇంటి నెం. 19-9-270, ఆదర్శ నగర్, రంగసాయిపేట, వరంగల్, తెలంగాణ, ఇండియా. క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: ఇంటి నెం. 19-9-270, రంగసాయిపేట, వరంగల్ సిటీ మరియు జిల్లా - 506005. | రూ. 18,00,000/- | 13.10.2025 & 10.10.2025 నాటికి రూ. 19,17,995.92 (రూపాయలు పంతొమ్మిది లక్షల పదిహేడు వేల తొమ్మిది వందల తొంభై ఐదు మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | వరంగల్ జిల్లా & సిటీ, రంగసాయిపేట గ్రా॥ వద్ద 288.00 చ॥గ॥ల విస్తీర్ణములో ఉన్న ఖాళీ స్థలం ఇంటి నెం. 19-9-270 యావదాస్తి. సరిహద్దులు: **తూర్పు:** బి. కృష్ణమూర్తి ఇల్లు & ఖాళీ స్థలం నెం. 19-9-271, **పడమర:** 15 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** శంకేసి శ్రీవాణి @ఎడ్ల శ్రీవాణి ప్లాటు, **దక్షిణం:** ఎస్. బుచ్చయ్య ఓపెన్ & ఇల్లు మరియు నాలా. |
| 14 | రుణ ఖాతా నం.(లు).: LNWRG02824-250011331 1. శ్రీ/శ్రీమతి రాజు నకరకంటి 2. శ్రీ/శ్రీమతి సుకన్య నకరకంటి క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: మేడ్చల్ మల్కాజ్‌గిరి, మౌలాలి, ఆర్‌టిసి కాలనీ, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా. క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: హనుమకొండ జిల్లా, ఐనవోలు జిపి పరిధి-506143. | రూ. 10,00,000/- | 13.10.2025 & 10.10.2025 నాటికి రూ. 11,05,266.62 (రూపాయలు పదకొండు లక్షల ఐదు వేల రెండు వందల అరవై ఆరు మరియు పైసలు అరవై రెండు మాత్రమే) | హనుమకొండ జిల్లా, ఐనవోలు మం॥ & గ్రా॥ వద్ద సర్వే నెం. 945/3/3లో 224.00 చ॥గ॥లు లేదా 187.28 చ॥మీ॥ల విస్తీర్ణములో ఉన్న ఖాళీ స్థలం ఇంటి నెం. 6-91/10/బి యావదాస్తి. సరిహద్దులు: **తూర్పు:** మాదురి సారయ్య ప్లాటు, **పడమర:** నకరకంటి సరోజన ప్లాటు, **ఉత్తరం:** 40 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ఆకరాను సారంగనాని ఇల్లు. |
| 15 | రుణ ఖాతా నం.(లు).: LNWRG01022-230005674 1. శ్రీ/శ్రీమతి రామచందర్ గాదె 2. శ్రీ/శ్రీమతి వెంకటమ్మ గాదె 3. శ్రీ/శ్రీమతి ప్రణయ్ కుమార్ గాదె 4. శ్రీ/శ్రీమతి ప్రశాంత్ గాదె క్ర.సం. 1,2,3 & 4 ల కొరకు చిరునామా: ఇంటి నెం. 4-110/1, నమిలిగొండ, వరంగల్, తెలంగాణ, ఇండియా. క్ర.సం. 1,2,3 & 4 ల కొరకు చిరునామా: ఇంటి నెం. 4-110/1, నమిలిగొండ గ్రా॥ & జిపి, స్టేషన్ ఘన్‌పూర్ మం॥, జనగాం-506143. | రూ. 7,50,000/- | 13.10.2025 & 10.10.2025 నాటికి రూ. 7,61,569.92 (రూపాయలు ఏడు లక్షల అరవై ఒక్క వేల ఐదు వందల అరవై తొమ్మిది మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | ఘన్‌పూర్ స్టేషన్, వరంగల్ మరియు సబ్ రిజిస్ట్రార్, జిడబ్ల్యుఎంసి పరిధి, జనగాం జిల్లా, ఘన్‌పూర్ స్టేషన్ మం॥, నల్లిగొండ గ్రా॥ వద్ద 225.43 చ॥గ॥లు లేదా 188.48 చ॥మీ॥ల విస్తీర్ణములో ఉన్న ఖాళీ స్థలం ఇంటి నెం. 4-110/1 గల ఆస్తి యావదాస్తి. ఆర్‌సిసి ఫ్లింత్ ఏరియా 620.00 చ॥అ॥లు. సరిహద్దులు: **తూర్పు:** గాదె బాబు ఇల్లు, **పడమర:** 12 అడుగుల రోడ్డు, **ఉత్తరం:** గాదె అక్కమ్మ ఇల్లు, **దక్షిణం:** గాదె వెంకటయ్య ఇల్లు. |
| 16 | రుణ ఖాతా నం.(లు).: LNDNS00323-240010021 1. శ్రీ/శ్రీమతి రవితేజ బోర్లకుంట 2. శ్రీ/శ్రీమతి భాను తేజ బోర్లకుంట 3. శ్రీ/శ్రీమతి పోషలింగం బోర్లకుంట క్ర.సం. 1,2 & 3 ల కొరకు చిరునామా: అశోక్ నగర్, హైదరాబాద్, ఎంసిహెచ్ నెం. 1-10-245, శివ టవర్స్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా. క్ర.సం. 1,2 & 3 ల కొరకు చిరునామా: (అసెస్‌మెంట్ నెం. 1199510110) మరియు ఇంటి నెం. 22-57/1/99/ఎ, ఫ్లాట్ నెంలు. 99/భాగము & 98, శంషాబాద్ మం॥, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-501218. | రూ. 42,22,000/- | 13.10.2025 & 10.10.2025 నాటికి రూ. 45,70,872.12 (రూపాయలు నలభై ఐదు లక్షల డెబ్బై వేల ఎనిమిది వందల డెబ్బై రెండు మరియు పైసలు పన్నెండు మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మం॥, శంషాబాద్ గ్రా॥ మరియు మున్సిపాలిటీ, రాళ్ళగూడ, బార్డు మరియు బ్లాక్ నెం. 22తో కవరుచేయబడి, వద్ద సర్వే నెం. 572లోని "రితన్య రెసిడెన్సీ" అను భవన కాంప్లెక్స్‌లోని ఇంటి నెంలు. 22-57/1/98/ఎ/1 మరియు ఇంటి నెం. 22-57/1/99/ఎ/1 లలో 30.00 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగి కార్ పార్కింగ్‌తో పాటు 1200.00 చ॥అ॥ల సూపర్ బిల్టప్ ఏరియా కలిగి గ్రౌండ్ ఫ్లోర్‌పై పూర్తైన ఫ్లాట్ నెం. జి-3, పిటిఐఎన్/విఐటిఎన్ నెం. 1199511501 యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** కారిడార్ మరియు లిఫ్ట్, **పడమర:** ఖాళీ ప్రదేశం. |
| 17 | రుణ ఖాతా నం.(లు).: LNDNS04123-240008437 1. శ్రీ/శ్రీమతి సత్తార్ ఎండి 2. శ్రీ/శ్రీమతి ఎండి అమీన బేగం 3. శ్రీ/శ్రీమతి మొహమ్మద్ ఇర్ఫాన్ క్ర.సం. 1,2 & 3 ల కొరకు చిరునామా: యాదాద్రి భువనగిరి జిల్లా, భోదంజులూర్ గ్రా॥, నల్గొండ, తెలంగాణ, ఇండియా. క్ర.సం. 1,2 & 3 ల కొరకు చిరునామా: జూలూర్ గ్రా॥, భోదాన్ పోచంపల్లి మం॥, యాదాద్రి, హైదరాబాద్ తెలంగాణ-508284. | రూ. 8,00,000/- | 13.10.2025 & 10.10.2025 నాటికి రూ. 8,08,081.12 (రూపాయలు ఎనిమిది లక్షల ఎనిమిది వేల ఎనభై ఒక్కటి మరియు పైసలు పన్నెండు మాత్రమే) | యాదాద్రి భువనగిరి జిల్లా, భూదాన్ పోచంపల్లి మం॥, జూలూరు గ్రా॥ వద్ద 127.77 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 106.8 చ॥మీ॥ల ఏరియా విస్తీర్ణములో 4 రూములతో కూడిన (583.56 చ॥అ॥ల ఆర్‌సిసి రూఫ్ లో ఒక బెడ్ రూమ్ హాల్, కిచెన్, ఒక రూము మరియు ఖాళీ యార్డు) ఇంటి నెం. 3-9/1 యావదాస్తి మరియు ప్లాన్ ఇక్కడ జతచేయబడింది. మొత్తం భూమి సరిహద్దులు: **ఉత్తరం:** గడ్డం శ్రీశైలం ఇల్లు, **దక్షిణం:** పెక్క ఎల్లయ్య ఇల్లు, **తూర్పు:** 40 వెడల్పు రోడ్డు, **పడమర:** గోదాసు లింగస్వామి ఇల్లు. |
| 18 | రుణ ఖాతా నం.(లు).: LNKRM00324-250011391 1. శ్రీ/శ్రీమతి సిరివెల్ల రాకేష్ 2. శ్రీ/శ్రీమతి సిరివెల్ల శ్రీనివాస్ 3. శ్రీ/శ్రీమతి సిరివెల్ల శైలజ 4. శ్రీ/శ్రీమతి వాసాల శ్వేత క్ర.సం. 1,2,3 & 4 ల కొరకు చిరునామా: 9-2-29/1, భగవంతరావ్ నగర్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా. క్ర.సం. 1,2,3 & 4 ల కొరకు చిరునామా: భగవంతరావ్ నగర్, ఇంటి నెం. 9-2-29/1, -505302. | రూ. 23,00,000/- | 13.10.2025 & 10.10.2025 నాటికి రూ. 25,20,770.62 (రూపాయలు ఇరవై ఐదు లక్షల ఇరవై వేల ఏడు వందల డెబ్బై మరియు పైసలు అరవై రెండు మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మం॥, వేములవాడ మున్సిపాలిటీ, చెక్కపల్లి రోడ్డు లొకాలిటీ వద్ద సర్వే నెం. 1809 లో మొత్తం ఏరియా 121.00 చ॥గ॥లు లేదా 101.64 చ॥మీ॥లు, 486 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా గల టిన్ షెడ్ ఇంటి నెం. 9-2-29/1 యావదాస్తి. సరిహద్దులు: **తూర్పు:** ఎస్. రుక్కమ్మ ఖాళీ స్థలంతో కూడాన గృమము ఇంటి నెం. 9-2-29, **పడమర:** నేరెల్ల దేవదాస్ ఖాళీ స్థలంతో కూడి గృహము ఇంటి నెం. 9-2-30లోని భాగము, **ఉత్తరం:** 18 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ఆర్. మల్లేశం ప్రహారి గోడ. |
| 19 | రుణ ఖాతా నం.(లు).: LNMRG04323-240008649 1. శ్రీ/శ్రీమతి శ్రీలత వంగల 2. శ్రీ/శ్రీమతి సైదా చారి వంగల క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: 7-230, చైతన్య నగర్, మిర్యాలగూడ, నల్గొండ, తెలంగాణ, ఇండియా. క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: వెలిదండ (గ్రా॥), గరిడెపల్లి (మం॥), ఇంటి నెం. 4-113, వెలిదండ (గ్రా॥)-508201. | రూ. 7,50,000/- | 13.10.2025 & 10.10.2025 నాటికి రూ. 8,02,870.62 (రూపాయలు ఎనిమిది లక్షల రెండు వేల ఎనిమిది వందల డెబ్బై మరియు పైసలు అరవై రెండు మాత్రమే) | సూర్యాపేట జిల్లా, గరిడేపల్లి మం॥, వెలిదండ గ్రా॥, వెలిదండ గ్రామపంచాయతీ వద్ద 180 చ॥గ॥లు లేదా 151.2 చ॥మీ॥ల విస్తీర్ణములో ఉన్న ఇంటి డోర్ నెం. 4-113, అసెస్‌మెంట్ నెం. 511 యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** కొంపెల్లి సైదులు ఇల్లు, **దక్షిణం:** బజారు, **తూర్పు:** బజారు, **పడమర:** బానోతు చంప్లా ఇల్లు. |
| 20 | రుణ ఖాతా నం.(లు).: LNMRG03722-230006116 1. శ్రీ/శ్రీమతి శ్రీను బుక్క 2. శ్రీ/శ్రీమతి ధనలక్ష్మి బుక్క క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: ఇంటి నెం. 1-195, చింతపల్లి (గ్రా॥), పెద్దవూర (మం॥), చింతపల్లి (గ్రా॥), నల్గొండ, తెలంగాణ, ఇండియా. క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: చింతపల్లి (గ్రా॥), పెద్దవూర (మం॥), ఇంటి నెం. 1-195 (కొత్తది), ఇంటి నెం. 7-80/ఎ, సర్వే నెం. 5 & 6, -508266. | రూ. 6,90,000/- | 13.10.2025 & 10.10.2025 నాటికి రూ. 7,18,747.92 (రూపాయలు ఏడు లక్షల పద్దెనిమిది వేల ఏడు వందల నలభై ఏడు మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | నల్గొండ జిల్లా, పెద్దవూర మం॥, చింతపల్లి గ్రా॥ పరిధిలో ఉన్న సర్వే నెం. 5, 6లో 486 చ॥గ॥ల స్థలం విస్తీర్ణములో నిర్మించబడిన 240 చ॥అ॥ల ఆర్‌సిసి ఫ్లింత్ ఏరియా & ఎసిసి 225 చ॥అ॥లు గల నివాస ఏరియా గృహము జి.పి. డోర్ నెం. 1-198 భాగము, అసెస్‌మెంట్ నెం. 328044400198 యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** బుక్క సోములు ఇల్లు, **తూర్పు:** రోడ్డు, **పడమర:** నీల ముత్తయ్య ఇల్లు. |
| 21 | రుణ ఖాతా నం.(లు).: LNKRM02123-240010106 1. శ్రీ/శ్రీమతి సుందరగిరి శ్రీనివాస్ 2. శ్రీ/శ్రీమతి సుందరగిరి భాగ్య క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: ఇంటి నెం. 2-28/3, వల్లంపహాడ్, కరీంనగర్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా. క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: ఇంటి నెం. 2-28/3, వల్లంపహాడ్, కరీంనగర్, కరీంనగర్, తెలంగాణ-505001, ప్రభుత్వ హై స్కూల్ దగ్గర-505001. | రూ. 11,00,000/- | 13.10.2025 & 10.10.2025 నాటికి రూ. 12,21,037.92 (రూపాయలు పన్నెండు లక్షల ఇరవై ఒక్క వేల ముప్పై ఏడు మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, కరీంనగర్ జిల్లా, కరీంనగర్ రూరల్ మం॥, (ప్రస్తుతం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయబడింది), వల్లంపహాడ్ రెవెన్యూ& గ్రా॥ వద్ద సర్వే నెం. 111/ఇ లో మొత్తం ఏరియా 151.25 చ॥గ॥లు లేదా 188.61 చ॥మీ॥లు, 375 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా గల ఆర్‌సిసి ఇంటి నెం. 2-28/3 (అసెస్‌మెంట్ నెం. 1102800148) యావదాస్తి. సరిహద్దులు: **తూర్పు:** 33 అడుగుల వెడల్పు దారి, **పడమర:** సుందరగిరి అంజయ్య మరియు అతని బ్రదర్ ఖాళీ స్థలం, **ఉత్తరం:** సుందరగిరి సురేష్ భూమి (అమ్మకందారు), **దక్షిణం:** సుందరగిరి శంకరయ్య ఇల్లు. |
| 22 | రుణ ఖాతా నం.(లు).: LNDNS02922-230006838 1. శ్రీ/శ్రీమతి ఎస్ సూర్య రెడ్డి 2. శ్రీ/శ్రీమతి ఎస్ యాదమ్మ క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: ప్లాట్ నెం. 11, లక్ష్మారెడ్డి వెంచర్, మల్లాపూర్, బాలాపూర్, రంగారెడ్డి, తెలంగాణ, ఇండియా. క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: గ్రామకంఠం, కుర్మాల్‌గూడ గ్రా॥, బాలాపూర్ మం॥, ఇంటి నెం. 1-14, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500005. | రూ. 13,85,000/- | 13.10.2025 & 10.10.2025 నాటికి రూ. 15,35,857/- (రూపాయలు పదిహేను లక్షల ముప్పై ఐదు వేల ఎనిమిది వందల యాభై ఏడు మాత్రమే) | రంగారెడ్డి జిల్లా, బడంగ్‌పేట్ మున్సిపాలిటీ క్రింద, బాలాపూర్ రెవెన్యూ మం॥, కుర్మాల్‌గూడ గ్రా॥ వద్ద 90.00 చ॥గ॥లు లేదా 75.25 చ॥మీ॥ల విస్తీర్ణము , గ్రామకంఠంలో ఎసిసి రూఫ్‌తో పాటు 400.00 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియా గల గృహము మున్సిపల్ నెం. 1-14, అసెస్‌మెంట్ నెం. 1177001628 యావదాస్తి. మొత్తం భూమి సరిహద్దులు: **ఉత్తరం:** పొరుగువారి ఇంటి నెం. 1-14 భాగము, **దక్షిణం:** పొరుగువారి ఇంటి నెం. 1-12, **తూర్పు:** 12' వెడల్పు రోడ్డు, **పడమర:** పొరుగువారి ఇంటి నెం. 1-10. |
| 23 | రుణ ఖాతా నం.(లు).: LNECI02423-240008778 1. శ్రీ/శ్రీమతి సయ్యద్ సజ్జద్ హుస్సేన్ 2. శ్రీ/శ్రీమతి సజిద బేగం 3. శ్రీ/శ్రీమతి రిజ్వాన్ హుస్సేన్ సయ్యద్ 4. శ్రీ/శ్రీమతి సయ్యద్ హైదర్ హుస్సేన్ 5. శ్రీ/శ్రీమతి సయ్యద్ మీసుమ్ హుస్సేన్ 6. శ్రీ/శ్రీమతి హాది అలి జఫారి క్ర.సం. 1,2,3,4,5 & 6 ల కొరకు చిరునామా: హైదరాబాద్, తెలంగాణ, జమిస్తాన్‌పూర్, ఎస్‌కె ఎన్‌క్లేవ్, 101, 1వ అంతస్తు, హైదరాబాద్, తెలంగాణ, క్ర.సం. 1,2,3,4,5 & 6 ల కొరకు చిరునామా: మహమూద్ గూడ, సికింద్రాబాద్, తెలంగాణ-500061. | రూ. 30,00,000/- | 13.10.2025 & 10.10.2025 నాటికి రూ. 31,82,952.62 (రూపాయలు ముప్పై ఒక్క లక్ష ఎనభై రెండు వేల తొమ్మిది వందల యాభై రెండు మరియు పైసలు అరవై రెండు మాత్రమే) | సికింద్రాబాద్, మహమూద్‌గూడ వద్ద 61.50 చ॥గ॥లు లేదా 51.41 చ॥మీ॥ల విస్తీర్ణములో ఉన్న గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులతో కలిగి ఉన్న ఇంటి నెం. 11-3-184 భాగము గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** ఇంటి నెం. 11-3-183, **దక్షిణం:** ఇంటి నెం. 11-3-184 భాగము, **తూర్పు:** 3' అడుగుల లేన్, **పడమర:** రోడ్డు. |
| 24 | రుణ ఖాతా నం.(లు).: LXIBM04324-250013907 1. శ్రీ/శ్రీమతి తుప్పారి జగన్ 2. శ్రీ/శ్రీమతి తుప్పారి రేణుక క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: ఫ్లాట్ నెం. 111, హరిహరపురం, రోడ్డు నెం. 10, బిఎన్ రెడ్డినగర్, వనస్థలిపురం, రంగారెడ్డి, తెలంగాణ, ఇండియా. క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: మర్రిగూడ, డోర్ నెం. 6-63, మర్రిగూడ, బ్లాక్ 6, మర్రిగూడ గ్రా॥ -508245. | రూ. 20,00,000/- | 13.10.2025 & 10.10.2025 నాటికి రూ. 22,64,945/- (రూపాయలు ఇరవై రెండు లక్షల అరవై నాలుగు వేల తొమ్మిది వందల నలభై ఐదు మాత్రమే) | సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము చండూర్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ పరిధి మరియు నల్గొండ జిల్లా, మర్రిగూడ మం॥, మర్రిగూడ గ్రా॥ & గ్రామపంచాయతీ వద్ద మొత్తం విస్తీర్ణము 514.0 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 429.77 చ॥మీ॥లు, బ్లాక్ నెం. 6 (కూలిపోయిన పరిస్థితి రూపంలో) నివాస ఖాళీ గృహము జి.పి డోర్ నెం. 6-63 యావదాస్తి. మొత్తం భూమి సరిహద్దులు: **ఉత్తరం:** ఇంటర్నల్ రోడ్డు, **దక్షిణం:** 3'0" వెడల్పు లేన్, **తూర్పు:** తుప్పారి దశరథ ఇల్లు, **పడమర:** పందుల యాదయ్య ఖాళీ స్థలం. |
| 25 | రుణ ఖాతా నం.(లు).: LNCHA02023-240010700 1. శ్రీ/శ్రీమతి వాకిటి రాఘవేంద్ర 2. శ్రీ/శ్రీమతి సంజన వాకిటి క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: రంగారెడ్డి, చందానగర్, సురక్ష కాలనీ, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా. క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: సర్వే నెం. 493/ఎ, 493/ఎ, 494/ఎ, 494/ఎఎ, 494/ఇ, ఇస్నాపూర్, పటాన్‌చెరు మం॥, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం-502307. | రూ. 43,00,000/- | 13.10.2025 & 10.10.2025 నాటికి రూ. 47,00,448.12 (రూపాయలు నలభై ఏడు లక్షల నాలుగు వందల నలభై ఎనిమిది మరియు పైసలు పన్నెండు మాత్రమే) | సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మం॥, ఇస్నాపూర్ గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద సర్వే నెంలు. 493/ఎ, 493/బి, 494/ఎ, 494/బి, 494/సి లలోని ప్లాట్ నెం. 50/భాగములో 28.11 చ॥గ॥ల విస్తీర్ణము & ప్లాట్ నెం. 51/భాగములో 92 చ॥గ॥ల విస్తీర్ణము మొత్తం ఏరియా 120.11 చ॥గ॥లు దానికి సమానమైన 100.42 చ॥మీ॥లలో నిర్మించబడిన ఆర్‌సిసి రూఫ్‌తో కవర్‌చేయబడి 1050.00 చ॥అ॥ల బిల్టప్ ఏరియా కలిగిన సగం పూర్తైన గృహం యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** 30' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 50/ భాగము, **తూర్పు:** ప్లాట్ నెం. 50/భాగము & 51/భాగము, **పడమర:** ప్లాట్ నెం. 50/భాగము & 51/భాగము. |
| 26 | రుణ ఖాతా నం.(లు).: LNKMM04923-240009118 1. శ్రీ/శ్రీమతి వెంకటేశ్వర్లు పోసుగోటి 2. శ్రీ/శ్రీమతి పోసుగోటి రమాదేవి 3. శ్రీ/శ్రీమతి గంగుల సాయి శివ క్ర.సం. 1, 2 & 3 ల కొరకు చిరునామా: ఇంటి నెం. 11-7-37, ఎన్ఎస్‌టి రోడ్డు, ఖమ్మం, తెలంగాణ, ఇండియా. క్ర.సం. 1, 2 & 3 ల కొరకు చిరునామా: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలు, సర్వే నెం. 105, ఇంటి నెం. 11-7-37, నరసింహ స్వామి దేవాలయం రోడ్డు దగ్గర-507002. క్ర.సం. 3 కొరకు చిరునామా: మరిపెద, మరిపెద బంగ్లా, వరంగల్, తెలంగాణ, ఇండియా. | రూ. 30,00,000/- | 13.10.2025 & 10.10.2025 నాటికి రూ. 31,19,909.92 (రూపాయలు ముప్పై ఒక్క లక్ష పంతొమ్మిది వేల తొమ్మిది వందల తొమ్మిది మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | ఖమ్మం జిల్లా మరియు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ఎన్ఎస్‌టి రోడ్డు వద్ద 131.54 చ॥గ॥ల విస్తీర్ణములో ఉన్న నివాస గృహము డోర్ నెం. 11-7-37 యావదాస్తి. సరిహద్దులు: **తూర్పు:** 9 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** తేజ్‌పాల్ స్థలం & ఇల్లు (11-7-33), **ఉత్తరం:** ఆదెపు ఆనంద్ ఇల్లు, **దక్షిణం:** రాణి ఇల్లు. |
| 27 | రుణ ఖాతా నం.(లు).: LNSDD04023-240008426 1. శ్రీ/శ్రీమతి రామగళ్ళ రాము 2. శ్రీ/శ్రీమతి రామగళ్ళ లక్ష్మి 3. శ్రీ/శ్రీమతి రామగళ్ళ శ్రావణి క్ర.సం. 1, 2 & 3 ల కొరకు చిరునామా: ఇంటి నెం. 12-5-75/9/1బి, గణేష్ నగర్, సిద్దిపేట అర్బన్, మెదక్, తెలంగాణ, ఇండియా. క్ర.సం. 1, 2 & 3 ల కొరకు చిరునామా: ఇంటి నెం. 2-58/3, పుల్లూర్, సిద్దిపేట, తెలంగాణ-502107, అంబేద్కర్ విగ్రహం దగ్గర-502107. | రూ. 8,00,000/- | 13.10.2025 & 10.10.2025 నాటికి రూ. 8,51,004.62 (రూపాయలు ఎనిమిది లక్షల యాభై ఒక్క వేల నాలుగు మరియు పైసలు అరవై రెండు మాత్రమే) | సిదిపేట జిల్లా, ఆర్.ఎం. సిద్దిపేట రూరల్, పుల్లూర్ గ్రా॥ వద్ద 202.47 చ॥గ॥ల ఏరియా విస్తీర్ణములో ఉన్న ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లింత్ ఏరియా 879.00 చ॥అ॥లు కలిగిన ఇంటి నెం. 2-58/3 (అసెస్‌మెంట్ నెం. 204) గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** సిసి రోడ్డు, **దక్షిణం:** సిసి రోడ్డు, **తూర్పు:** పుల్లూర్ నుండి మల్యాల రోడ్డు, **పడమర:** పెర్మాన్ కనకయ్య ఇల్లు. |

డిమాండ్ నోటీసు(లు)లను పాటించవలసిందిగా మరియు చెల్లింపు వసూలయ్యే తేది వరకు వర్తించు వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో పాటు అందులో మరియు ఇకమీదట పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా రుణగ్రహీత(లు)లకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. **ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం రుణగ్రహీత(లు)లచే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి స్థిరాస్తి/ఆస్తులపై సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీత(లు) గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తిగా, రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే అందులోని చట్టం క్రింద మరియు అందులోని నిబంధన క్రింద అమ్మకం లేదా లభించే ఏదేని ఇతర పరిష్కారం కోరడం ద్వారా దానిని పరిమిత బదిలీ కాకుండా దానితో పాటు సెక్యూర్డ్ ఆస్తి(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ హక్కు కలిగియుంటారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులు వినియోగించుకునే ముందు సెక్యూర్డ్ ఆస్తి(లు) అటాచ్ చేయుటకు మరియు లేదా సీలు వేయుటకు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ సాధికారత కలిగియున్నారు. సెక్యూర్డ్ ఆస్తి(లు) అమ్మకం తరువాత సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించబడే బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేనట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ను మరియు తదుపరి చట్టంలోని సెక్షన్ 13(13)ను గమనించవలసిందిగా రుణగ్రహీత(లు)లను కోరడమైనది. దీని ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏవేని సెక్యూర్డ్ ఆస్తి(లు) అమ్మకం, లీజు లేదా ఇతరత్ర (సాధారణ వ్యాపార కార్యకలాపాలు కాకుండా) బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం లేదా వ్యవహారం నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకముదారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకముదారు నుండి ఏ పని రోజునైన సాధారణ కార్యాలయ పనివేళలో తీసుకోవచ్చును.

ప్రదేశం: పెద్దపల్లి, నల్గొండ, మేడ్చల్ మల్కాజ్‌గిరి, జగిత్యాల, రంగారెడ్డి, సికింద్రాబాద్, రాజన్న సరిసిల్ల, మెదక్, సిద్దిపేట, వరంగల్, యాదాద్రి భువనగిరి, కరీంనగర్, సంగారెడ్డి, ఖమ్మం, తెలంగాణ

తేది: 13.10.2025

సం/-
అధీకృత అధికారి
ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

## తడిసిన మొక్కజొన్న పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



**గుండాల అక్టోబర్ 26 (నినాదం):** అతివృష్టి వల్ల చేతి కందిన మొక్కజొన్న పంట తడిసి మొలకెత్తుతోందని ఈ పంటను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని దుఃఖంలో ఉన్న రైతులకు ధైర్యం కల్పించి ఆదుకోవాలని. ఏఐయుకేఎస్ మండాల అధ్యక్షులు పూనెం లక్ష్మయ్య,వుకె బాబు, తెల్ల రాజు,సిపిఐ ఎంఎల్ మాస్స్ లైన్ మండల నాయకులు కోడూరి జగన్, పూణెం మంగయ్య, కుంజ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నాడు ఆ పార్టీ ప్రతినిధి బృందం యపల గడ్డ గుండాల తండ పెట్రోల్ బంక్ ఏరియా తదితర గ్రామాల్లో అతివృష్టి వల్ల దెబ్బతిన్న మొక్కజొన్న పంటను పరిశీలించారు అనంతరం వారు రైతులతో మాట్లాడారు. ఈ సంవత్సరం రైతుకి ఏదీ కలిసి రావడం లేదని తీవ్రమైన వర్షాలు ఎరువుల కొరత అనేక ఇబ్బందులతో పండించిన పంట చేతికందిన సమయంలో ముత్తాపురం మామకన్ను కాచనపల్లి తదితర ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట నీటిపాలు కావడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని రైతులకు ధైర్యం కల్పించి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైనే ఉందని వారన్నారు తక్షణమే గుండాల మండలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని తడిసిన ముక్కిన మొలకెత్తిన మొక్కజొన్న పంటను మద్దతు ధర 2400 రూపాయలతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు లేకపోతే రైతుల ఆత్మహత్యలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూనెం అలివేందర్. ఈసం వసంతరావు. తదితరులు పాల్గొన్నారు.

## 28న మధిరలో రూ.43 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### విద్యుత్ శాఖ వైరా డివిజన్ డిఈ బండి శ్రీనివాసరావు

**మధిర, అక్టోబర్ 26 (నినాదం):** అక్టోబర్ 28 తారీకున తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా మధుర నియోజకవర్గంలోని ఎర్రుపాలెం, మధిర, బోనకల్ మండలాలలో ఒకేరోజు రూ 43 కోట్లతో వివిధ విద్యుత్ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు విద్యుత్ శాఖ వైరా డివిజన్ డి ఈ బండి శ్రీనివాసరావు ఆదివారం విలేకరులకు తెలిపారు. అక్టోబర్ 28 మంగళవారం ఉదయం 11 గంటలకు ఎర్రుపాలెం మండలం రేమిడిచర్ల గ్రామంలో రూ. 3 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న నూతన సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అనంతరం మధిర పట్టణంలో రూ.28 కోట్ల రూపాయల వ్యయంతో విద్యుత్ అండర్ కేబుల్ పనులకు మరియు మడుపల్లి గ్రామంలో రూ. 3 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న నూతన సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు వైరా రోడ్డు నందు జిలుగుమాడు సబ్ స్టేషన్ వద్ద శంకుస్థాపన చేయనున్నట్లు బండి శ్రీనివాసరావు తెలిపారు. అదేవిధంగా బోనకల్లు మండలంలోని బ్రాహ్మణపల్లి, లక్ష్మీపురం, చిరునోములలో సుమారు 9 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టే మూడు సబ్ స్టేషన్ లకు చిరునోముల వద్ద శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి, జిల్లా విద్యుత్ శాఖ అధికారులు హాజరు కానున్నారని తెలిపారు.

## ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగిన మున్నేరు ఈత మిత్రుల ర్యాలీ




**ఖమ్మం, అక్టోబర్ 26(నినాదం):** ఆదివారం ఉదయం ఆరు గంటలకు పోలేపల్లి మున్నేరు ఒడ్డున ప్రారంభమైన మున్నేరు ఈత మిత్రుల లాంగ్ ర్యాలీ ఆరు కిలోమీటర్లు కొనసాగుతూ ఆద్యంతం ఉల్లాసంగా, ఉత్సాహంగా ముందుకు సాగి కరుణగిరి సమీపాన ఉన్న గురుదక్షిణ ఫౌండేషన్ మున్నేరు ఒడ్డుకు చేరుకుంది.మొత్తం నూటా యాభై మంది పాల్గొన్న ఈ ఈత ర్యాలీ ని మున్నేరు సీనియర్ స్విమ్మర్స్ బోజెడ్ల ప్రభాకర్, ఆర్గానిక్ రాంరెడ్డి, రిటైర్డ్ తహశీల్దార్ దర్గయ్య, ఎక్స్పైడ్ బుజ్జి, కోటేశ్వరరావు, గోపాలరావు జెండా ఊపి ప్రారంభించినట్లు మున్నేరు ఈత మిత్రుల అసోసియేషన్ బాధ్యులు కోదాటి గిరి తెలిపారు.ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కోదాటి గిరి మాట్లాడుతూ నీటి ప్రమాదాల నుండి ప్రజలకు అవగాహన,రక్షణ కల్పించేందుకై ఈరోజు మున్నేరు లో లాంగ్ ఈత ర్యాలీ నిర్వహించినట్లు, ఈ ర్యాలీలో వయస్సు కూడా లెక్కచేయకుండా ఎనభై ఏళ్ళు దాటిన స్విమ్మర్లు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొని జయప్రదం చేసినట్లు తెలిపారు.ప్రతి ఏడాది వేసవిలో గురుదక్షిణ ఫౌండేషన్ మున్నేరు ఒడ్డున బాల, బాలికలకు, మహిళలు, పురుషులకు ఉచితం గా తమ మున్నేరు ఈత మిత్రుల అసోసియేషన్ స్విమ్మర్లు ఈత నేర్పిస్తూ, నీటి ప్రమాదాలకు గురికాకుండా ప్రజల్నీ చైతన్యవంతం చేస్తుందని పేర్కొన్నారు.ఈతకు మించిన వ్యాయామం లేదని వైద్యులు సైతం చెపుతారని ప్రతి రోజూ ఈత కొట్టడం వలన శారీరక, మానసిక ఆరోగ్యం, ప్రశాంతత లభిస్తాయని స్పష్టం చేసారు.మున్నేరుకు నూతనంగా కరకట్ట నిర్మిస్తున్న నేపథ్యంలో గురుదక్షిణ ఫౌండేషన్ మున్నేరు ఒడ్డున కరకట్టకు రెండు వైపులా మెట్లు నిర్మించి రోజూ ఈత కొట్టే వారికి సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో స్విమ్మర్లు బోడేపూడి నాగేశ్వరరావు, తూము శ్రీనివాస్ రావు,గాదే లక్ష్మినారాయణ,, రాంరెడ్డి, పాశం అప్పారావు,టేకుమట్ల హుస్సేన్, మందపల్లి లక్ష్మణ్,సుధాకర్,జానీ, కళ్యాణం కృష్ణయ్య,చింతనిప్పు రవి, సురేందర్, విశ్వనాథం,రాయల మల్లి, రిటైర్డ్ డీపీఓ రమేష్, వెంకన్న, రామారావు, డాక్టర్ రామకృష్ణ, మాధవరావు, సామినేని రవి,అమర్ రంజిత్, కొండల్ రావు, రెడ్డి, ఖానాపురం బృందం తరుపున దొండపాటి శ్రీనివాస్ రావు, తమ్మినేని వెంకటేశ్వరరావు, రవి, వీరన్న, సుందర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన






**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్26(నినాదం):** పాల్వంచ మండలంలోని సాంఘిక సంక్షేమ శాఖ మహిళా డిగ్రీ కళాశాలలో ఆదివారం మహిళలు ఎదుర్కొంటున్న రొమ్ము క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బసవతారక ఇండో అమెరికన్ హాస్పిటల్, హైదరాబాద్ వారి సహకారంతో కొల్లి ఫౌండేషన్ ఫౌండర్ కల్పన చౌదరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన హాస్పిటల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రవిశంకర్ మహిళల్లో అధికంగా కనిపిస్తున్న వివిధ రకాల క్యాన్సర్ల గురించి వివరించి, రొమ్ము క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించడం, పరీక్షల ప్రాధాన్యం, మరియు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. సదస్సు అనంతరం అంబేద్కర్ సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, తిరిగి అంబేద్కర్ సెంటర్ వద్ద మానవ హారం ద్వారా సామాజిక చైతన్యాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్ చైర్మన్ గూడూరు సత్యనారాయణ, జగదీష్, హాస్పిటల్ ఏజీఎం లక్ష్మయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, డాక్టర్ విజయలక్ష్మి (గైనకాలజిస్ట్), పాల్వంచ చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ లక్ష్మీప్రసన్న, కనగాల అనంత రాములు, ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ రూప్లా నాయక్, వాలంటీర్లు రమేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఫౌండేషన్ ఫౌండర్ కల్పనా చౌదరి ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీలకు 42శాతం రిజర్వేషన్లు రావాలంటే..

# బీజేపీ ఎంపీలు రాజీనామా చేయాలి

**ఎంపీ అరవింద్ పదవికి రాజీనామా చేస్తే బీసీలలో గొప్పవారిగా మిగులుతారు**

**దేశంలో మోడీ ప్రభుత్వం మైనార్టీలో నడుస్తోంది**

**ఆర్వోబీల కోసం ఎంపీ అరవింద్, మోడీ, సీఎం ఇళ్ల వద్ద ధర్నా చేయాలి**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 26 (నినాదం):** బీసీలకు 42శాతం రిజర్వేషన్లు రావాలంటే తెలంగాణకు చెందిన 8మంది బీజేపీ ఎంపీలు రాజీనామా చేయాలని, అప్పుడు బీసీ బిల్లు నడుచుకుంటూ వస్తుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ హోటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం మైనార్టీ ప్రభుత్వం అని చంద్రబాబు, నితీష్ కుమార్ దయా దాక్షిణ్యాలతో నడుస్తుందని అన్నారు. బీసీలపై ఎంపీ అరవింద్ కు చిత్తశుద్ధి ఉంటే రాజీనామా చేయాలని అప్పుడు బీసీలకు ఆరాధ్య దైవంగా మిగిలిపోతారని అన్నారు. ఇక్కడున్న నిజామాబాద్ ఎంపీ ఉన్నా లేనట్టేనని గతంలో మాధవనగర్ బ్రిడ్జి గురించి చాలా మాట్లాడారని గుర్తు చేశారు. రెండేళ్లయిన కూడా బ్రిడ్జి పనుల్లో పురోగతి లేదని అన్నారు. ఎంపీకి చిత్త శుద్ధి ఉంటే సీఎం రేవంత్ రెడ్డి, పీఎం మోడీ లతో మాట్లాడి బ్రిడ్జి పనులు పూర్తి చేయించాలని కోరారు. గతంలో తాను ఎంపీగా ఉన్నప్పుడు కే టాక్స్ నడుస్తుందని ఆరోపణలు చేశారని, ఇప్పుడు మీ టాక్స్ నడుస్తుందా అని ఎంపీ అరవింద్ ను ప్రశ్నించారు. ఇటీవల జనం బాటకు వస్తున్నానని తెలిసి మరో బీజేపీ ఎంపీ నా గురించి ఇష్టానుసారంగా మాట్లాడాడని ఆయన అవినీతికి సంబంధించిన పూర్తి వివరాలను బట్టబయలు చేస్తానన్నారు.

**అవకాశం, అధికారం, ఆత్మగౌరవం నినాదంతోనే జనంబాట..**

రాష్ట్రంలో అందరికి సమాన అవకాశాలు లేకుండా ప్రభుత్వమే అణచివేస్తుందని, అధికారంలో వాటా విషయంలో కొన్ని వర్గాలే అనుభవిస్తుండగా ఇతర సామాజిక వర్గాలకు అన్యాయం జరుగుతుందని అవకాశం, అధికారం, ఆత్మగౌరవం అనే నినాదంతో జనంబాట పట్టినట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. అధికారంలో మహిళల వాటా 5శాతం లేదని, కీలక నిర్ణయాలు తీసుకునే స్థానంలో ఎస్సీ, ఎస్టీలకు భాగస్వామ్యం లేదన్నారు. ఆత్మగౌరవంతో కూడిన అభివృద్ధి తెలంగాణ అంటేనే ఆత్మగౌరవానికి పెట్టింది పేరని అవకాశం, అధికారం ఉన్నప్పుడే ఆత్మగౌరవం వస్తుందన్నారు. గ్రూప్ – 1 ఉద్యోగాలు నాన్ లోకల్స్ కు కేటాయింపుపై పోరాటం చేస్తాం. గ్రూప్ – 1 విషయంలో తెలంగాణ యువతకు అన్యాయం చేసి 8మంది నాన్ లోకల్స్ కు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగం ఇచ్చిందని కల్వకుంట్ల కవిత ఆరోపించారు. దానిపై సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ కు లేఖ రాసానని, వారు సుమోటాగా కేసు విచారణ చేపట్టక పోతే రిట్ పిటిషన్ దాఖలు చేస్తామన్నారు. 8మంది గ్రూప్ –1 స్థాయిలో ఉండి ముప్పై ఏళ్లు కీలక నిర్ణయాలు తీసుకుంటారని దానితో తెలంగాణకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. 8మందికి ఉద్యోగాల నియామకాలు ఆపే వరకు పోరాటం చేస్తామని యువతకు జరిగిన నష్టంపై ప్రజలను జాగ్రుతం చేస్తాం అన్నారు.

**నిజామాబాద్ జిల్లాలో ఎంపీగా నా ఓటమికి ఎమ్మెల్యేలే కారణం**

ఒక పార్టీలో ఇలాంటి సంఘటన జరిగినప్పుడు ఆత్మ పరిశీలన సమీక్ష అవసరమని, ఐదేళ్ల క్రితమే ఎమ్మెల్యేల పనితీరు ఏంటని తెలుసుకుని ఉంటే మొన్నటి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయేది కాదన్నారు. బీఆర్ఎస్ లో తాను తిరుగుబాటు చేయలేదని, అంత అవకాశం ఇవ్వకుండానే నన్ను బయటకు పంపారన్నారు. కేసీఆర్ ఖచ్చితంగా మంచి సీఎం, మంచి నాయకుడని నాతో పార్టీ పెట్టించాల్సిన అవసరం ఆయనకు లేదన్నారు. కేసీఆర్ నిర్ణయంతోనే నన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారని కవిత పేర్కొన్నారు. బీఆర్ఎస్ ను గాని, కేసీఆర్ ను గాని ఇష్యూ బేస్డ్ గానే విమర్శిస్తానన్నారు. పార్టీ పెట్టడం పెద్దపని కాదని పార్టీ కన్నా ప్రజల సమస్యలు తీరడమే ముఖ్యం అన్నారు. బీఆర్ఎస్ లో బాధ్యతను మరచిన మోసపూరిత వ్యక్తులదే పై చేయి అయిందని వారి కారణంగానే బీఆర్ఎస్, కేసీఆర్ కు నష్టం జరుగనుందని అన్నారు. ఇప్పుడు నాదారి నేను వెతుక్కుంటున్నాను. నాకు తెలియని తెలంగాణ కాదు. నా బాధ ప్రజలకు చెబుతూ, వాళ్ల బాధలు వింటూ సమస్యల పరిష్కారినికి జనం బాట ద్వారా పరిష్కరిస్తానని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై తెలంగాణ జాగ్రుతి ఎలాంటి స్టాండ్ తీసుకోలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. హైదరాబాద్ లో జాగృతికి బలమైన క్యాడర్ ఉందని తెలిపారు. స్థానికి జాగృతి కార్యకర్తలు ఏపార్టీకి ఓటు వేయాలని వారే నిర్ణయం తీసుకుంటారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలు సాధారణంగా రాలేదని ఎమ్మెల్యే మరణంతో వచ్చిన ఉప ఎన్నికకు అంత ప్రాధాన్యత అక్కరలేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ జాగృతి పోటీ చేయాలంటే ముందు ఎన్నికలు జరుగాలి కదా అని అన్నారు.


# బాధిత రైతులకు.. నష్టపరిహారం అందించాలి

**వర్షాలతో దెబ్బతిన్న పత్తి పంటలను పరిశీలించిన నాయకులు**



**ఖమ్మం, అక్టోబర్ 26(నినాదం):** కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు వెంటనే ప్రారంభించాలని, అధిక వర్షాలతో పత్తి దిగుబడి తగిన రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నష్ట పరిహారం అందించాలని సీపీఐ జిల్లా నాయకులు చింతల.రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మం నియోజకవర్గం పరిధిలోని రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో సీపీఐ బృందం అధిక వర్షంతో దెబ్బతిన్న పత్తిని పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఈ వ్యవసాయ సీజన్లో పత్తి కొనుగోలు నిబంధనలో తీసుకొచ్చిన మార్పులు మూలంగా జిన్నింగ్ మిల్లులో యజమానులు కూడా సిసిఐ సెంటర్లకు అవకాశం ఇవ్వటం లేదని రైతులు మరి ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఫేమస్ శాతం ఎనిమిది ఉంటేనే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఎనిమిది వేల నూట పది రూపాయలు మద్దతు ధర రైతులకు చెల్లిస్తామని నిబంధన సడలించాలని 8 నుంచి 12 ఉండాలని నిబంధనను 12 నుంచి 15 తేమ శాతం కు మార్చాలని డిమాండ్ చేశారు కిసాన్ కాపాస్ యాప్ లో ఎంట్రీ చేసుకున్నా రైతుల నుంచి పత్తి కొనుగోలు చేయాలని నిబంధన స్మార్ట్ ఫోన్లు వినియోగించలేని రైతులు దగ్గర పత్తి కొనుగోలు నిరాకరించడమే అవుతుందని వ్యవసాయ అధికారులు ధ్రువీకరణ ద్వారా పత్తి కొనుగోలు చేయాలని కోరారు ఈ సీజన్లో అధిక వర్షాలు మూలంగా ఎకరాకు 8 నుంచి 12 క్వింటాల్ దిగుబడి వచ్చే పత్తి రెండు మూడు గంటలు దిగుబడికి పడిపోయిందని పత్తి రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు వర్షాల వల్ల దెబ్బతిన్న పత్తి పంటకు ఎకరాకు 30 వేల రూపాయలు పరిహారం అందించాలని ఆయన కోరారు.పత్తి బహిరంగ మార్కెట్లో కింటాకు ఐదు వేల రూపాయలు నుంచి ఆరు వేల రూపాయలు లోపు ఉంటుందని వెంటనే అధిక వర్షాలతో పత్తి దిగుబడి తగిన రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నష్ట పరిహారం అందించాలని,సిసిఐ రంగంలోకి వచ్చి పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి జూల.వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ప్రొద్దుటూరు. వెంకట రెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శి గాడిచర్ల సత్యనారాయణ, గ్రామ నాయకులు రాచర్ల లక్ష్మీనారాయణ, కాళంగి చిన్న పిచ్చయ్య, అల్లు పెద్ద రెడ్డి, గాడిచర్ల నాగేశ్వరావు, ఉప్పయ్య, పావురాల.వెంకటేష్, తోట. రఘుపతిరావు, పరిమిశెట్టి.కృష్ణయ్య, పావురాలరాముడు, మల్లెంపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పీఎం "మన్ కీ బాత్" వీక్షించిన ఎమ్మెల్యే ధన్‌పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 26 (నినాదం):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 127వ "మన్ కీ బాత్" కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఆదివారం ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. "ప్రధానమంత్రి 'మన్ కీ బాత్' కార్యక్రమంలో దేశ అభివృద్ధి దిశగా తీసుకుంటున్న ప్రగతిశీల నిర్ణయాలను ప్రజలకు వివరించారు. ఐదు సంవత్సరాల తర్వాత భారత్–చైనా మధ్య విమాన సేవలు పునరుద్ధరించడం వాణిజ్యం, పర్యాటకం, ప్రజల మధ్య సంబంధాలకు కొత్త ఊపునిస్తుంది. ఇది ప్రపంచానికి భారత ఆర్థిక శక్తి, దౌత్య సమతుల్యతను చూపించే ఒక చిహ్నం అని పేర్కొన్నారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించడం ప్రతి భారతీయుడికి గర్వకారణం. పటేల్ నిర్మించిన ఐక్యత పునాదులు నేటి అభివృద్ధి భారతానికి బలమైన స్తంభాలుగా నిలిచాయి. 'రన్ ఫర్ యూనిటీ' ద్వారా ఐక్యత, సమైక్యత, జాతీయతా భావం మరింత బలపడుతుందని నమ్ముతున్నానన్నారు. ప్రధాని ప్రస్తావించిన 'జీఎస్టీ పొదుపు పండుగ', వోకల్ ఫర్ లోకల్' కార్యక్రమాలు స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించే ప్రజా ఉద్యమాలుగా మారాయన్నారు. ఈ ఆలోచన దేశీయ వ్యాపారాలకు కొత్త శక్తిని అందిస్తోందని తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లోని 'గార్బేజ్ కేఫ్‌ల' వంటి వినూత్న పథకాలను మనం కూడా మన నగరాల్లో ప్రోత్సహించాలన్నారు. 'ఆపరేషన్ సింధూరం' ద్వారా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో శాంతి, అభివృద్ధి వాతావరణం నెలకొన్నదని ప్రధాని పేర్కొనడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రధాని ప్రతి 'మన్ కి బాత్' దేశ ప్రజల్లో జాతీయతా భావం, సేవా స్ఫూర్తి, పర్యావరణ చైతన్యాన్ని పెంపొందిస్తోందని, ఆయన ఆలోచనలు సమాజంలో సానుకూల మార్పునకు దారి చూపుతున్నాయన్నారు. ప్రజలు ఆయన చెప్పిన 'స్వదేశీ', 'ఐక్యత' 'సేవ' అనే మూడు సూత్రాలను మన జీవన విధానంలో భాగం చేసుకోవాలని కోరారు.


## 39వ డివిజన్‌లో పొంగులేటి సుధాకర్ రెడ్డి పర్యటన



**ఖమ్మం, అక్టోబర్ 26(నినాదం):** బీజేపీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి ఖమ్మం పర్యటన లో భాగంగా ఆదివారం స్థానిక 1 టౌన్ అధ్యక్షులు గడీల నరేష్ అధ్యక్షతన బీజేపీ తెలంగాణా రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు , ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అతిథులుగా 39వ డివిజన్ శక్తి కేంద్రం ఇంచార్జ్ పాలేపు రాము ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు స్వదేశి జాగరణ లో భాగంగా చేతి వృత్తి నిపుణులను కలవటం జరిగింది . దేశ ప్రజలందరూ కేవలం స్వదేశీ వస్తువులనే వాడాలి దేశ ఆర్థికవ్యవస్థను రాబోవురోజుల్లో అగ్రగామిగా ఉండాలని పెద్దలు వ్యాఖ్యానించటం జరిగింది . అలాగే స్థానికంగా ఉన్న మేదర కాలనీ నందు చేతివృత్తుల వారిని కలిసి వారు తయారు చేసిన వస్తువులను కొనుగోలు చేసి వారిని సత్కరించుకోవటం జరిగింది . రాబోవు రోజుల్లో ప్రజలు చైతన్యవంతంగా ఆలోచన శక్తి ఉందని దేశ ప్రజలందరూ నరేంద్ర మోదీ వైపే చూస్తున్నారని తెలంగాణా వ్యాప్తంగా బీజేపీ ని అందరిస్తున్నారని పెద్దలు పొంగులేటి సుధాకర్ రెడ్డి తెలిపారు . ఈసందర్బంగా రాష్ట్ర నాయకులు దేవకీ వాసుదేవరావు మాట్లాడుతూ ఈసారి ఖమ్మం ఖిల్లా పైన కాషాయ జెండా ఎగురవేసే విధంగా ప్రతీ ఒక్కరు కష్టపడాలని దిశా నిర్దేశం చేయటం జరిగింది . జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా నందు జరుగబోవు ప్రతీ జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎలక్షన్ నందు ప్రతీ చోట బీజేపీ తరపున పోటీ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం జిల్లా నాయకులు నున్న రవి కుమార్ , నల్లగట్టు ప్రవీణ్ , తుమ్మ శివ , జ్వాలా గౌడ్ , రంగా కిరణ్ , రవి రాథోడ్ , రామిశెట్టి నాగేశ్వరావు , ఏలూరి నాగేశ్వరావు , భూక్యా నాగేశ్వర్రావు , ఆర్ వి ఎస్ యాదవ్ , కుమిలి శ్రీనివాస్ , రుద్ర ప్రదీప్ , మండల నాయకులు ఊరుకొండ ఖాదర్ , కడదుల ప్రభాకర్ , బొడ్ల శ్రీను , బాలి బిందు , మేడ సంపత్ , మరిమెల్ల రామకృష్ణ , సుర్య ప్రకాష్ మరియు స్థానిక మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకలకు హాజరైన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి,అక్టోబర్ 26(నినాదం):** నగరంలోని బల్లేపల్లిలో మొగిలి పాపి రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు జొన్నలగడ్డ రవి కుమారుడు ప్రశాంత్ నిశ్చితార్థ వేడుకకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి హాజరై ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కాబోయే వధూవరులకు పట్టు వస్త్రాలు అందజేసి దీవించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, బెల్లం శ్రీనివాస్, టిపిసి సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, నాయకులు ఒంటికొమ్ము శ్రీనివాసరెడ్డి, మొగిలిచర్ల సైదులు, కాంపాటి రమేష్, ఎన్నిగండ్ల నాగేశ్వరరావు, బోసిరెడ్డి రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# నిత్యావసర సరుకులు పంపిణీ



**మధిర, అక్టోబర్ 26 (నినాదం):** వాసవి క్లబ్స్ వ్యవస్థాపకులు కేసి గుప్తా వర్ధంతి సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఏ జెండా మేరకు గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షులు మధిర వాస్తవ్యులు కోన శ్రీనివాసరావు రాణి గార్ల దంపతుల ఆధ్వర్యంలో మధిరకు చెందిన ని ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న టువంటి ఆదరణ ఫౌండేషన్ నందు ఆదివారం ఉదయం మానసిక వికలాంగులకు, ఆర్తులకు, అనాధలకు, వృద్ధులకు, మానసిక వికలాంగుల కు బియ్యం, పప్పులు, కూరగాయలు, పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కోలా శ్రీనివాసరావు మాట్లాడుతూ నలుగురికి సేవ చేయాలనే ఉద్దేశంతో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ స్థాపించినటువంటి కేసీ గుప్తా ఎంతోమందికి ఆదర్శనీయుడని, ఆయన స్థాపించిన క్లబ్బుల ద్వారా నేడు అనేక మంది చేసే సేవా కార్యక్రమాల ద్వారా లక్షల మంది సహాయం పొందుతున్నారని కొనియాడారు ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ ఇరుకుల్ల సురేష్, మరొక ఇంచార్జ్ కేతేపల్లి సతీష్, మధిర పౌర సమాచార సేవా కేంద్రం అధ్యక్షులు మహంకాళి వెంకట శ్రీనివాసరావు, దాచేపల్లి ముత్యాలు, దాచేపల్లి రాము, పల్లబోతు ప్రసాదరావు, నేరెళ్ల శ్రీనివాసరావు, సేవ ఫౌండేషన్ నిర్వాహకురాలు కృష్ణవేణి (నిసిహారిణి) పాల్గొన్నారు.

## పేదలకు దుస్తులు వితరణ





**మధిర, అక్టోబర్ 26 (నినాదం):** పరోపకారం మహా ధ్యేయం... మానవసేవయే మాధవ సేవ అంటూ పలువురు దయార్ద్ర హృదయులు, దాతలు ఆదివారం మధిర పట్టణం ఆజాద్ రోడ్డులో ప్రముఖ సామాజిక సేవకుడు లంకా కొండయ్య తన గృహంలో స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ ఉచిత పాత బట్టల పంపిణీ కేంద్రానికి పలువురు దాతలు దుస్తులను వితరణ చేసినారు. దుస్తులు వితరణ చేసిన వారిలో విశ్రాంత జీఎస్టీ ఉద్యోగి వేమూరి సునీల్ కుమార్, దెందుకూరు గ్రామ కాపురస్తులు రైతు గుర్రం గోపాలకృష్ణ, సుందరయ్య నగర్ నివాసి వేమిరెడ్డి జగదీశ్ రెడ్డి, కెమిస్ట్రీ లెక్చరర్ ఆనంద్, బుర్లే సదాశివమూర్తి, ఉపాధ్యాయులు కొమ్ము శ్రీనివాసరావు, మేడేపల్లి శ్రీనివాసరావు, మీడియా మిత్రులు రిపోర్టర్ నాగిరెడ్డి, రమేష్, ప్రముఖ ఆర్యవైశ్యులు మిత్రులు దొడ్డ శ్రీనివాసరావు, గుర్రం రాము, విశ్రాంత ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, మధిర ప్రాంత దాతలు సహృదయంతో కొండయ్య గృహం వద్దకు వచ్చి ఇవ్వటం జరిగింది. దాతలు ప్రతి ఒక్కరికి భగవంతుడు ఎల్లవేళలా ఆయురారోగ్యాలను ఇవ్వాలని సిరిసంపదల నివ్వాలని కోరుతూ ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కొండయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో లంకాసేవ ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

**భక్తితో పాటు సమాజ సేవపై దృష్టి సారించాలి**

**అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసిన తుమ్మల యుగంధర్**



**ఖమ్మం, అక్టోబర్ 26(నినాదం):** భక్తితోపాటు సమాజ సేవ చేయుటకు యువత ముందుండాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ అన్నారు. ఆదివారం ఖమ్మం నగర పరిధిలోని స్థానిక త్రీ టౌన్ లోని మిర్చి మార్కెట్ సమీపంలో లక్కీ స్వామి ఆధ్వర్యం లో జరిగే శ్రీ హరి హర సుతన్ నిత్యాన్నదాన సమితి కార్యక్రమంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యుగంధర్ మాట్లాడుతూ కార్తీక మాసం నెలలో అన్నదానం చేయటం అదృష్టమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు అయ్యప్ప స్వాముల కోసం ఏర్పాటు చేయుటకు ఆయా డివిజన్లో ఉన్న దాతలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, సాదు రమేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, అన్నదాన నిరాహకులు పాల్గొన్నారు.

## మహిళ మృతదేహానికి అన్నం సేవా అంత్యక్రియలు



**ఖమ్మం, అక్టోబర్ 26(నినాదం):** ఖమ్మం నగరంలోని ప్రకాష్ నగర్ దగ్గర జమున అనే 60 సంవత్సరాల వృద్ధురాలు దీర్ఘకాల వ్యాధితో ఇంటి వద్దనే మరణించినది నాలుగైదు సంవత్సరాల క్రితం భర్త కూడా మరణించాడు. ఈమెకి ఒక కూతురు కొడుకు ఉన్నారు కానీ ఇల్లు కూడా లేదు కూలి నాలి చేసుకొని జీవిస్తూ ఉండేవారు. సొంత ఇల్లు లేక కిరాయికున్న వారు ఇంటి వద్ద మృతదేహం వద్దనగా మరియు అంత్యక్రియలు చేసుకునే ఆర్థిక స్తోమత లేక తీవ్రమైన మనోవేదన తో ఏడుస్తున్నారు. అటువంటి తరుణంలో ఆ బజారు ప్రజలు అన్నం ఫౌండేషన్ కి అంత్యక్రియల నిమిత్తం సమాచారం ఇవ్వగా కూతురు బజారు ప్రజల సమక్షంలో మృతదేహాన్ని రాత్రిపూట తీసుకొచ్చి అన్నం ఫౌండేషన్ లో డెడ్ బాడీ ఫ్రెజర్ లో పెట్టి ఈ రోజున కుటుంబ సభ్యుల సమక్షంలో మృతదేహాన్ని బల్లేపల్లి వైకుంఠధామానికి తరలించి దహన సంస్కారం చేసిన అన్నం ఫౌండేషన్ ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు పాటు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు అన్నం ఫౌండేషన్ ని అభినందించారు.


# పవన్‌ను.. కలవాలనుంది, అపాయింట్మెంట్ ఇస్తారా : గ్రంధి శ్రీనివాస్



పశ్చిమగోదావరి, అక్టోబర్ 26(నినాదం) : భీమవరం వైసీపీ మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ హాట్ కామెంట్స్ చేశారు. భీమవరం నియోజకవర్గం రాష్ట్రవ్యాప్తంగా పేకాటలో చర్చనీయాంశం అయ్యిం దన్న గ్రంధి.. దీనిపై పవన్ కళ్యాణ్ స్పందించడం హర్షనీయమన్నారు. 'పవన్ కళ్యాణ్.. మిమ్మల్ని కలిసి అన్నీ చెప్పాలని ఉంది. నాకు అపాయింట్మెంట్ ఇస్తారో లేదో తెలియదు' అని గ్రంధి శ్రీనివాస్ ఇవాళ భీమవరంలో మీడియా ముఖంగా కోరారు. 2019 ఎన్నికల్లో గ్రంధి శ్రీనివాస్ వైసీపీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి జనసేనాని పవన్ కళ్యాణ్ పై విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇక, భీమవరంలో జరుగుతున్న పలు అంశాలపైనా గ్రంధి స్పందించారు. 14 నెలలుగా క్లబ్ నుంచి డబ్బు వసూలు చేస్తున్న వాళ్లు.. రెండు నెలలుగా ఆదాయం రాకపోవడంతో పోలీసు అధికారిని టార్గెట్ చేశారని చెప్పారు. సదరు పోలీస్ అధికారి మీద పవన్ కళ్యాణ్ కు ఫిర్యాదు చేయడం చాలా దారుణమని గ్రంధి వ్యాఖానించారు. పోలీసు అధికారి పేకాట ఎప్పుడు ఆపాడో.. అప్పుడు వాళ్లకు వ్యతిరేకం అయ్యాడని గ్రంధి చెప్పుకొచ్చారు. 'కొత్త ప్రభుత్వం వచ్చి 16 నెలలు అయ్యింది. పోలీసులు రెండు నెలలుగా పేకాట క్లబ్ లు ఆపేశారు. 14 నెలలుగా భీమవరం క్లబ్ లలో పేకాట జరిగింది. ప్రజాప్రతినిధి, అధికార కూటమికి చెందిన వ్యక్తి ప్రతి క్లబ్ నుంచి రూ.10 లక్షలు తీసుకుంటున్నాడని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఒక్కో బ్రాందీ షాపు నుంచి నెలకు రూ.4.5 లక్షలు తీసుకుంటున్నారని అనుకుంటున్నారు' అని గ్రంధి వెల్లడించారు. డీఎస్పీ జయసూర్య విషయంలో రఘురామకృష్ణరాజు చెప్పింది కరెక్ట్ అని గ్రంధి అన్నారు. అసలు దొంగ ఎవరనేది తెలుసుకోవడానికి పవన్ కళ్యాణ్ కు ఒక్క నిముషం కూడా పట్టదన్న గ్రంధి.. పేకాట విషయంలో చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకున్నందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాని తెలిపారు.

# మొంథా తుపాన్.. అధికార యంత్రాంగం అప్రమత్తం

### సీఎం చంద్రబాబు



అమరావతి, అక్టోబర్ 26(నినాదం) : మొంథా తుపాన్ ప్రభావం ఆంధ్రప్రదేశ్ పై ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలతోపాటు ఉన్నతాధికారులందరూ అన్ని శాఖల సమన్వయంతో పనిచేసేలా సన్నద్ధం చేశామని చెప్పారు. జిల్లాలకు అవసరమైన నిధులు అందుబాటులో ఉంచి.. ప్రత్యేక అధికారులను నియమించామని వివరించారు. విద్యుత్, తాగునీరు, రవాణా సేవలకు ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. అలాగే వర్షం తీవ్రత, తుపాన్ ప్రభావానికి సంబంధించిన సమాచారాన్ని నేరుగా ప్రజలకు పంపడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు.అధికార యంత్రాంగానికి, ప్రభుత్వానికి సహకరించాలని ఈ సందర్భంగా ప్రజలకు సీఎం చంద్రబాబు సూచించారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి.. అక్కడ అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించామన్నారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా సీఎం చంద్రబాబు మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం మరింత బలపడి మొంథా తుఫాన్‌గా మారే అవకాశం ఉందని అమరావతిలోని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ తుఫాన్ కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. ఈ తుఫాన్ ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని.. అలాగే బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది. తుపాన్ కారణంగా సహాయక చర్యలు చేపట్టేందుకు జిల్లాలకు ప్రత్యేక అధికారులను ఇప్పటికే ప్రభుత్వం నియమించింది. ఇక అక్టోబర్ 30వ తేదీ వరకు ప్రభుత్వ ఉద్యోగులు సెలవులను రద్దు చేసింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేశారు. తుపాన్ కారణంగా ఎవరికి ఎటువంటి సమస్య ఎదురైనా.. సహాయం కోసం కంట్రోల్ రూమ్‌లను సంప్రదించాలని ప్రజలకు ప్రభుత్వం సూచించింది. మూడు రోజుల వరకు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని తీర ప్రాంత ప్రజలను ఉన్నతాధికారులు విజ్ఞప్తి చేశారు.

**కార్తీక మాసం.. సముద్ర స్నానం..**

కార్తీక మాసం నేపథ్యంలో భక్తులు పెద్ద సంఖ్యలో సముద్ర స్నానాలు ఆచరిస్తారు. ఈ తుపాన్ ప్రభావం కారణంగా.. సముద్రంలో అలల తీవ్రత అధికంగా ఉంటుంది. దాంతో ప్రమాదం పొంచి ఉందని.. సముద్ర స్నానాలు చేయవద్దని ప్రజలకు ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

BRANCH SHIFTING

మా విలువైన కస్టమర్ల కోసం, మా
VETAPALEM
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
27.01.2026 నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;
Muthoot Finance Ltd
Ground Floor, D.No.10-103,
Beside Chenna Kesava Temple,
Vetapalem, Prakasam District,
Andhra Pradesh State, Pin - 523187.
Phone No - 08594247555,
09188903368, 08138911891.
Email id : mgvet2131@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise

# ఏపీకి పొంచి ఉన్న ముప్పు.. ఈ ప్రాంత ప్రజలు జాగ్రత్త..!



విశాఖపట్నం, అక్టోబర్ 26(నినాదం) : ఆగ్నేయ బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం ప్రభావం ఇంకా కొనసాగుతోంది. గడిచిన ఆరుగంటల్లో గంటకు 6 కిలోమీటర్లు వేగంతో ప్రయాణిస్తోంది. పోర్ట్ బ్లేయర్ పశ్చిమ దిశకు 620 కిలోమీటర్లు, చెన్నైకు తూర్పు ఆగ్నేయ దిశలో 780 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక విశాఖకు దక్షిణ ఆగ్నేయంగా 830 కిలోమీటర్ల దూరంలో ఉంది. కాకినాడకు ఆగ్నేయంగా 800 కిలోమీటర్ల దూరంలో వాయు గుండం కేంద్రీకృతమై ఉంది. కాగా, ఈ వాయుగుండం రాగల 24 గంటల్లో పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ తుపాన్‌గా బలపడే అవకాశం ఉంది. అనంతరం ఈ నెల 28వ తేదీ నాటికి తీవ్ర తుపాన్‌గా బలపడే అవకాశం ఉంది. ఈ నెల 28వ తేదీన సాయంత్రం లేదా రాత్రికి కళింగపట్నం – మచిలీపట్నం మధ్య కాకినాడకి సమీపంలో తీరం దాటే అవకాశం ఉంది. తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో గరిష్టంగా 110 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఆదివారం నాడు రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాల కురవనున్నాయి. ఈ నేపథ్యంలోనే కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాలకు యెల్లో అలర్ట్ జారీ చేశారు వాతావరణ శాఖ అధికారులు. ఇక సోమవారం నాడు కాకినాడ, కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి, విశాఖ, అనకాపల్లి, తూర్పుగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, నంద్యాల, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. అదే సమయంలో కర్నూలు, అనంతపురం, సత్యసాయి జిలాలకు యెల్లో అలర్ట్ జారీ చేశారు. సముద్ర తీరం వెంబడి ఆదివారం నాడు 35 నుంచి 55 కిలోమీటర్లు వేగంతో ఈదురు గాలులు వీస్తాయి. సోమవారం నాడు 45 నుంచి 55 కిలోమీటర్లు వేగంతో గాలి వీయనుంది. మంగళవారం నాడు 60 నుంచి 80 కిలోమీటర్లు వేగంతో ఈదురు గాలులు వీస్తాయి. తుపాను ప్రభావం నేపథ్యంలో రానున్న ఐదు రోజుల పాటు మత్స్యకారులు వేటకు వెళ్లవొద్దని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. రాష్ట్రంలోని అన్ని ఓడరేవుల్లో ఒకటో నెంబర్ ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు.

# శ్రీశైలం మల్లన్న భక్తులకు గుడ్ న్యూస్.. ఫ్రీగా లడ్డూ



నంద్యాల జిల్లా, అక్టోబర్ 26(నినాదం) : కార్తీక మాసం కావడంతో ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీశైలంకు భక్తుల తాకిడి పెరిగింది. మల్లన్నను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీశైలంకు వెళ్తున్నారు. ఇక భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసిన అధికారులు.. భక్తులకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేశారు. నవంబర్ 14న కోటి దీపోత్సవం నిర్వహణకు కూడా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదే సమయంలో మల్లన్న భక్తులకు ఆలయ పాలక మండలి ఓ గుడ్ న్యూస్ చెప్పింది. స్వామి వారి స్పర్శ దర్శన టికెట్ తీసుకున్న ప్రతి భక్తుడికి ఉచితంగా లడ్డు అందిస్తామని ఆలయ ఛైర్మన్ రమేశ్ నాయుడు తెలిపారు.

# పరకామణి వ్యవహారంలో నిందితులను వదిలిపెట్టం..

### భానుప్రకాష్ వార్నింగ్



హైదరాబాద్, అక్టోబర్ 26(నినాదం) : పరకామణి వ్యవహారంలో నిందితులను వదిలిపెట్టమని తిరుమల తిరుపతి పాలక మండలి సభ్యులు భానుప్రకాష్ రెడ్డి హెచ్చరించారు. జగన్ హయాంలో కొంతమంది రాజకీయ నేతల అండదండలు చూసుకొని వేంకటేశ్వరస్వామి సొమ్ములు కాజేశారని ఆరోపించారు. శ్రీవారికి భక్తులు కానుకగా ఇచ్చిన సొమ్మును కాజేసిన దొంగను పట్టుకోకుండా.. ఇంకొందరూ వ్యక్తులు కలిసి కాజేశారని మండిపడ్డారు. ఈ వ్యవహారంలో తనను, తన కుటుంబాన్ని టార్గెట్ చేశారని ఫైర్ అయ్యారు భానుప్రకాష్ రెడ్డి. పరకామణి వ్యవహారాన్ని ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో దొంగలను పట్టుకుంటామని హెచ్చరించారు. అయితే, పరకామణి వ్యవహారం గురించి మాట్లాడుతున్న సందర్భంలో ఆయన కన్నీరు పెట్టుకున్నారు. తాను టీటీడీలో రేపు ఉంటానో, ఉండనో తెలియదని చెప్పుకొచ్చారు. పరకామణి వ్యవహారంలో మీడియా సమావేశం పెట్టకుండా కొంతమంది తనపై విపరీతమైన ఒత్తిడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు భాను ప్రకాష్ రెడ్డి. హైదరాబాద్‌లోని తాజ్ డక్కెన్‌లో తాళ్లపాక రాఘవన్ అన్నమాచార్య 12వ తరం వంశీయులు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో భానుప్రకాష్ పాల్గొని ప్రసంగించారు. పరకామణి వ్యవహారం వెనుక ఎవరు ఉన్నారో బయటపడాలని కోరారు. ఈ కేసుపై పూర్తిగా విచారణ జరగాలని డిమాండ్ చేశారు. పరకామణి వ్యవహారంలో వాస్తవాలు భక్తులందరికీ తెలియాలని చెప్పుకొచ్చారు భాను ప్రకాష్ రెడ్డి. సోషల్ మీడియాలో తన కుటుంబాన్ని కొంతమంది టార్గెట్ చేశారని వాపోయారు. తాను టీటీడీ బోర్డు మెంబర్ అయినా.. పరకామణి వ్యవహారంలో ఇంప్లీడ్ అయ్యే అవకాశం లేదని అడ్వొకేట్ చెప్పారని పేర్కొన్నారు. తనకు బోర్డు మెంబర్ పదవి పోయినా ఫర్వాలేదని... తనకు వ్యక్తిగతంగా ఎవరిపైనా ద్వేషం లేదని స్పష్టం చేశారు. పరకామణి వ్యవహారంలో వాస్తవాలు బయటపడాలని తాను పోరాడుతున్నానని భానుప్రకాష్ రెడ్డి ఉద్ఘాటించారు.

# కర్నూలు బస్సు ప్రమాదం..

### బ్లూ మీడియాపై ప్రభుత్వం సీరియస్

అమరావతి, అక్టోబర్ 26(నినాదం) : కర్నూలు వేమూరి ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి కారకుడైన బైకర్ శివశంకర్ బెల్ట్ షాపులో మద్యం తాగాడంటూ వైసీపీకి అనుకూలమైన బ్లూ మీడియాతో సహా కొన్ని మీడియా, సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. బస్సు ప్రమాదంతో ఏపీ ప్రభుత్వంపై బురద జల్లడమే పనిగా పెట్టుకుంది వైసీపీ బ్లూ మీడియా. అయితే, ఈ దుష్ప్రచారం చేస్తున్న మీడియా సంస్థలపై చంద్రబాబు సర్కార్ సీరియస్ అయింది. అవాస్తవాలతో ప్రజల్లో అపోహలు సృష్టించేలా బ్లూ మీడియా అబద్ధపు కథనాలు ప్రచారం చేస్తోందని కూటమి ప్రభుత్వం ఫైర్ అయింది. పెద్ద టేకూరులోని లైసెన్స్ పొందిన రేణుక ఎల్లమ్మ వైన్స్ నుంచి లిక్కర్ కొనుగోలు చేసినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు గుర్తించారు. రెండుసార్లు లిక్కర్ కొన్నట్లు సీసీ ఫుటేజీలో రికార్డు అయిందని ఎక్సైజ్ శాఖ అధికారులు స్పష్టం చేశారు. రాత్రి ఏడు గంటలకోసారి... ఆ తర్వాత 8:25లకు మరోసారి మద్యం కొనుగోలు చేశారని ఎక్సైజ్ శాఖ అధికారులు క్లారిటీ ఇచ్చారు. అయితే, పెద్దటేకూరు, ఆ సమీపంలో మద్యం షాపులు మాత్రమే ఉన్నాయని.. బెల్ట్ షాపులు అసలు లేవని ఎక్సైజ్ శాఖ అధికారులు క్లారిటీ ఇచ్చారు. పెద్దటేకూరు, ఆ సమీపంలో ఉన్న మద్యం షాపులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే నిర్వహిస్తోన్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు స్పష్టం చేశారు. అబద్ధపు కథనాలు ప్రసారం చేసిన బ్లూ మీడియా, తదితర వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ శాఖ అధికారులు హెచ్చరించారు. కాగా, మద్యం మత్తులో బైకర్ శివశంకర్ డివైడర్‌ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఆ తర్వాత రోడ్డుపై పడిన బైక్‌ను వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ఢీకొట్టిందని చెప్పుకొచ్చారు.

# మొంథా తుఫాన్.. కంట్రోల్ రూమ్ నెంబర్లు ఇవే

విశాఖపట్నం, అక్టోబర్ 26(నినాదం) : కోస్తా జిల్లాలను మొంథా తుఫాన్ అతలాకుతలం చేయనుందని ఇప్పటికే రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఈ తుఫాన్ కారణంగా సముద్రం అల్లకల్లోలంగా మారనుందని.. మత్స్యకారులు చేపల వేటకు వెళ్ల వద్దని హెచ్చరించింది. అవసరం అయితేనే తప్ప బయటకు రావద్దని ప్రజలకు సూచించింది. అలాగే విపత్తుల నిర్వహణ సంస్థ స్టేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 112, 1070, 1800 425 0101 ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం.. గడిచిన 6 గంటల్లో గంటకు 5 కి. మీ వేగంతో కదులుతొందని తెలిపారు. మరో 12 గంటల్లో నైరుతి, పశ్చిమ – మధ్య బంగాళాఖాతంలో ఇది తుఫానుగా బలపడుతుందని చెప్పారు. మంగళవారం ఉదయానికి ఇది తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని వివరించారు. ప్రస్తుతానికి చెన్నైకి 770 కి. మీ, విశాఖపట్నానికి 820 కి. మీ, కాకినాడకి 810 కి. మీ దూరంలో కేంద్రీకృతమైందని పేర్కొన్నారు. రేపు అంటే సోమవారం కాకినాడ, కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, తూర్పు గోదావరి జిల్లాలతోపాటు ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, నంద్యాల, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వివరించారు. ఎల్లుండి నుంచి అంటే.. మంగళవారం శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. ఈ వర్ష ప్రభావంతో.. బలమైన ఈదురుగాలులు వీస్తాయని పేర్కొన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని.. ఇంట్లోనే సురక్షితంగా ఉండాలంటూ ప్రజలకు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు.

# మొంథా తుపాను నేపథ్యంలో స్కూల్స్ బంద్



విశాఖపట్నం, అనకాపల్లి, పశ్చిమగోదావరి, అక్టోబర్ 26(నినాదం) : మొంథా తుపాను నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో తుపాను ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో పాఠశాలల మూసివేయాలని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. సీఎం ఆదేశాలతో ఆయా జిల్లాల కలెక్టర్లు అలర్ట్ అయ్యారు. వెంటనే విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో పాఠశాలలను మూసివేయనున్నారు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో విశాఖపట్నం జిల్లాలో ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కాలేజీలకు, అంగన్‌వాడీలకు ఈ నెల 27, 28 తేదీల్లో సెలవులు ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

**అనకాపల్లి జిల్లాలో స్కూల్స్ బంద్...**

మొంథా తుపాను ప్రభావం దృష్ట్యా అనకాపల్లి జిల్లావ్యాప్తంగా విద్యాసంస్థలకు అక్టోబరు 27, 28, 29 మూడు రోజుల పాటు సెలవులు ప్రకటించారు. ఈ మేరకు అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఓ ప్రకటన విడుదల చేశారు. భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అన్ని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించి ఎవరైనా విద్యా సంస్థలను తెరిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ హెచ్చరించారు.

**తూర్పుగోదావరి జిల్లాలో విద్యాసంస్థలకు సెలవులు..**

తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తం అయ్యారు. ఈనెల 27, 28వ తేదీల్లో తూర్పుగోదావరి జిల్లాలో విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించారు. కలెక్టరేట్, రెవెన్యూశాఖ కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే, విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. మరో పది రోజుల్లో వరిపంట చేతికి వచ్చే సమయంలో తుపాను హెచ్చరికలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో ఈదురుగాలులకు వరిపంట నేలకొరుగుతోందని అన్నదాతలు వాపోతున్నారు. వరి దుబ్బులు నీటమునగటంతో పంట నష్టపోయామని రైతులు ఆవేదన చెందుతున్నారు.

**ప్రయాణాలు చేయొద్దు: కలెక్టర్ చదలవాడ నాగరాణి**

మరోవైపు.. పశ్చిమగోదావరి జిల్లాలోని తీరప్రాంతాల్లో మొంథా తుపాను ప్రభావం ఉంది. ఈ నేపథ్యంలో ప్రజలకు పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పలు సూచనలు చేశారు. ఈ మేరకు కలెక్టర్ చదలవాడ నాగరాణి ఓ ప్రకటన విడుదల చేశారు. తుపాను పరిస్థితుల దృష్ట్యా ఈనెల 26వ తేదీ నుంచి 29వ తేదీ వరకు అత్యవసరమైతే తప్పా ప్రయాణాలు చేయొద్దని సూచించారు. ముఖ్యంగా సముద్రతీర ప్రాంతాల్లో ప్రజలు తిరగవద్దని దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే బీచ్‌లు, పర్యాటక రీక్రియేషన్ సంబంధిత కార్యకలాపాలను నిలిపివేసినట్లు గుర్తుచేశారు. విద్యుత్ ఉద్యోగులు అంతా మార్గనిర్దేశం చేశారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యుత్ సమస్యలు తలెత్తితే వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆజ్ఞాపించారు. ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులంతా అందుబాటులో ఉండాలని సూచించారు. కిందపడిన కరెంట్ వైర్లు, స్తంభాలతో ప్రజలు జాగ్రత్త వహించాలని దిశానిర్దేశం చేశారు. రేపు(సోమవారం) నిర్వహించనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)ని రద్దు చేస్తున్నట్లు పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం అక్రమ ప్రాజెక్టులు నిర్మిస్తుంది

### ఏబీ వెంకటేశ్వరరావు



కడప, అక్టోబర్ 26(నినాదం) : తెలంగాణ ప్రభుత్వం అక్రమ ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రయత్నిస్తుందని మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ సర్కార్ తీసుకువచ్చిన జీవో–32పై ఏపీ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఆల్మట్టి డ్యాం ఎత్తుతో కృష్ణానది జలాల్లో 130 టీఎంసీలని ఏపీ నష్టపోతుందని వాపోయారు. నదీజలాల ట్రిబ్యునల్ చట్టానికి విరుద్ధంగా తెలంగాణ ప్రభుత్వం వ్యవహరిస్తుందని.. అయినా ఏపీ ప్రభుత్వం ఎందుకు సుప్రీంకోర్టుకు వెళ్లడం లేదని నిలదీశారు. తెలంగాణ అక్రమ ప్రాజెక్టుల నిర్మాణంతో రాయలసీమ ఎక్కువగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఏబీ వెంకటేశ్వరరావు.

**రాయలసీమకు నీటి వనరులు తక్కువ..**

రాయలసీమకు గ్రావిటీతో నీళ్లు వచ్చే ప్రాజెక్టులు ఉన్నాయని వివరించారు. కడపలో రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. భౌగోళిక పరిస్థితుల కారణంగా రాయలసీమకు నీటి వనరులు తక్కువ అని చెప్పుకొచ్చారు. రాయలసీమ సముద్ర మట్టానికి ఎత్తులో ఉండటంతో వర్షాలు తక్కువగా పడతాయని వివరించారు. కొన్ని పంటలకు అనువైన ప్రాంతమని..రాయలసీమకు దీర్ఘకాలికంగా నీటి సమస్యను పరిష్కరించేందుకు ఎవరో ఒకరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు ఏబీ వెంకటేశ్వరరావు.

**పార్టీలు రైతుల బాగోగుల కోసం కృషి చేయాలి..**

పార్టీలు ఓట్ల కోసం కాదని.. రైతుల బాగోగుల కోసం కృషి చేయాలని కోరారు. ప్రభుత్వాలు దయాదాక్షిణ్యాలతో కాదని.. బాధ్యతతో మెలగాలని సూచించారు. 35 ఏళ్ల క్రితం ట్రైనీ ఐపీఎస్‌గా తాను కడపలో పని చేశానని గుర్తుచేశారు.. నాటికి, నేటికి వ్యవసాయంలో పెద్దగా మార్పు లేదని చెప్పుకొచ్చారు. రాయలసీమకు నీళ్లు ఇవ్వగలిగితే మంచి పంటలు పండించే అవకాశం ఉందని ఉద్ఘాటించారు. రాయలసీమ కోసం శివరామకృష్ణ మంచి ప్రాజెక్టులు డిజైన్ చేశారని ప్రశంసించారు. గాలేరు – నగరి ప్రాజెక్టు రాయలసీమ రూపురేఖలు మార్చే ప్రాజెక్టు అని నొక్కిచెప్పారు. 2004లో రాయలసీమకు జలయజ్ఞం పేరుతో ప్రాజెక్టుల నిర్మాణంలో కదలిక తెచ్చారని గుర్తుచేశారు. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు వాటిని వదిలేశాయని ఏబీ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.

**బనకచర్ల ప్రాజెక్టుతో నష్టపోతాం: ఏబీ వెంకటేశ్వరరావు**

'బనకచర్ల, పోలవరం ప్రాజెక్టులని మనకు గుదిబండలా అంటగడుతున్నారు. బనకచర్ల ప్రాజెక్టుతో నష్టపోతామని తెలంగాణ కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారని.. అసలు బనకచర్లతో తెలంగాణ కంటే ఏపీకే ఎక్కువ నష్టం. కడప జిల్లా ప్రాజెక్టుల్లో నీరు ఉన్నా పంట కాల్వలు లేకపోవడంతో రైతులు నష్టపోతున్నారు. గాలేరు – నగరి ప్రాజెక్టుకు ఫారెస్ట్ అనుమతులతో ఆలస్యం అంటూ సాకులు చెబుతున్నారు. ఫారెస్ట్ అనుమతుల కోసం రూ.25 కోట్లు ఖర్చు చేయలేకపోతున్నారు. రాయలసీమలో ప్రాజెక్టుల కోసం ఎవరూ పోరాటం చేసినా నేను ముందుంటా. నీళ్లు రాని ప్రాజెక్టులకు ఎన్నిసార్లు శంకుస్థాపనలు చేస్తారు. ఎన్నిసార్లు జలహారతులు ఇస్తారు.. సిగ్గు అనిపించడం లేదా. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంత జిల్లాలో ప్రాజెక్టులను పూర్తి చేయకపోవడం వింతగా ఉంది' అని ఏబీ వెంకటేశ్వరరావు విమర్శలు చేశారు.

# శవాల మీద రాజకీయం చేస్తున్న వైసీపీ: ఎంపీ శబరి



అమరావతి, అక్టోబర్ 26(నినాదం) : కర్నూలు బస్ ప్రమాద ఘటనపై వైసీపీ అనుసరిస్తున్న వైఖరిపై నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి మండపడ్డారు. ఆదివారం అమరావతిలో ఎంపీ శబరి విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ ప్రమాద ఘటనపై అందరూ బాధలో ఉంటే.. వైసీపీ, సాక్షి మీడియా మాత్రం శవాల మీద రాజకీయం చేస్తుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. శవాల మీద వాలే రాబందుల మాదిరిగా వైసీపీ, సాక్షి మీడియా వ్యవహరిస్తోందని విమర్శించారు. సత్యమే జయతే అనే పేరు పెట్టుకుని అసత్య కథనాలు పుట్టిస్తున్నారని పేర్కొన్నారు. కల్తీ మద్యం తాగిన బైకర్ వల్లే బస్సు ప్రమాదం జరిగిందంటూ అసత్య కథనాలు పుట్టించారని సదరు మీడియా ఛానల్‌పై ఆమె నిప్పులు చెరిగారు. మహిళ అయిన వైఎస్ భారతీ నడుపుతున్న సాక్షి మీడియాలో అవాస్తవాలే వస్తున్నాయని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రాజకీయంగా లబ్ధి పొందాలనే దురుద్దేశ్యంతోనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని స్పష్టం చేశారు. గతంలో అలా చేయడం వల్లే వైసీపీకి 11 సీట్లు వచ్చాయని గుర్తు చేశారు. ఇంకా ఇలాగే అసత్య ప్రచారాలు కొనసాగిస్తే.. ఆ పార్టీకి ఒక్క సీటు కూడా రాదని ఎంపీ శబరి జోస్యం చెప్పారు. లైసెన్స్‌డ్ వైన్ షాప్ నుంచి బైకర్ మద్యం కొనుగోలు చేసినట్లు విచారణలో తేలిందని ఎంపీ వివరించారు. ఇంకా బస్సు ప్రమాద ఘటన బాధ నుంచి తేరుకోక ముందే శవ రాజకీయాలు చేయడం ఎందుకు..? అని వైసీపీతోపాటు ఆ పార్టీ అనుబంధ మీడియాను ఈ సందర్భంగా ఎంపీ బైరెడ్డి శబరి సూటిగా ప్రశ్నించారు. ఇలాంటి బాధాకర సంఘటనల నుంచి కూడా రాజకీయం చేసే స్థాయికి జగన్‌తోపాటు ఆయన కుటుంబం సైతం దిగజారిపోయిందన్నారు. విలువ ల్లేని రాజకీయం చేయడం సరికాదంటూ ఆ పార్టీ నేతలకు ఎంపీ బైరెడ్డి శబరి హితవు పలికారు.

# మొంథా తుపాన్.. జిల్లా అధికారులకు కీలక ఆదేశాలు : హోం మంత్రి



అమరావతి, అక్టోబర్ 26(నినాదం) : మొంథా తుపాన్ కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని.. ఈ నేపథ్యంలో ప్రత్యేక దృష్టి సారించాలని వివిధ జిల్లాల ఉన్నతాధికారులకు రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ఆదివారం అమరావతిలో అనకాపల్లి, కాకినాడ, కోనసీమ జిల్లా కలెక్టర్లు, స్పెషల్ ఆఫీసర్లు, ఎస్పీలతో హోం మంత్రి అనిత వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆమె కీలక సూచనలు చేశారు. 100 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలుల ప్రభావంతో చెట్లు, పోల్స్ పడి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడవచ్చునన్నారు. ఆ క్రమంలో పునరుద్ధరణకు ముందుగానే ట్రాన్స్‌ఫార్మర్స్, పోల్స్ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అలాగే జేసీబీలు, జనరేటర్స్ సైతం రెడీగా ఉంచాలన్నారు. అయితే వివిధ ప్రాంతాల్లోని భారీ హోర్డింగ్స్‌ను వెంటనే తొలగించాలని పేర్కొన్నారు. డెలివరీ తేదీ దగ్గరలో ఉన్న గర్భిణీల కుటుంబాలతో సైతం మాట్లాడుతూ ఉండాలని సూచించారు. వారికి మెడికల్ ఎమర్జెన్సీ కోసం అంబులెన్సులను సైతం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇక కాకినాడ జిల్లాలోని 6 మండలాలపై ఈ తుపాన్ ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందన్నారు. ఈ జిల్లాలో అత్యధిక రిలీఫ్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆదేశించారు. రోడ్డు బ్లాక్ అయితే డైవర్షన్స్‌కు ముందే మ్యాప్‌ను సిద్ధం చేసుకోవాలని సూచించారు. జిల్లా, మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్లు ప్రతి ఒక్కరికి చేరేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లోని వారికి పరిశుభ్రమైన ఆహారం అందించాలన్నారు. నిత్యవసర వస్తువులు, మెడిసిన్, శానిటేషన్ మెటీరియల్ తదితర వస్తువులు రిలీఫ్ కేంద్రాల్లో ఉండే వారికి అందుబాటులో ఉంచాలని చెప్పారు. అవసరం అయితే వారిని తరలింపునకు ట్రాక్టర్, జేసీబీ, బస్సు, ఇతర వాహనాలను సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు. సముద్ర తీర ప్రాంత గ్రామాల వారిని ముందుగానే ఒప్పించి రిలీఫ్ కేంద్రాలకు తరలించాలని అధికారులకు హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.

భారతమాత సేవలో జీవితం

# అర్పించిన సోదరి నివేదిత.!

సోదరి నివేదిత గారిని నిబద్ధత, విద్య, సేవల త్రివేణి సంగమంగా పిలవబడం జరుగుతుంది.సోదరి నివేదిత అసలు పేరు మార్గరెట్ ఎలిజబెత్ నోబుల్ గారు 1867 అక్టోబర్ 28న మేరి ఇసబెల్, శ్యాముల్ రిచ్మండ్ నోబుల్ తల్లిదండ్రులకు ఐర్లాండ్ లో జన్మించారు.విదేశంలో జన్మించిన భారతదేశం కోసం ప్రాణం అర్పించిన మహనీయురాలు.భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన సోదరి నివేదిత జీవితం సేవ, త్యాగం, విద్యా మార్గాలకు ముద్ర వేసింది. ఆమె చిన్నతనం నుంచే బోధనా, సేవా భావాలతో నిండి ఉండేవారు.1895లో లండన్లో స్వామి వివేకానంద ప్రసంగం విన్న తర్వాత ఆమె జీవితం మారిపోయింది. భారతదేశానికి వచ్చి దేశ సేవలో తన జీవితాన్ని అర్పించాలని నిర్ణయించుకుంది. వివేకానంద ఆమెకు నివేదిత అంటే (అర్పితమైనది) అనే పేరు పెట్టారు. నివేదిత అంటే భగవంతునికి సమర్పణ చేయబడినది అని అర్థం. అప్పటినుండి ఆమె గురువు స్వామి వివేకానంద గారు.స్త్రీ విద్య ప్రబోధకురాలు.మహిళలకు సరైన విద్యావకాశాలు కల్పించి విద్యావంతులను చేసినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అనుకున్న సోదరి నివేదిత మహిళా విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారు.సోదరి నివేదిత గారు ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ మతపరమైన అంశాలలో మునిగి పోవాలని అనుకుంది, కాని క్రైస్తవ మతంలో పరిచయం పెరుగుతున్న కొద్దీ విద్యా ఆమెలో అసహనం పెరిగింది. అంతలోనే అంశాలు మతపరంగా విరించడం సహించలేకపోయింది. మనుషులకు మతం అవసరమే అయిన క్రైస్తవ మతం తనకు అవసరము లేదు అనుకుంది. కొత్త మతం ఏదైనా కావాలి అనుకుంది, వ్యక్తి స్వాతంత్ర్యం హరించని, ఆలోచనలను అడ్డుపడని మతంకోసమని వెదకడం మొదలు పెట్టింది. ఆ సమయంలో నివేదితకు ఒకరు బుద్ధుని జీవితానికి సంబంధించిన పుస్తకం ఇచ్చారు.అది చదివిన మార్గరెట్ ఆసియా ఖండంలోని అన్ని దేశాలలోని మతాల గురించిన అవగాహన ఏర్పడింది.విద్య కోసం సోదరి నివేదిత స్థాపించిన పాఠశాల ఆ కాలంలో గొప్ప సంచలనమైంది. విద్యతో పాటు భారతీయ సంప్రదాయాలను, సంస్కృతిని నేర్పే విధంగా పాఠశాల కార్యక్రమాలు రూపొందించారు. విద్య ద్వారా మహిళలు సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆమె నమ్మకం.వివేకానందుడి బోధనలకు ప్రభావితమై హిందూ మతాన్ని స్వీకరించిన మొదటి విదేశీ మహిళగా ఆమె చరిత్రను సృష్టించారు.తోటి మనుషులను కరుణతో చూడటమే భగవంతునికి నిజమైన సేవ చేయడం అని చిన్నతనంలో తండ్రి చెప్పిన మాటలు ఆమెను ఎంతో ప్రభావితం చేశాయి. తండ్రి స్ఫూర్తిదాయకమైన మాటలతో ఒక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా చేరారు. దాదాపు పది సంవత్సరాలు ఇంగ్లాండులో ఆమె ఉపాధ్యాయురాలిగా పనిచేశారు. 1895 సంవత్సరంలో భారత మహిళా జీవితాన్ని స్వామి వివేకానంద అమెరికాలో సర్వమత సమావేశానికి హాజరై భారతదేశము వెలుతూ లండన్ లో ఆగి వివేకానందుని ఇచ్చిన ప్రసంగాలను ఆకర్షితురాలైభారతీయ స్త్రీ గొప్పతనం గురించి విన్న ఆమె వివేకానందను కలిసి 1898 జనవరి 28న భారతదేశానికి చేరింది. భారతదేశము చేరి రామకృష్ణ మిషన్లో చేరి సేవాకార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.వివేకానంద ప్రసంగం గురించి నివేదిత జీవితాన్ని మార్చాయి. వివేకానంద బోధనల గురించి, తనపై వాటి ప్రభావం గురించి తాను రాసిన "ద మాస్టర్ యాజ్ ఐ సా హిమ్" పుస్తకంలో వివరించారు. ఇతరులపై దయా గుణంతో మెలిగే ఆమె మంచి అభిరుచిగల కళాకారిణి. సంగీతంలోనూ, చిత్రకళలోనూ ఆమెకు ప్రవేశం ఉండేది.ఉపాధ్యాయురాలిగా పనిచేసిన అనుభవం ఉన్న నివేదిత భారతదేశంలోను విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేసింది. ముఖ్యంగా బాలికల విద్యకోసం ఆమె 1898 నవంబరులో కలకత్తా లోని బాగ్‌బజారులో పాఠశాలను ప్రారంభించింది. కనీస విద్యలేని బాలికలకు విద్యను అందించడం లక్ష్యంగా ఆమె పనిచేశారు. ప్రాథమికవిద్య అందించడానికి విశేష కృషి చేశారు. అన్నికులాల మహిళలకు చదువు తప్పనిసరిగా రావాలని ఆమె ఆకాంక్షించారు. ఆమె పాఠశాలల్లో విద్యతో పాటు భారతీయ సంస్కృతి, ఆచారాలను నేర్పించేవారు.విద్య ద్వారా మహిళ సమాజ మార్పుకు మార్గం అనే నమ్మకంతో ఆమె పనిచేశారు.బెంగాళీ మహిళలతో, మేధావులతో పరిచయాలను ఏర్పాటుచేసుకుని బాలికల విద్యకోసం ఎంతో శ్రమించారు, విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్, జగదీశ్ చంద్రబోస్ తదితర ప్రముఖులతో స్నేహసంబంధాలను కొనసాగించారు. 1899 సంవత్సరం మార్చిలో కలకత్తాలో ప్రజలకు ప్లేగు వ్యాధి సోకినప్పుడు తన శిష్యులతో కలిసి వైద్యసేవలు అందించారు. భారత మహిళల జీవన్మరణం గురించి. ఆరావ్యమానోరాల గురించి స్వూర్య్వాస్ట్, విశాల్ తో మొదలైన నగరంలో ఆమె ప్రసంగించారు. భారత స్వాతంత్ర్య పోరాటంలోనూ ఆమె చురుకైన పాత్రపోషించారు. భారతీయతను పూర్తిగా ఆకళింపు చేసుకున్న ఆమె మహిళావిద్య కోసం ఎంతగానో పాటుపడ్డారు.సోదరి నివేదిత దేశభక్తి భావనకు ప్రేరణ, కేవలం విద్యారంగానికే పరిమితం కాకుండా జాతీయ చైతన్యానికి కూడా బాటలు వేసారు. స్వాతంత్ర్య సమర యోధులు, సంస్కర్తలు, విద్యావేత్తలతో ఆమె అనేక సంబంధాలు కలిగి ఉండేవారు. భారత యువతలో దేశభక్తి ప్రేమ, త్యాగం, సేవా భావాలను రగిలించడంలో ఆమె కీలక పాత్ర పోషించారు.సాహిత్య రంగంలో సోదరి నివేదిత గారు పలు ప్రసిద్ధగ్రంథాలు, పుస్తకాలు రచించారు.ఈ రచనల ద్వారా ఆమె భారతీయ తత్త్వం, స్త్రీ శక్తి, సంస్కృతి, భక్తిభావాల ప్రాధాన్యాన్ని ఆమె ఆలోచనల స్ఫూర్తికి నిదర్శనం, భారతీయ తత్త్వశాస్త్రం, ఆమె రాసిన వ్యాసాలు, గ్రంథాలు ఈ రోజుకీ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందాయి.1906లో బెంగాలును వరదలు వచ్చినప్పుడు భారత ప్రజలకు ఆమె చేసిన సేవ, అందించిన మానసిక ధైర్యం ఎంతో విలువైన. విదేశీయురాలు అయినప్పటికీ భారతీయతను పుణికిపుచ్చుకుని స్వామి వివేకానందుని తో అనేక దేశాలు పర్యటించారు. ఈ విధంగా భారతదేశముతో ఆమె జీవితం దశాబ్దాలుగా గడిచింది. కాని ఎందుకో తాను అట్లీకాలు (బ్రతకననీ) భావన మొదలైనది ఆమెలో. ఆ రోజుల్లో వైద్యవిధానాలు, చికిత్సలు అంతగా అభివృద్ధి చెందని కారణముగా తన అనారోగ్యానికి కారణం తెలియ పరచలేదు. నాటివరకు మరో రెండేళ్లు మించి లేదేమో అనుకుంటూ 1908లో ఆమె ఒక స్నేహితురాలికి ఉత్తరం రాసింది. ఆ స్నేహితురాలైతే ఉత్తరం రాసిందో ఆమె మరణానికి దగ్గరగా ఉందని, తనను చూడాలనుకుంటుందని తెలిసి ఆరోగ్యము అంత బాగులేదని తెలిసికూడా బోస్ వెళ్లింది. దురదృష్టవశాత్తు ఆ స్నేహితురాలి కూతురు నివేదిత మీద ఫిర్యాదు చేసింది. ఆమె కల్గిన మత్యుల్లో అనేసి భారతీయేతరము తీసుకువెళ్లుందని ఫిర్యాదు చేసింది, అలాంటి అవమానము తనకు జరుగుతుందని భావించని నివేదిత స్నేహితురాలి మరణం తర్వాత 1911న తిరిగి భారతదేశము వచ్చింది. జీవితములో నిరాశచెందిన ఆమె మనస్ఫూర్తిగా కోరుకున్న శాంతి దేశమైన భారత దేశంలోనే మరణించింది.

-సొప్పరి నరేందర్
హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం
ఫోన్: 9553958648

# నెంబర్ ప్లేట్ ఒక్కటే... వాహనాలు మూడు

**ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి**
**ప్రభుత్వ నిబంధనలు బేఖాతారు**
**ప్రమాదం జరిగితే పరిస్థితి ఏంటి ?**
**పలు మార్లు చెప్పిన పట్టించుకోని రవాణా శాఖ అధికారులు**

**నాగర్ కర్నూల్ ప్రతినిధి అక్టోబర్ 26 (నినాదం)** ఒకే రిజిస్ట్రేషన్ నెంబర్ తో మూడు టూరిస్ట్ సర్వీసులు రోడ్లపై తిరుగుతున్న సంఘటన నాగర్ కర్నూల్ పట్టణంలో సంచలనంగా మారింది.నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రానికి చెందిన ఓ టూరిస్ట్ సర్వీసుల యజమాని రిజిస్ట్రేషన్ అయిన ఒకే నెంబర్ ప్లేటును మూడు వాహనాలకు మారుస్తూ ప్రభుత్వాని బంధనల ప్రకారం బిగించవలసిన నెంబర్ ప్లేట్లను బిగించకుండా ప్రక్కన రాయవలసిన నెంబర్ ప్లేటును రాయకుండా తనకు ఇష్టం వచ్చినట్టుగా వ్యవహరిస్తూ రెండు టూరిస్ట్ సర్వీస్ వాహనాలతో మొదలైన ప్రస్థానం 13 టూరిస్ట్ సర్వీస్ వాహనాలు కొనుగోలు చేసే వరకు ఈయన దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుందని పట్టణవాసులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వానికి కట్టవలసిన భీమ, రిజిస్ట్రేషన్ వేర్వేరు పన్నులు కట్టకపోవడంతో ప్రభుత్వ ఆదాయానికి పన్ను రూపంలో భారీ నష్టం వాటిల్లడంతో పాటు భద్రతా లోపం కూడా ఉంటుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం టూరిస్ట్ సర్వీసులు నడిపించాల్సిన టూరిస్ట్ సర్వీస్ యజమానులే ప్రభుత్వ నిబంధనలు బేఖాతారు చేస్తూ వారికి తోచినట్టుగా ఇష్టానుసారంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని పలువురు పట్టణవాసులు ప్రశ్నిస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే ప్రమాదంలో ప్రాణ నష్టం అంగవైకల్యం సంభవించిన ఆ కుటుంబాల పరిస్థితి ఏమిటని ఈ మధ్య తరచూ జరుగుతున్న ప్రమాదాలు ఇందుకు అద్దం పడుతున్నాయని అంటున్నారు గత ఆరు మాసాలుగా సాక్షాలతో సహా నాగర్ కర్నూల్ జిల్లా రవాణాశాఖ అధికారికి పంపించిన నిబంధనలు పాటించని వాహన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కాలయాపన చేస్తూ ఆరు మాసాలు గడుస్తున్న నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రవాణా శాఖ అధికారిపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పాలకులు ఫేక్ నెంబర్ ప్లేట్లు బిగించి ప్రభుత్వ ఆదాయానికి






భారీ గండి కొడుతున్న ప్రజల ప్రాణాలతో చెలగట మాడుతున్న టూరిస్టు సర్వీసుల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు పట్టణ వాసులు కోరుతున్నారు.



నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రానికి చెందిన ఓ టూరిస్ట్ సర్వీస్ యజమాని ఒకే నెంబర్ ప్లేట్ ను వివిధ టూరిస్ట్ సర్వీస్ వాహనాలకు బిగించి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నాడని ఏదైనా ప్రమాదం జరిగితే ఆ కుటుంబాలకు భీమా డబ్బులు ఎలా వస్తాయి వారికి దిక్కె ఎవరు అంటూ పలుమార్లు గత ఆరు మాసాలుగా నాగర్ కర్నూల్ జిల్లా రవాణా అధికారికి సాక్షాలతో సహా పంపించిన అప్పుడు ఇప్పుడు చర్యలు తీసుకుంటామని నేటికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. ఇప్పటికైనా రవాణా శాఖ అధికారి స్పం దించి తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల దృశ్య టూరిస్టు సర్వీసుల ఫిట్నెస్ ధ్రువపత్రాల పరిశీలన చేయాలి.

**-శ్రీనివాసులు డ్రైవర్ నాగర్ కర్నూల్**



నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలో టూరిస్ట్ సర్వీస్ వాహనాల యజమాని ఒకే నెంబర్ తో మూడు టూరిస్ట్ సర్వీస్ వాహనాలు నడుపుతున్నారని ఓ వ్యక్తి ద్వారా ఫిర్యాదు అందింది. దినిపై ఎన్ఫోర్స్మెంట్లో చెక్ చేశాము మా ఇన్స్పెక్టర్లతో స్పెషల్ డ్రైవ్ చేపట్టాము మా దృష్టికి రాలేదు కచ్చితంగా అలాంటి వాహనాలు ఏమైనా ఉంటే వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

**-నాగర్ కర్నూల్ జిల్లా డిటిఓ బాలు నాయక్**

# భారత పదాతి దళం - దేశానికి కవచం

భారత పదాతి దళం భారత సైన్యంలో అతిపెద్ద భాగం. దేశ రక్షణలో కీలక పాత్ర పోషిస్తుంది. పదాతి దళ దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 27న జరుపుకుంటారు. 1947లో కశ్మీర్‌ను పాకిస్తాన్ ఆక్రమించకుండా కాపాడిన రోజును గుర్తు చేసుకుంటారు. 1947లో పాకిస్తాన్ కశ్మీర్‌ను ఆక్రమించడానికి ప్రయత్నించింది. భారత సైన్యం దాడిని విఫలం చేసింది. భారత సైన్యం లో అతిపెద్ద పోరాట విభాగమైన పదాతిదళం దేశానికి అందించిన సేవలు గుర్తించడానికి ప్రతి సంవత్సరం అక్టోబరు 27న పదాతి దళ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోంది. భారత సైన్యంలో అతిపెద్ద దళం పదాతి దళం. భూమిపై యుద్ధాలు చేయడం వీరి ప్రధాన బాధ్యత. వీరు దేశ రక్షణలో కీలక పాత్ర పోషిస్తారు. పదాతిదళ దినోత్సవం ముఖ్య ఉద్దేశం దేశానికి సేవ చేస్తూ తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరులను గౌరవించి, హృదయపూర్వక నివాళి అర్పించడం. అంతేకాదు, భారత సైనికులు చేసిన త్యాగాలు, సేవల గురించి దేశ ప్రజలకు అవగాహన కల్పించడం. భారత్ పాక్ ల మధ్య జరిగిన నాలుగు యుద్ధాలలో ఇది మొదటిది కశ్మీర్ యుద్ధం. స్వాతంత్ర్యం పొందిన రెండు దేశాల మధ్య జరిగిన యుద్ధ పరిణామాలు నేటికీ ఇరు దేశాల భౌగోళిక, రాజకీయాలను ప్రభావితం చేస్తూనే ఉన్నాయి. కశ్మీర్ విలీనం విషయంలో అప్పటి రాజు హరిసింగ్ తీసుకున్న నిర్ణయం పాక్‌కు షాకిచ్చింది. దీంతో కశ్మీర్‌ను ఆక్రమించుకోడానికి ప్రయత్నిస్తున్న పాక్‌కు.. భారత్ సైన్యం తగిన గుణపాఠం చెప్పిన తరిమి కొట్టింది.భారత సైన్యంలో అతిపెద్ద పోరాట విభాగమైన పదాతిదళం దేశానికి అందజేస్తోన్న సేవలకు గుర్తుగా ఏటా అక్టోబరు 27న పదాతి దళ దినోత్సవాన్ని నిర్వహించుకుంటాం. అక్టోబర్ 27 భారత సైన్యానికి చాలా ముఖ్యమైన రోజు.



1947లో ఇదే రోజున భారత సైనికులు.. పాకిస్తాన్ మద్దతుతో జమ్మూ కశ్మీర్‌ను ఆక్రమించేందుకు వచ్చిన మూకలను పొలిమేరల నుంచి తిప్పికొట్టి తోకముడిచేలా చేశారు. దేశ విభజన తర్వాత కశ్మీర్ సంస్థానం ఎటు వెళ్ళాలో తేల్చుకోలేని పరిస్థితిలో మిగిలింది. కశ్మీర్ తన స్వతంత్ర ప్రతిపత్తిని నిలబెట్టుకోవాలని బలంగా కోరుకున్నప్పటికీ.. నాటి రాజకీయ పరిణామాలు ఎటో ఒకవైపు విలీనం కావాల్సిన పరిస్థితిని కల్పించాయి. 1947 ఆగస్టులో విభజన కారణంగా సాగిన హింస నుంచి కశ్మీర్ కూడా తప్పించుకోలేక పోయింది. పాకిస్తాన్ గిరిజనులు కశ్మీర్‌లోని మొహురా విద్యుత్ కేంద్రంపై దాడి చేయగా, హరిసింగ్ భారత ప్రభుత్వం సాయం కోరారు. వెంటనే స్పందించిన భారత ప్రభుత్వం రాజుకు అండగా సైన్యాన్ని పంపింది. పాకిస్తాన్ గిరిజనులుగా చెప్పుకునే కబాలీలను భారత సైన్యం తరిమికొట్టింది. ఆ తర్వాత కశ్మీర్‌ను భారత్‌లో కలుపుతున్నట్లు ఒప్పందంపై అక్టోబరు 26న మహారాజు హరిసింగ్ సంతకం చేశారు.భారత ప్రధాని నెహ్రూ ఆదేశాలతో సిక్ రెజ్మెంట్ మొదటి బెటాలియన్.. అక్టోబరు 27న శ్రీనగర్ చేరుకుని పాక్ చొరబాటు దారులను తరిమి తరిమి కొట్టింది. పాక్ రేంజర్ల నుంచి కశ్మీర్‌ను కాపాడిన భారత సైన్యం.. ఈ క్రమంలో అనేక మంది సైనికులను కోల్పోయింది. పాకిస్తాన్ ఆక్రమణ దారులను అరికట్టడంలో లెఫ్టినెంట్ కల్నల్ దివాన్ రంజిత్ రాయ్ ముఖ్యమైన పాత్ర పోషించారు. కానీ దురదృష్టవశాత్తు బారాముల్లా ప్రాంతంలో ప్రాణాలు కోల్పోయాడు. ఆయన ధైర్యసాహసాలు, దేశం పట్ల ప్రేమకు గుర్తుగా మరణానంతరం మహావీర చక్ర అవార్డు వరించింది..

**పదాతి దళం యొక్క ముఖ్య విధులు:**
దేశ సరిహద్దుల రక్షణ: చైనా, పాకిస్తాన్ వంటి దేశాలతో ఉన్న సరిహద్దులను కాపాడటం,
ఆపరేషన్లు: ఉగ్రవాద నిరోధక ఆపరేషన్లు, శాంతి స్థాపన ఆపరేషన్లు మొదలైనవి.
దేశాంతర సహాయక చర్యలు: ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు సహాయక చర్యలు చేపట్టడం.
ప్రత్యేక దళాలు: పారా కమాండోలు, మౌంటెన్ స్ట్రైకర్స్ వంటి ప్రత్యేక దళాలు కూడా పదాతి దళంలోనే ఉంటాయి.
పదాతి దళం యొక్క ప్రత్యేకతలు:
**విస్తృత శిక్షణ:** పదాతి సైనికులు అన్ని రకాల పరిస్థితులలో యుద్ధం చేయడానికి శిక్షణ పొందు తారు.
ఆధునిక ఆయుధాలు: వీరికి తుపాకులు, గ్రెనేడ్ లాంచర్లు, రాకెట్ లాంచర్లు వంటి ఆధునిక ఆయుధాలు అందుబాటులో ఉంటాయి.
ధైర్యం మరియు నిబద్ధత: దేశం కోసం ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉండే ధైర్యం మరియు నిబద్ధత వీరి ప్రత్యేకత.
**నిర్ధారణ:** భారత పదాతి దళం దేశం యొక్క గర్వం. వీరు తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశాన్ని కాపాడుతు న్నారు. వారికి మనం ఎల్లప్పుడూ కృతజ్ఞతలు తెలియజేయాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

**-రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్**
**9440595494**

# అణచివేతకు వ్యతిరేకంగా అగ్నిజ్వాలగా మారిన కొమురం భీం

అక్టోబర్ 27... కొమురం భీం వర్ధంతి
తెలంగాణ భూమి విప్లవ చరిత్రలో అమరమైన పుటగా నిలిచిపోయిన పేరు కొమురం భీం. నిజాం పాలనలో గిరిజనులపై జరిగిన దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా ఆయన చేసిన సాయుధ పోరాటం తెలంగాణ విముక్తి చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. గిరిజనుల హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం, స్వతంత్ర జీవనం కోసం ప్రాణాలు అర్పించిన ఈ మహనీయుడు కేవలం ఒక వ్యక్తి కాదుఆయన ఒక ఆలోచన, ఒక విప్లవం, ఒక చరిత్ర. తెలంగాణ అరణ్యాల నుండి ఉద్భవించిన ఈ అగ్ని జ్వాలా వీరుడు దోపిడీ పాలకుల దమనానికి ఎదురు నిలిచి, గిరిజనుల జీవితాల్లో చైతన్యం నింపిన మహా యోధుడు. 1901 అక్టోబర్ 22న ఆదిలాబాద్ జిల్లా (ప్రస్తుత కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా)లోని సంకేపల్లి గ్రామంలో గోండు తెగకు చెందిన కొమురం చిన్ను, సోంబాయి దంపతులకు జన్మించాడు భీం. చిన్ననాటి నుంచే ఆయన ప్రకృతితో మమేకమై, అడవుల్లో వేటాడుతూ, వాగులలో ఈదుతూ, చెట్ల నీడలో జీవిస్తూ పెరిగాడు. పాఠశాల విద్యకు దూరమైనా, జీవిత పాఠాలను ప్రకృతి నుంచి నేర్చుకున్నాడు. ఆయనకు అక్షర జ్ఞానం లేకపోయినా, అన్యాయం గుర్తించగల వివేకం, సమానత్వం కోసం తపన, స్వేచ్ఛా స్ఫూర్తి సహజసిద్ధంగా లభించాయి.ఆ కాలంలో తెలంగాణ నిజాం పాలన కింద గిరిజనుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉండేది. అడవులే వారి జీవనాధారం, భూములే వారి ఆశ్రయం అయినా, ఆ భూములపై హక్కు వారికే లేకుండా పోయింది. పటేలు, దేస్‌ముఖ్‌లు, దొరలు పేరుతో ఉన్న భూస్వాములు గిరిజనులపై అత్యాచార పాలన సాగించారు. అడవిలో వేటాడినా పన్ను, చెట్లు నరికి వాడినా జరిమానా, పొలం పండించినా కాజేయడం వంటి దమనకాండ కొనసాగింది. నిజాం ప్రభుత్వ అధికారులు, అటవీశాఖ సిబ్బంది గిరిజనులను అణచి వేయడం సాధారణమై పోయింది. భీం తండ్రి చుక్కు ఒకసారి అటవీ అధికారుల అన్యాయానికి ప్రతిఘటించడంతో దారుణంగా హతమయ్యాడు. ఆ సంఘటన బాల భీం మనసులో అణచివేతకు వ్యతిరేకంగా అగ్నికణాన్ని



నింపింది.తండ్రి మరణం తర్వాత కుటుంబం సర్దాపూర్ ప్రాంతానికి వలస వెళ్ళింది. అక్కడ భీం శ్రమజీవిగా పని చేస్తూ సామాజిక అన్యాయాల్ని దగ్గరగా చూశాడు. ఇతర గిరిజన తెగలతో పరిచయం పెంచుకుని వారి బాధలు తెలుసుకున్నాడు. కొద్ది కాలం ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర సరిహద్దులలోని చండా ప్రాంతంలో కూలీగా పనిచేసినప్పుడు, భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజు వంటి విప్లవ వీరుల త్యాగాల కథలు విని ఆయన మనసు మిన్నంటింది. 'మన జాతి స్వతంత్రంగా జీవించాలంటే పోరాటమే మార్గం' అని నిశ్చయించాడు. ఆ నిశ్చయమే తరువాత గిరిజన చరిత్రలో నూతన దశకు నాంది పలికింది.భీం తన జాతి ప్రజల్ని చైతన్య పరచడం ప్రారంభించాడు. అడవుల్లో గిరిజన గ్రామాలను తిరుగుతూ "మన భూమి మనదే, మన అడవి మనదే, మన నీరు మనదే" అని నినదించాడు. ఈ నినాదం తరువాత "జల, జంగల్, జమీన్" అనే మహోన్నత సూత్రంగా పరిణమించింది. ఇది కేవలం మూడు పదాల నినాదం కాదు ౹ గిరిజనుల జీవన సారాంశం. నీరు, అడవి, భూమి ౹ ఈ మూడు లేకుంటే వారి జీవితం అసంభవం. ఈ వనరులపైనే వారికి హక్కు ఉండాలని ఆయన బలంగా ప్రతిపాదించాడు. ఈ భావజాలం నేటికీ భారత గిరిజన ఉద్యమాలకు మూల స్తంభంగా నిలిచింది.భీం అణచివేతకు ప్రతిస్పందనగా గెరిల్లా విధానంలో పోరాటాన్ని రూపుదిద్దాడు. చిన్న చిన్న దళాలను ఏర్పరచి అడవుల్లో శిక్షణ ఇచ్చి ఆయుధ దళాలుగా తయారు చేశాడు. ఈ దళాలు నిజాం సైన్యంపై ఆకస్మిక దాడులు చేసి, పటేలు%-%దేస్‌ముఖ్‌లను భయభ్రాంతులకు గురి చేశాయి. భీం లక్ష్యం కేవలం ప్రతీకారం కాదు ౹ స్వయం పాలన. గిరిజనులు తమ గ్రామాలను తామే పాలించాలి, చట్టాలు తామే రూపొందించాలి, ఇతరుల అధికారం అంగీకరించరాదని ఆయన నినదించాడు. ఆయన 12 గ్రామాలను స్వయం పాలనకు చేర్చి స్థానిక ప్రజల చేత న్యాయ వ్యవస్థను నడిపించాడు. ఈ చర్య నిజాం ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారింది.1940లో నిజాం ప్రభుత్వం ఆయన ఉద్యమాన్ని అణచివేయాలని తాలూకాదార్ అబ్దుల్ సత్తార్ నాయకత్వంలో సైన్యాన్ని పంపింది. అక్టోబర్ 27న జోడెఘాట్ అరణ్యంలో భీం దళాలు మరియు నిజాం సైన్యం మధ్య భీకర యుద్ధం జరిగింది. గంటల కొద్దీ సాగిన ఆ ఘర్షణలో గిరిజనులు ధైర్యంగా ఎదుర్కొన్నారు. చివరికి భీం స్థానం ద్రోహం వల్ల బహిర్గతమైంది. సైన్యం చుట్టుముట్టి కాల్పులు జరపగా భీం వీరమరణం పొందాడు. ఆయన వయస్సు కేవలం ముప్పై తొమ్మిది సంవత్సరాలు. కానీ ఆ రోజు ఆయన రక్తం జోడెఘాట్ నేలలో కలిసిన క్షణం నుండి తెలంగాణ గిరిజన చైతన్యం నిత్య జ్వాలగా వెలిగింది.భీం మరణం తర్వాత గోండు తెగ ప్రజలు ఆయనను దేవుడిగా ఆరాధించడం ప్రారంభించారు. ఆయనను "భీమల్ పెన్"గా పూజిస్తూ ప్రతి ఏడాది ఆయన జయంతిని ఘనంగా జరుపుకుంటారు. తెలంగాణ ప్రభుత్వం ఆయన జ్ఞాపకార్థం ఆయన పేరుతో "కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా" ఏర్పరచి, జోడెఘాట్‌లో స్మారక స్థూపం, మ్యూజియం నిర్మించింది. హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహం తెలంగాణ గౌరవ చిహ్నంగా నిలిచింది. పాఠ్యపుస్తకాల్లో ఆయన కథ చేర్చబడడం, గిరిజన చైతన్య స్ఫూర్తిగా బోధించబడడం ఆయన వారసత్వానికి నిదర్శనం. కొమురం భీం తత్త్వం సామాజిక సమానత్వం, స్వాతంత్ర్యం, పర్యావరణ పరిరక్షణ అనే మూడు ఆధారాలపై నిలిచింది. ఆయన పోరాటం కేవలం దోపిడీ పాలనకు వ్యతిరేకం మాత్రమే కాదు, అది ప్రకృతి హక్కుల పరిరక్షణ యుద్ధం కూడా. నేటి ఆధునిక చట్టాలు ౹ భూ హక్కుల చట్టం, ఫారెస్ట్ రైట్స్ యాక్ట్, పర్యావరణ సంరక్షణ చట్టాలు ౹ ఈ ఆలోచనల నుంచే ఉద్భవించినవని చెప్పవచ్చు. ఆయన ఆలోచనలు తెలంగాణ ఉద్యమానికీ, రైతాంగ పోరాటాలకీ పునాది అయ్యాయి.సమాజంలోని ప్రతి అణగారిన వర్గానికీ భీం జీవితం ఒక పాఠం. స్వతంత్రం కోసం, గౌరవం కోసం ఎన్ని కష్టాలు వచ్చినా వెనుకడుగు వేయకూడదని ఆయన చూపించారు. ఆయన త్యాగం మనకు గుర్తుచేస్తుంది ౹ హక్కుల కోసం పోరాటం అనేది నేరం కాదుబీ అది మనిషి జీవితానికి అర్థం ఇచ్చే ధర్మయుద్ధం. కొమురం భీం శరీరం నిజాం సైన్య బుల్లెట్లతో మట్టిలో కలిసినా, ఆయన ఆత్మ తెలంగాణ పర్వతాల్లో, గిరిజన గుండెల్లో, జల జంగల్ జమీన్ అనే ప్రతిధ్వనిలో చిరస్థాయిగా మారిపోయింది.కొమురం భీం కథ కేవలం గతం కాదు ౹ అది నేటి పాఠం, రేపటి ప్రేరణ. అణచివేతను ఎదుర్కొని అజేయంగా నిలబడిన గిరిజన గర్వగాథ ఆయన పేరు. తెలంగాణ నేల ఆయన నినాదాన్ని నిత్యం ప్రతిధ్వనిస్తుంది ౹ "జల, జంగల్, జమీన్ మనదే... జీవనం మనదే... స్వేచ్ఛ మనదే...".

**-రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్,**
**కాలమిస్ట్...9440595494**

## జగమెరిగిన దౌత్యవేత్త కె. ఆర్.నారాయణన్

అక్టోబర్ 27... దివంగత రాష్ట్రపతి జయంతి
పాత్రికేయునిగా, అధ్యాపకునిగా, ఉద్యోగిగా, విదేశాల్లో భారత విదేశాంగ శాఖ ప్రతినిధిగా, భారత రాయబారిగా, అత్యుత్తమ దౌత్యవేత్తగా, విదేశాంగశాఖ సెక్రటరీగా, వైస్ ఛాన్సలర్ గా, మూడుసార్లు ఎంపీగా, కేంద్ర మంత్రిగా, ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా, కే. అర్. నారాయణ్ అందించిన బహుముఖ సేవలు చిరస్మరణీయాలు. కొచెరిల్ రామన్ నారాయణన్ (కె.ఆర్.నారాయణన్) (1920 అక్టోబర్ 27 - 2005 నవంబరు 9) పెరుమథనం, ఉఝవూర్ గ్రామంలో పేద దళిత కుటుంబంలో కొచెరిల్ రామన్ వైద్యర్, పున్నత్తురవీట్టిల్ పాపియమ్మ దంపతులకు జన్మించారు. నారాయణన్ వాస్తవానికి 4 ఫిబ్రవరి 1921 న జన్మించినట్లు చెపుతారు. అయితే ఆయన మేనమామ, పాఠశాలలో యాదృచ్ఛికంగా 27 అక్టోబర్ 1920ను నమోదు చేయించినట్లు చెపుతారు. అదే తేదీని నారాయణన్ తన పుట్టిన తేదీగా ఎంచుకుని, అధికారికంగా ఉండటానికి అనుమతించారు. అలా అధికారిక రికార్డుల ప్రకారం, తేదీ 27 అక్టోబర్ 1920 జన్మదినం అయింది. ఆయన భారతదేశ 10వ రాష్ట్రపతి. నారాయణన్ సెయింట్ జాన్స్ హైస్కూలు కూతట్టుకుళంలో అనంతరం సెయింట్ మేరీ హైస్కూలు, కురవిలంగడ్ లో చదివి మెట్రిక్యులేషన్ (1936%-%37) పూర్తి చేసారు. ఇంటర్మీడియట్ విద్యను కొట్టయంలోని సి.ఎం.ఎస్ కళాశాలలో (1938-40) పూర్తి చేసారు. నారాయణన్ బి.ఎ (ఆనర్స్), ఆంగ్ల సాహిత్యంలో ఎం.ఎ డిగ్రీలను ట్రావెన్స్‌కోర్ విశ్వ విద్యాలయం (ప్రస్తుతం కేరళ విశ్వ విద్యాలయం) నుండి పూర్తిచేసారు. విశ్వ విద్యాలయంలో ప్రథమ శ్రేణిలో (ట్రావెన్స్‌కోర్ లో డిగ్రీలో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణుడైన మొదటి దళిత విద్యార్థి) ఉత్తీర్ణుడయ్యారు. ఆయన కుటుంబం తీవ్రమైన యిబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఢిల్లీ వెళ్ళి ది హిందూ, ది టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రికలలో పాత్రికేయుడిగా (1944-45) పని చేసారు. ఎం.మున్షీ ప్రచురిస్తున్న సోషల్ వెల్ఫేర్ వారపత్రికకు లండన్ విలేకరిగా వ్యవహరించారు. పాత్రికేయులుగా కొంతకాలం పనిచేసిన తర్వాత, ఉపకార వేతనం సహాయంతో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో రాజకీయ శాస్త్రాన్ని అధ్యయనం చేసారు. నెహ్రూ ప్రభుత్వంలో భారత విదేశాంగ శాఖలో ఉద్యోగిగా నారాయణన్ తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. నారాయణన్ ప్రతిభను గుర్తించిన జవహర్ లాల్ నెహ్రూ ఆయనను రంగూన్ లోని భారత విదేశాంగ శాఖలో భారతదేశ ప్రతినిధిగా నియమిం చారు. ఆయన జపాన్, యునైటెడ్ కింగ్‌డమ్, థాయ్‌లాండ్, టర్కీ, చైనా, అమెరికా సంయుక్త రాష్ట్రాలు దేశాలలో భారత రాయబారిగా పనిచేసారు. అమెరికాలో భారత రాయబారిగా 1980 నుండి 1984 వరకూ నాలుగేళ్ళు పనిచేసారు. ఆయనను దేశంలో అత్యుత్తమ దౌత్యవేత్తగా నెహ్రూ పేర్కొన్నారు. 1949లో భారత విదేశాంగ సర్వీసులో (ఐ.ఎఫ్.ఎస్) నెహ్రూ అభ్యర్థన మేరకు చేరారు. దౌత్యవేత్తగా రంగూన్, టోక్యో, కెనడా , హనోయ్ లలో పని చేసారు. థాయ్‌లాండ్ (1967-69), టర్కీ (1973-75), చైనా(1976%-%78) ల భారత అంబాసిడర్ గా ఉన్నారు. 1954 లో ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ లో బోధించారు. అతను జవహర్‌లాల్ నెహ్రూ ఫెలోషిప్(1970%-%72) పొందారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో సెక్రటరీగా (1976) ఉన్నారు. 1978 లో పదవీ విరమణ చేసిన తరువాత అతను న్యూఢిల్లీ లోని జవహర్ లాల్ నెహ్రూ విశ్వ విద్యాలయానికి వైస్-ఛాన్సలర్ గా 1979 జనవరి 3 నుండి 1980 అక్టోబరు 14 వరకు పనిచేసారు.

**-రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

ప్రపంచ అగ్రగామిగా

# తెలంగాణ ఐటీరంగం

తెలంగాణ రాష్ట్రం అనేక పెద్ద మధ్య తరహా చిన్న ఐటీ సంస్థలకు నిలయం. ఈ రంగంలో అనేక బహుళ జాతీయ ఐటీ కంపెనీలకు తెలంగాణ రాష్ట్రం స్థావరంగా మారింది. విప్రో, టిసిఎస్, ఇన్ఫోటెక్, ఎస్సీఎల్, ఒరాకిల్, మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, ఐబిఎం, ఇంటర్ గ్రాఫ్, గూగుల్, ఫేస్బుక్ ,డిలైట్, టెల్, కాగ్నిజెంట్, అమెజాన్ ,మొదలైన బహుళ జాతీయ కంపెనీలు హైదరాబాదులో నెలకొన్నాయి. దేశంలోని సాఫ్ట్వేర్ కంపెనీలలో అధికంగా తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నాయి. హైదరాబాదులో అత్యధికంగా సాఫ్ట్వేర్ కంపెనీలు కేంద్రీకృతమై ఉన్నాయి. అందుకే దీనిని సైబరాబాద్ అని పిలుస్తున్నారు. దేశవ్యాప్తంగా ఈ బిగవర్నెన్స్ ప్రాజెక్టులకు మార్గదర్శకత్వం వహించిన మొదటి రాష్ట్రం తెలంగాణ. దేశం మొత్తం ఐటి ఎగుమతులలో తెలంగాణ రాష్ట్ర ఐటీ ఎగుమతుల వాటా దాదాపు 10.5%. శాతంగా ఉంది. 2013బి 2014 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ ఎగుమతుల విలువ దాదాపు 57,258 కోట్లు. ఐటీ రంగం ద్వారా ప్రత్యక్షంగా ఉపాధి పొందుతున్న వారు 327,000 మంది. సమాచార సాంకేతిక పెట్టుబడుల రీజియన్ (ఐటిఐఆర్): హైదరాబాద్ నగరం సమాచార సాంకేతిక రంగంలో పెట్టుబడుల రీజియంగా ఏర్పాటు చేస్తున్నట్లు భారతదేశ ప్రభుత్వం ప్రకటించింది. ఐటిఐఆర్ వల్ల ఈ క్రింది ప్రయోజనాలు చేకూరుతున్నాయి. అవి ప్రత్యక్ష పెట్టుబడిలో 310 కోట్లు, ఐటీ పెట్టుబడుల సామర్థ్యం రూ 219 కోట్లు, ఐటి ఎగుమతుల విలువ 235 కోట్లు, ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు అంచనా దాదాపు 15 లక్షలు, పరోక్ష ఉపాధి అవకాశాల అంచనా దాదాపు 53 లక్షలు, రాష్ట్రానికి వచ్చే పన్ను ఆదాయంలో పెరుగుదల సుమారు 30 వేల 170 కోట్లు ఉంటుందని చెప్పవచ్చు. ఎలక్ట్రానిక్ వస్తుత్పాదనల క్లస్టర్లు (ఈఎంసి): ఎలక్ట్రానిక్ ఉత్పాదన పరిశ్రమ వృద్ధిని పెంచడం కోసం భారత ప్రభుత్వం చేసిన తీర్మానం ప్రకారం రెండు ఎలక్ట్రానిక్ ఉత్పాదనల క్లస్టర్లను ఏర్పాటు చేసేందుకు భారత ప్రభుత్వం అనుమతించింది. ఉదాహరణకు ఈసిటి 62 ఎకరాల్లో అలాగే హైదరాబాద్ లోని మహేశ్వరంలో 310 ఎకరాల్లో ఇఎంసిలు సుమారు రెండున్నర లక్షల మంది వ్యక్తులకు ఉపాధి అవకాశాలను సృష్టించగలరని అంచనా. గేమింగ్ ఏవియేషన్: గేమింగ్ ఎవివేషన్ పరిశ్రమకు ప్రపంచవ్యాప్తంగా 42 బిలియన్ అమెరికన్ డాలర్లు భారతదేశంలో 900 మిలియన్ అమెరికన్ డాలర్ల సామర్థ్యం ఉంది. ఏవియేషన్ గేమింగ్ విజువల్ స్పెషల్ ఎఫెక్ట్ డిజిటల్ ఎంటర్టైన్మెంట్లు వేగంగా విస్తరింపజేస్తున్న ఈ రంగం ఉజ్వల భవిష్యత్తుకు ఉన్న రంగం తెలంగాణ ప్రభుత్వ రాష్ట్రంలో ఏవియేషన్ గేమింగ్ రంగ అభివృద్ధి కోసం అనేక చర్యలను చేపట్టింది. దీనికోసం గేమింగ్ విధానాన్ని రూపొందించింది. టీబి హబ్: హైదరాబాదులోని గచ్చిబౌలి ఐఐటి క్యాంపస్ లో టీ హబ్ పేరిట నవ్య ఆవిష్కరణ కోసం ఓ సంస్థను ఏర్పాటు చేసింది. సాంకేతికమైన స్టార్టప్ లు అందించడం ద్వారా నవ్య పరిశ్రమలను కాచే నవ పరిశ్రమగా ఈ టీబిహబ్ ను చెప్పవచ్చు. నాణ్యమైన మౌలిక సదుపాయాలు మార్గదర్శకాలు నెట్వర్క్ తో పనిని సాధించేవరకు మొత్తం అభివృద్ధి చక్రం పొడవున ఈ స్టార్ట్ అప్ ప్రయాణించడానికి దోహదం చేస్తాయి. టి స్వాన్: డేటా కోసం నెట్వర్క్ మీద 500 నోట్స్ తో అనుసంధా నించేందుకు సచివాలయంలో తెలంగాణ సచివాలయ క్యాంపస్ ఏరియా నెట్వర్క్ ఏర్పాటు చేసింది. ఓ డేటా పోర్టు ద్వారా ప్రతి పని ప్రదేశం పరస్పరం అనుసంధానం అవుతాయి. టి ఫ్యాన్: రాష్ట్ర ప్రధాన కేంద్రాన్ని జిల్లా కేంద్రాలు మండల కేంద్రాలతో జి2జి ఫ్యాన్ అనుసంధానం చేస్తుంది. దీనినే బ్రాడ్బ్యాండ్ నెట్వర్క్ స్థానంలో డిఐటి తో అమలు చేస్తున్నారు. భారత ప్రభుత్వం నిధులు సమకూరుస్తున్న డి ఐ టి 2049 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టును ఆమోదించడం అయినది. టెండర్ల ప్రక్రియ ద్వారా దీనిని సర్వీస్ ప్రొవైడర్ కింద మెస్సర్ టాటా కన్సల్టెన్సీ సర్వీస్ కి ఎంపికైంది. . సాప్ నెట్: 2002 నుంచి ఒక భూతల కేంద్రం ఎర్త్ స్టేషన్ పనిచేస్తుంది .ఇవి కేయూ బ్యాండ్ ను వాడుతూ ఇన్శాట్ 3%ఎ% ఉపగ్రహ సేవలను వినియోగించుకుంటుంది. స్వతంత్ర దిగిన సొసైటీ సాప్ నెట్ ఈ కార్యకలాపాలను నిర్వహిస్తోంది .ఎర్త్ స్టేషన్కు ఐదు వీడియో ఛానల్లో ఒక డేటా ఛానల్ సామర్థ్యం ఉంది. అత్యాధునికమైన డిజిటల్ స్టూడియో కార్యక్రమాలు సాగిస్తుంది. ప్రత్యక్ష సంభాషణల ఛానల్ వినియోగం కూడా ఉంది. మీబిసేవ: మీసేవ అనే తెలుగు సమాసానికి అర్థం పౌరుల కోసం ఉద్దేశించిన సేవ అని. పౌర సేవలు ఇంటికి చేరువలో అనే జాతీయ ఈ గవర్నెన్స్ దృక్పథం అంతర్ దృక్పథ చక్కని పరిపాలన పరమైన చర్య ఇది మొత్తం సింగిల్ ఎంట్రీ పోర్టల్ లో ఇది సమకూరుస్తుంది. సురక్షితమైన స్టేషనల్లో డిజిటల్స్ సంతకాలు ఉపయోగించి పౌరులకు ప్రభుత్వ సేవలు అందించే సేవ పోర్టల్ మీసేవ రాష్ట్రవ్యాప్తంగా పౌరులకు ప్రతిఫలాన్ని అందించేందుకు పౌర కేంద్రీకృతంగా అన్ని మీ సేవలను మీ సేవ కిందికి తీసుకొచ్చేందుకు చేసే ప్రయత్నమే ఈ మీసేవ నెట్వర్క్. ఈ విధంగా తెలంగాణ రంగం తెలంగాణ రాష్ట్రం రాష్ట్ర ప్రభుత్వ శాఖలన్నింటినీ సమాచారాన్ని భద్రపరిచే స్థలాన్ని వాటి అవసరాలు తీర్చడానికి మణికొండలో ఒక రాష్ట్ర సమాచార కేంద్రం ప్రభుత్వం నిర్మించింది. అనువర్తనల నిర్వహణతో సహా సమాచార నిధి సేవలు అన్నిటిని నిర్వహించడంలో ఈ కేంద్రం అత్యున్నత స్థాయిని చేరగలదని అంచనా. డేటా కేంద్రానికి సంబంధించిన కొన్ని ప్రధానమైన అంశాలను కూడా ఇందులో భద్రపరిచారు. మొత్తం మీద తెలంగాణ ఐటీ రంగం శాస్త్ర సాంకేతిక రంగంలో ప్రపంచ అగ్రగామిగా వేగంగా ఒక రాకెట్ మాదిరిగా దూసుకుపోతుందటంలో అతిశయోక్తి లేదు.

**-పందిరి శ్రీనివాసులు ఎంఏ (జాగ్రఫీ),**
**బీఈడీ, ఎంసీజే (జర్నలిజం) పిజీడిసిజే (జర్నలిజం),**
**ఉస్మానియా యూనివర్సిటీ**

## షుగర్ లెవల్స్‌ను అద్భుతంగా తగ్గించే
# ఆయుర్వేద చిట్కాలు




టైప్ 2 డయాబెటిస్ సమస్య ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనేక మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. ప్రస్తుతం చాలా మందికి టైప్ 2 డయాబెటిస్ వస్తోంది. ఒకప్పుడు కేవలం వయస్సు మీద పడిన వారికి మాత్రమే షుగర్ వచ్చేది. కానీ ప్రస్తుతం యుక్త వయస్సులో ఉన్నవారు కూడా ఈ వ్యాధి బారిన పడుతున్నారు.

**ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అధికంగా బరువు ఉండడం, శారీరక శ్రమ చేయకపోవడం, థైరాయిడ్ వంటి దీర్ఘకాలిక సమస్యలు ఉండడం, రోజూ గంటల తరబడి ఒకే చోట కూర్చుని పనిచేయడం, వేళకు భోజనం చేయకపోవడం, ఆహారం అతిగా తినడం, నిద్రలేమి వంటి అనేక కారణాల వల్ల టైప్ 2 డయాబెటిస్ వస్తోంది. ఈ వ్యాధి వచ్చిన వారు డాక్టర్ సూచన మేరకు క్రమం తప్పకుండా మందులను వాడాల్సి ఉంటుంది. అలాగే సరైన జీవనశైలిని పాటించాలి. దీంతో షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. అయితే టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి పలు ఆయుర్వేద చిట్కాలు కూడా ఎంతగానో పనిచేస్తాయి.**

**కాకరకాయ, దాల్చిన చెక్క..**

టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు కాకరకాయను రోజూ తినాల్సి ఉంటుంది. షుగర్ లెవల్స్‌ను కంట్రోల్ చేయడంలో కాకరకాయ అద్భుతంగా పనిచేస్తుంది. అయితే దీన్ని రోజూ తినాలంటే ఇబ్బందిగా ఉంటుంది. కనుక దీన్ని జ్యూస్ లేదా ట్యాబ్లెట్లు, పొడి రూపంలో తీసుకోవచ్చు. ఇలా తీసుకున్నా కూడా మేలు జరుగుతుంది. కాకరకాయ జ్యూస్ అయితే రోజూ ఉదయం, సాయంత్రం భోజనానికి 30 నిమిషాల ముందు 30 ఎంఎల్ మోతాదులో తాగాల్సి ఉంటుంది. కాకర కాయ ట్యాబ్లెట్లను ఆయుర్వేద వైద్యుల సూచన మేరకు రోజూ ఉదయం, సాయంత్రం భోజనానికి ముందు 1 లేదా 2 వేసుకోవచ్చు. లేదా కాకరకాయ పొడిని నీటిలో కలిపి కూగా తాగవచ్చు. ఇలా ఈ చిట్కాను పాటిస్తుంటే షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. అలాగే వంటల్లో వాడే దాల్చిన చెక్కను తింటున్నా కూడా షుగర్‌ను కంట్రోల్ చేయవచ్చు. ఇందుకు గాను దాల్చిన చెక్క వేసి మరిగించిన నీళ్లను రోజూ తాగాలి. లేదా దాల్చిన చెక్క పొడిని కూడా ఆహారాలపై చల్లి తినవచ్చు. ఇలా చేస్తున్నా కూడా ఉపయోగం ఉంటుంది.

**మెంతులు, ఉసిరికాయ..**

షుగర్‌ను తగ్గించడంలో మెంతులు కూడా బాగానే పనిచేస్తాయి. నిత్యం ఉదయాన్నే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో 1 టీస్పూన్ మెంతుల పొడిని కలుపుకుని తాగితే డయాబెటిస్ తగ్గుతుంది. లేదా 1 టేబుల్ స్పూన్ మెంతులను రాత్రంతా నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయాన్నే వాటిని తినాలి. అనంతరం వాటిని నానబెట్టిన నీటిని తాగాలి. ఇలా రోజూ చేస్తున్నా కూడా షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. అదేవిధంగా నిత్యం ఉదయాన్నే పరగడుపునే 30 ఎంఎల్ మోతాదులో ఉసిరికాయ రసం తాగాలి. లేదా పూటకు రెండు లేదా మూడు ఉసిరికాయలను అలాగే తినవచ్చు. ఉసిరికాయల నుంచి తీసిన పదార్థాలతో చేసిన ట్యాబ్లెట్లు కూడా అందుబాటులో ఉన్నాయి. వాటిని కూడా డాక్టర్ సూచన మేరకు వాడుకోవచ్చు. దీని వల్ల షుగర్‌ను అదుపులో ఉంచుకోవచ్చు.

**తిప్పతీగ, రాగి నీళ్లు...**

షుగర్‌ను తగ్గించేందుకు తిప్పతీగ కూడా అద్భుతంగా పనిచేస్తుంది. ఈ మొక్క మన చుట్టూ పరిసరాల్లో పెరుగుతుంది. ఈ మొక్క ఆకుల నుంచి రసం తీసి తాగుతుంటే ఉపయోగం ఉంటుంది. తిప్పతీగ రసం మనకు మార్కెట్‌లో మందుల షాపుల్లోనూ లభిస్తుంది. తిప్పతీగ రసం వల్ల శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అలాగే రాగి పాత్రలో నిల్వ ఉంచిన నీళ్లను రోజూ తాగడం వల్ల కూడా షుగర్‌ను తగ్గించుకోవచ్చు. రాత్రంతా రాగి పాత్రలో నిల్వ ఉంచిన నీళ్లను ఒక గ్లాస్ మోతాదులో మరుసటి రోజు ఉదయం పరగడుపునే తాగుతుండాలి. ఇలా రోజూ చేస్తుంటే షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. ఈ విధంగా ఆయా ఆయుర్వేద చిట్కాలను రోజూ పాటిస్తుంటే టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది.

## ఎవరెవరికి ఎంత
# జింక్ అవసరం




*మన శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే అవసరం అయ్యే అనేక పోషకాల్లో జింక్ కూడా ఒకటి అనే విషయం అందరికీ తెలిసిందే. జింక్ మినరల్స్ జాబితాకు చెందుతుంది. ఇది మన శరీరంలో అనేక జీవక్రియలు సరిగ్గా నిర్వహించేందుకు సహాయం చేస్తుంది. జింక్ మనకు అనేక రకాల ఆహారాల ద్వారా లభిస్తుంది. వృక్ష సంబంధ లేదా జంతు సంబంధ ఆహారాలు వేటిని తీసుకున్నా సరే జింక్‌ను పొందవచ్చు. జింక్ వల్ల మన శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. అలాగే జింక్ వల్ల చర్మం సురక్షితంగా మారి ఆరోగ్యంగా ఉంటుంది. గాయాలు, పుండ్లు త్వరగా మానాలంటే కూడా జింక్ అవసరం అవుతుంది. జింక్ ఉన్న ఆహారాలను తీసుకుంటే వాపులు సైతం తగ్గిపోతాయి. ఇలా జింక్ మనకు అనేక రకాలుగా ఉపయోగపడుతుంది.*

**వీటిని తీసుకోవాలి..** తృణ ధాన్యాలను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే ఫైబర్ అధికంగా లభిస్తుంది. అలాగే జింక్ ను కూడా వీటి ద్వారా పొందవచ్చు. గోధుమలు, బ్రౌన్ రైస్, కినోవా, ఓట్స్ వంటి ఆహారాలను రోజూ తింటుంటే జింక్ సులభంగా లభిస్తుంది. అలాగే పాలు లేదా పాల ఉత్పత్తులను తీసుకోవడం వల్ల కూడా దీన్ని పొందవచ్చు. పాలు, చీజ్, పెరుగు, నెయ్యి తీసుకుంటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. వీటి ద్వారా కేవలం జింక్ మాత్రమే కాకుండా క్యాల్షియంను కూడా పొందవచ్చు. ఇది ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. అలాగే బాదంపప్పు, జీడిపప్పు, వాల్ నట్స్, పిస్తా, పల్లీలు, అవిసె గింజలు, గుమ్మడి విత్తనాలు, నువ్వులు, చియా సీడ్స్, పొద్దు తిరుగుడు విత్తనాలను తినడం వల్ల కూడా జింక్ సమృద్ధిగా లభిస్తుంది. ఈ గింజలు లేదా విత్తనాలను రోజూ గుప్పెడు మోతాదులో తీసుకుని నీటిలో నానబెట్టి తింటుంటే ఉపయోగం ఉంటుంది. అదేవిధంగా ఆలుగడ్డలు, బీన్స్, బ్రోకలీ, పుట్ట గొడుగులు, వెల్లుల్లి, ఉల్లిపాయలను రోజూ తింటున్నా కూడా జింక్‌ను పొందవచ్చు.

**జింక్ లోపిస్తే కనిపించే లక్షణాలు..** ఇక మన శరీరంలో జింక్ లోపం ఉంటే పలు లక్షణాలు కనిపిస్తాయి. ఉన్నట్లుండి సడెన్‌గా బరువు తగ్గుతారు. గాయాలు, పుండ్లు మానడం ఆలస్యం అవుతుంది. అప్రమత్తంగా ఉండలేకపోతుంటారు. బద్దకంగా అనిపిస్తుంది. రుచి, వాసన చూసే శక్తిని కోల్పోతారు. విరేచనాలు అవుతుంటాయి. ఆకలిగా ఉండు. ఆహారం తినాలనిపించదు. చర్మంపై ఉండే రంధ్రాలు తెరుచుకుని చర్మం అంద విహీనంగా కనిపిస్తుంది. ఇలా జింక్ లోపం ఉంటే మన శరీరం మనకు ఆయా లక్షణాలను, సంకేతాలను తెలియజేస్తుంది. జింక్ లోపం ఉన్నవారు సాధారణంగా ఆయా ఆహారాలను తీసుకుంటే ఈ లోపం నుంచి సులభంగా బయట పడవచ్చు. అలాగే వైద్యులు పరీక్షలు చేసి మందులను సైతం ఇస్తారు. వాటిని కూడా క్రమం తప్పకుండా వాడుతున్నా ఉపయోగం ఉంటుంది.

**ఎవరెవరికి ఎంత జింక్ అవసరం..** నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రకారం పురుషులకు రోజుకు 11 మిల్లీగ్రాముల వరకు జింక్ అవసరం అవుతుంది. అదే స్త్రీలకు అయితే రోజుకు 8 మిల్లీగ్రాముల వరకు జింక్ కావల్సి ఉంటుంది. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు రోజుకు 12 మిల్లీగ్రాముల వరకు జింక్ లభించేలా చూసుకోవాలి. జింక్ లోపిస్తే సాధారణంగా ఆహారాలను తీసుకుంటుంటే సరిపోతుంది. కానీ వైద్య చికిత్స ద్వారా ఈ లోపాన్ని అధిగమిస్తే మేలు జరుగుతుంది. దీని వల్ల మళ్లీ ఈ లోపం రాకుండా చూసుకోవచ్చు. అయితే సమతుల ఆహారాన్ని రోజూ తీసుకుంటే జింక్ మాత్రమే కాదు, అసలు పోషకాహార లోపమే రాకుండా చూసుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

# శరీరానికి మసాజ్ చేసేందుకు ఏ నూనెలను వాడాలి..?



ఆయుర్వేదంలో అనేక చికిత్సా పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో మసాజ్ చేయడం కూడా ఒకటి. నిర్దిష్టమైన నూనెను వాడి మసాజ్ చేస్తారు. తరువాత స్టీమ్ బాత్ చేయిస్తారు. ఇలా ఆయుర్వేదంలో రకరకాల మసాజ్ థెరపీలు ఉంటాయి. అయితే ఇవే కాకుండా సాధారణంగా ఎవరైనా సరే వారంలో ఒక రోజు శరీరానికి ఏదైనా నూనెతో మసాజ్ చేసి తలస్నానం చేస్తే ఎన్నో ఉపయోగాలు ఉంటాయని ఆయుర్వేదం చెబుతోంది. శరీరానికి మసాజ్ చేయడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. అందులో భాగంగానే చాలా మంది మసాజ్‌లను కూడా చేయించుకుంటుంటారు. అయితే మసాజ్ కోసం ఏ నూనెను వాడాలి, ఏ నూనెను వాడి మసాజ్ చేస్తే ఎలాంటి లాభాలు కలుగుతాయి అన్న విషయాలపై చాలా మందికి సందేహాలు ఉంటాయి. వీటి గురించి ఆయుర్వేద వైద్యులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

**ఆలివ్ ఆయిల్, నువ్వుల నూనె..** శరీరానికి మసాజ్ చేసేందుకు ఏ నూనె పడితే అది పనికి రాదు. అందుకు కొన్ని నిర్దిష్టమైన ఆయిల్స్‌ను మాత్రమే ఉపయోగించాలి. అలాంటి నూనెల్లో ఆలివ్ ఆయిల్ చాలా ముఖ్యమైనది. శరీరానికి తేలికపాటి మసాజ్ చేసేందుకు అయితే ఆలివ్ ఆయిల్ చక్కగా పనిచేస్తుంది. ఈ నూనెను శరీరం చాలా సులభంగా శోషించుకుంటుంది. దీని వల్ల కండరాలు రిలాక్స్ అయి నొప్పులు తగ్గుతాయి. శరీరానికి తేమ లభిస్తుంది. పొడిదనం తగ్గుతుంది. రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఈ నూనెతో తరచూ మసాజ్ చేసుకుంటుంటే చర్మం ఆరోగ్యంగా సురక్షితంగా ఉంటుంది. అలాగే మసాజ్ కోసం ఉపయోగించాల్సిన నూనెల్లో నువ్వుల నూనె కూడా ముఖ్యమైనది. నువ్వుల నూనెతో మసాజ్ చేయడం వల్ల ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. యాక్టివ్‌గా ఉంటారు. అలాగే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.

**కొబ్బరినూనె, బాదం నూనె..** శరీరానికి మసాజ్ చేసేందుకు గాను కొబ్బరినూనెను కూడా వాడవచ్చు. ఇది చర్మానికి కావల్సిన తేమను అందిస్తుంది. పొడిదనాన్ని తగ్గిస్తుంది. దీంతో చర్మం సురక్షితంగా మారి ఆరోగ్యంగా ఉంటుంది. కొబ్బరినూనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి చర్మ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. కనుక చర్మ సమస్యలు ఉన్నవారు ఈ నూనెను ఉపయోగిస్తుంటే మేలు జరుగుతుంది. అలాగే మసాజ్ కోసం బాదంనూనెను కూడా వాడుకోవచ్చు. ఇది కూడా మనకు లాభాలను అందిస్తుంది. బాదం ఆయిల్‌ను కూడా శరీరం త్వరగా శోషించుకుంటుంది. దీని వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. ఈ నూనెలో ఉండే యాంటీ ఫంగల్ గుణాలు చర్మ సమస్యలను తగ్గిస్తాయి. తామర, గజ్జి వంటి సమస్యల నుంచి బయట పడవచ్చు.

**ఆవనూనె..** శరీరానికి ఆవనూనెతోనూ మసాజ్ చేయవచ్చు. ఇది ఇతర నూనెలతో పోలిస్తే కాస్త జిడ్డు ఎక్కువగా ఉంటుంది. కానీ అనేక లాభాలను అందిస్తుంది. ఈ నూనెతో మసాజ్ చేసుకోవడం వల్ల కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే చర్మం పొడిబారకుండా ఉంటుంది. చర్మానికి కావల్సిన తేమ లభిస్తుంది. పొడి చర్మం ఉన్నవారికి ఈ నూనె ఎంతో మేలు చేస్తుంది. దీని వల్ల చర్మ క్యాన్సర్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. అయితే ఈ నూనెలలో ఏ నూనెతో మసాజ్ చేసుకున్నా సరే ఉదయం చేసుకుంటే మంచిది. అలాగే మసాజ్ చేసిన తరువాత కనీసం 30 నిమిషాలు వేచి ఉండి అనంతరం స్నానం చేయాలి. దీని వల్ల చర్మంలోకి నూనె సరిగ్గా శోషించుకోబడుతుంది. అలాగే మసాజ్ చేసేటప్పుడు సున్నితంగా చేయాల్సి ఉంటుంది. నిపుణులతో చేయించుకుంటే ఇంకా ఎంతో ఫలితం ఉంటుంది.

## మార్కెట్

### జీవనకాల గరిష్ఠానికి చేరువలో విదేశీ మారకపు నిల్వలు




మన విదేశీ మారకపు నిల్వలు మరోసారి పెరిగాయి. అక్టోబర్ 17తో ముగిసిన వారంలో 4.5 బిలియన్ డాలర్లు పెరిగి 702.280 బిలియన్ డాలర్లకు చేరాయి. ముఖ్యంగా బంగారు నిల్వల పెరుగుదల కారణంగా ఈ వృద్ధి చోటుచేసుకుందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలిపింది. 2024 సెప్టెంబరు చివర్లో నమోదైన 704.885 బిలియన్ డాలర్ల విదేశీ మారకపు నిల్వలే ఇప్పటివరకు జీవనకాల గరిష్ఠంగా ఉండగా.. ఇప్పుడు నమోదైన నిల్వలు వాటికి చేరువలో ఉన్నాయి. ఆర్‌బీఐ విడుదల చేసిన వివరాల ప్రకారం.. సమీక్షిస్తున్న వారంలో విదేశీ కరెన్సీ ఆస్తులు 1.692 బిలియన్ డాలర్లు తగ్గి 570.411 బిలియన్ డాలర్లకు చేరాయి. పసిడి నిల్వలు 6.181 బిలియన్ డాలర్లు పెరిగి 1.8.546 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. గత కొంతకాలంగా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితులు పెరగడంతో సురక్షిత ఆస్తిగా భావించే బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయని ఆర్బీఐ పేర్కొంది.

### వారానికి 26,495 విమాన సర్వీసులు

నేటి నుంచి ప్రారంభమయ్యే శీతాకాల షెడ్యూల్‌లో వారానికి 26,495 విమాన సర్వీసులు నిర్వహించేందుకు సంస్థలు సిద్ధమయ్యాయి. మొత్తం 126 విమానాశ్రయాలకు ఈ సర్వీసులు రాకపోకలు సాగిస్తాయి. మార్చి 28 వరకు ఈ షెడ్యూల్ నడుస్తుందని పౌర విమానయాన శాఖ తెలిపింది. కొత్త షెడ్యూల్ సర్వీసుల సంఖ్య ప్రస్తుత వేసవి షెడ్యూల్‌తో పోలిస్తే 3.46%, గతేడాది శీతాకాల షెడ్యూల్‌తో పోలిస్తే 6% అధికం. ప్రస్తుత వేసవి షెడ్యూల్‌లో 129 విమానాశ్రయాల నుంచి 25,610 సర్వీసులు వారానికి నడుస్తున్నాయి. దేశీయ విమానయాన సంస్థల్లో ఎయిరిండియా, అలయన్స్ ఎయిర్, ఫ్లైబిగ్ మినహా మిగిలిన సంస్థలన్నీ, గతేడాది శీతాకాల షెడ్యూల్ కంటే అధిక సర్వీసులు నిర్వహించనున్నాయి. ఈసారి అమరావతి, హిస్సార్, పూర్ణియా, రూప్సి విమానాశ్రయాల నుంచి కొత్తగా సర్వీసులు నడవనున్నాయి.



# అవగాహనతోనే రొమ్ము క్యాన్సర్‌ను జయించగలం

**యశోద హాస్పిటల్స్-హైటెక్ సిటీ సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్. రాజేష్ గౌడ్ రచించిన "పింక్ పవర్" రొమ్ము క్యాన్సర్ అవగాహన పుస్తకాన్ని ఆవిష్కరించిన "తెలంగాణ మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ప్రముఖ సినీ నటి కుమారి శ్రీలీల**



**హైదరాబాద్, (నినాదం) :** భారతదేశంలో రోజురోజుకీ రొమ్ము క్యాన్సర్ కేసులు పెరుగుతూనే ఉన్నాయి. మన దేశంలో రొమ్ము క్యాన్సర్ చికిత్సలో అద్భుతమైన పురోగతి ఉన్నప్పటికీ, సరైన సమయంలో గుర్తించకపోవడం వల్ల మనుగడ రేట్లు ఇప్పటికీ అభివృద్ధి చెందిన దేశాల కంటే వెనుకబడి ఉన్నాయి. దీనికి ప్రధాన కారణం సరైన అవగాహన లేకపోవడం మరియు రొమ్ము క్యాన్సర్ ఆలస్యంగా నిర్ధారణ జరగడం. దురదృష్టవశాత్తు, మన దేశంలో చాలా మంది మహిళలు ఇప్పటికీ ముందుకు వచ్చి తమ సమస్యలను వ్యక్తపరచడానికి వెనుకాడతారు. ఆంకాలజీ క్యాన్సర్ చికిత్సా వైద్య రంగంలో దశాబ్దానికి పైగా అనుభవం ఉన్న యశోద హాస్పిటల్స్-హైటెక్ సిటీ సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ అయిన డాక్టర్. రాజేష్ గౌడ్, రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్, ముందస్తు హెచ్చరిక సంకేతాలు, పోషకాహారం, వ్యాయామం, చికిత్స సమయంలో మరియు తరువాత సమగ్ర శ్రేయస్సుపై మహిళలకు అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకొని రాసిన "పింక్ పవర్" అనే పుస్తకాన్ని తెలంగాణ మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ప్రముఖ సినీ నటి కుమారి శ్రీలీల ముఖ్య అతిథిలుగా హాజరై యశోద హాస్పిటల్స్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్. జి.ఎస్. రావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ "భారతదేశంలోని మహిళల్లో అత్యంత సాధారణంగా వచ్చే క్యాన్సర్లలో రొమ్ము క్యాన్సర్ ఒకటి. మనదేశంలో గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో రొమ్ము క్యాన్సర్ రోజురోజుకీ పెరుగుతోంది. దీనికి ప్రధాన కారణం రొమ్ము క్యాన్సర్ పై మహిళలలో సరైన అవగాహన లేకపోవడమే అని అన్నా రు. కొంత అవగాహనతో స్త్రీలు తమ పరిస్థితిని స్వీయ-నిర్ధారణ చేసుకోవచ్చు అందుకు డాక్టర్. రాజేష్ గౌడ్, రచించిన "పింక్ పవర్" అనే ఈ పుస్తకం రొమ్ము క్యాన్సర్ పై అవగాహనకు గొప్ప సహాయక వ్యవస్థ" అని, మంత్రి సీతక్క తెలిపారు.

"అధునాతన శస్త్రచికిత్సలతో ఇప్పుడు ప్రాణాంతక క్యాన్సర్ వ్యాధికి సమర్ధవంతమైన చికిత్సలు మనకు అందుబాటులోనే ఉన్నాయి. క్యాన్సర్ వ్యాధిని జయించవచ్చు ఇందుకు క్యాన్సర్ వ్యాధిని ముందుగా గుర్తించడం కీలకం నమ్మకం కోల్పోవద్దు. మహిళలు సంకోచంలేకుండా తమ సమస్యలను బయటకు చెప్పుకోవాలి సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలి. క్యాన్సర్ అంటే జీవితంపై ఆశను వదులుకోకండి డాక్టర్. రాజేష్ వంటి వైద్య నిపుణులు, యశోద హాస్పిటల్స్ వంటి ప్రపంచస్థాయి హాస్పిటల్స్ మీకు క్యాన్సర్ వ్యాధికి ఉత్తమ చికిత్సలు అందించడానికి మీ కోసం సిద్ధంగా ఉన్నారు. మహిళల సంక్షేమం కోసం ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని యశోద హాస్పిటల్స్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది." అని ప్రముఖ సినీ నటి కుమారి శ్రీలీల తెలిపారు. "యశోద హాస్పిటల్స్-క్యాన్సర్ సెంటర్ సమగ్ర క్యాన్సర్ సంరక్షణ కోసం ఒక ఎక్సలెన్స్ సెంటర్‌గా ఉంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానంతో మనం క్యాన్సర్ పై విజయం సాధించ వచ్చని. రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసం సందర్భం గా, డాక్టర్. రాజేష్ గౌడ్ సమగ్రమైన ఆధారాల, ఆధారి తంగా రచించిన "పింక్ పవర్" అనే పుస్తకం సరళమైన, సులభంగా అర్థమయ్యే భాషలో వ్రాయబడింది మరియు బహుళ భారతీయ భాషలలో అందుబాటులో ఉంది. ఈపుస్తకం రొమ్ము క్యాన్సర్‌ను ఓడించడంలో సహాయం చేస్తుందని "రొమ్ము క్యాన్సర్" అనే పేరు చుట్టూ ఉన్న కళంకం నుండి తమను తాము రక్షించుకోవడానికి ఎవరి కైనా ఆశను కల్పిస్తుందని". యశోద హాస్పిటల్స్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్. జి.ఎస్. రావు అన్నారు. యశోద హాస్పిటల్స్-హైటెక్ సిటీ, సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్. రాజేష్ గౌడ్, మాట్లాడుతూ... "చాలా మంది మహిళలు రొమ్ము క్యాన్సర్ అనగానే వారి రొమ్ము గుర్తింపును కోల్పోవడం అని భయపడుతున్నారు. అది ఇకపై నిజం కాదు.

లాపరోస్కోపిక్ మరియు రోబోటిక్ సర్జరీతో అత్యంత క్లిష్టమైన క్యాన్సర్ శస్త్రచికిత్సలు చేయవచ్చు. ప్లాస్టిక్ మరియు పునర్నిర్మాణ శస్త్రచికిత్సలు, ప్రభావితమైన అవయవాలను తొలగించిన తర్వాత ఎలాంటి వైకల్యం లేకుండా ఉండే అద్భుతమైన సౌందర్య రూపాన్ని తిరిగి పొందే అత్యాధునిక చికిత్స విదానాలు అందుబాటులో ఉన్నయని. ముందస్తు రోగ నిర్ధారణ మరియు అధునాతన ఆంకోప్లాస్టిక్ రొమ్ము శస్త్రచికిత్సలతో, క్యాన్సర్ ఫలితాలతో రాజీ పడకుండా మనం రొమ్మును కాపాడుకోవచ్చు మరియు స్త్రీ గౌరవాన్ని కాపాడుకోవచ్చు" అని డాక్టర్. రాజేష్ గౌడ్, తెలియజేసారు.

# మహిళల ఆరోగ్య సంరక్షణలో రోబోటిక్ సర్జరీ ఒక కొత్త యుగానికి నాంది

## 'గైనకాలజీలో రోబోటిక్ హారిజన్స్' సమావేశంలో డాక్టర్ మంజుల అనగాని

**హైదరాబాద్, (నినాదం):** ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ గైనకాలజికల్ ఎండోస్కోపిస్ట్స్ - తెలంగాణ చాప్టర్, అబ్స్టెట్రిక్స్ అండ్ గైనకాలజికల్ సొసైటీ ఆఫ్ హైదరాబాద్ కలిసి, బంజారాహిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్ సహకారంతో తాజ్ డెక్కన్‌లో "రోబోటిక్ హారిజన్స్ ఇన్ గైనకాలజీ" పేరుతో ఒక రోజు వైద్య విద్యా సమావేశాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్య సంరక్షణలో కొత్త దిశను చూపించారు. ప్రముఖ సర్జన్లు, అధ్యాపకులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో, గైనకాలజీ శస్త్రచి కిత్సల్లో ఖచ్చితత్వం, భద్రత, త్వరిత రికవరీకి దారితీసే రోబోటిక్ మరియు మినిమల్లీ ఇన్వాసివ్ సర్జరీల తాజా సాంకేతిక ధోరణులపై చర్చ జరిగింది. ఈ సదస్సును తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య, వైద్య , కుటుంబ సంక్షేమం, సైన్స్, టెక్నాలజీ మంత్రి సి. దామోదర్ రాజనరసింహ ప్రారంభించారు. శస్త్రచికిత్సల్లో ఖచ్చితత్వాన్ని పెంచడంలో, ఆధునిక వైద్యసేవలను ప్రజలకు చేరువ చేయడంలో రోబోటిక్ వ్యవస్థల పాత్రను ఆయన ప్రశంసిం చారు. ఈ కార్యక్రమంలో కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్, డాక్టర్ ఎస్. శాంత కుమారి, డాక్టర్ మంజుల అనగని, డాక్టర్ సుజల్ మున్షి, డాక్టర్ అతుల్ గణత్ర మరియు డాక్టర్ కళ్యాణ్ బర్మాడే పాల్గొన్నారు. బంజారాహిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్ భారతదేశంలో ప్రముఖ రోబోటిక్ గైనకాలజీ శస్త్రచికిత్సల కేంద్రంగా పేరు తెచ్చుకుంది. కేర్ వాత్సల్య ఉమెన్ , చైల్డ్ ఇన్‌స్టిట్యూట్ క్లినికల్ డైరెక్టర్ మరియు విభాగాధిపతి పద్మశ్రీ డాక్టర్ మంజుల అనగాని మార్గదర్శకత్వంలో హిస్టెరెక్టమీ, మైయోమె క్టమీ, ఎండోమెట్రియోసిస్ వంటి ఆధునిక శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ సమా వేశంలో డాక్టర్ మంజుల అనగాని మాట్లాడుతూ, "రోబోటిక్ టెక్నాలజీతో శస్త్రచికిత్సలు మరింత ఖచ్చితంగా, తక్కువ ఇన్వాసివ్‌గా జరుగుతాయి. ఇది రోగులకు త్వ రగా కోలుకునే అవకాశం కల్పిస్తుంది. మహిళల ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడం కోసం క్లినికల్ ఎక్స లెన్స్, నిరంతర అభ్యాసంపై మేము దృష్టి సారిస్తున్నా ము" అని తెలిపారు. వైద్య శిక్షణ మరియు కొత్త ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లడంలో ఆసుపత్రి కట్టుబాటును బలంగా చూపిస్తూ, కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజునాయర్ మాట్లాడుతూ, "క్లిని కల్ నాలెడ్జ్‌ను పంచుకోవడం, వైద్యంలో



ప్రొసీజర్లు మెరు గుపరచడం కోసం ఏర్పాటైన శిక్షణ వేదికలకు మద్ద తు ఇవ్వడం మాకు ముఖ్యమని మేము నమ్ముతు న్నాం. కేర్ బంజారా హిల్స్ సాంకేతికత, శిక్షణ, సహకార క్లినికల్ విధా నాల ద్వారా మహిళల ఆరోగ్య సంరక్షణను మరింత ముందుకు తీసుకె ళ్తోంది." ఈ శాస్త్రీయ కార్యక్రమంలో ప్రత్యక్ష రోబోటిక్ సర్జరీ ప్రద ర్శనలు, నిపుణుల చర్చలు, అలాగే వైద్యులు, పరిశోధ కులు కలిసే ఆధారాల ఆధారిత సెషన్‌లు ఉన్నాయి. రోబోటిక్ గైనకాలజీ రంగంలో నైపుణ్యాలు పెంపొందిం చుకోవడానికి, వైద్యులు సమూహంగా నేర్చుకోవడానికి ఈ కార్య క్రమం ముఖ్యమైన వేదికగా నిలిచింది.

## ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం

**అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి**



**పటాన్ చెరు, అక్టోబర్. 26(నినాదం) :** సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపాలిటీలో నిరుపేదల ఆరోగ్య సంరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. ఆదివారం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో క్రోమ్ వెల్ ఆస్పత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొల్లూరి మల్లేష్, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, హాస్పిటల్ సిబ్బంది, ట్రస్ట్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా అనాధ వృద్ధుల ఆదరణ కార్యక్రమం



**సిద్దిపేట(నినాదం):** బాలవికా సంస్థ అనుబంధమైన జాన వికాస సంస్థ ఆధ్వర్యంలో అనాధ వృద్ధుల ఆదరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సిద్దిపేట పట్టణంలోని బాలవికాస్ ఆఫీసులో దాతలు సహకారంతో 30 మంది బిడ్డలు ,కొడుకులు లేని లేని అనాధ వృద్ధులకు ,వికలాంగుల పిల్లలకు 25 కేజీల బియ్యం , బట్టలు దుప్పట్లు, నిత్యవసర సరుకులు , వికలాంగుల పిల్లలకు స్కూల్ బ్యాగ్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాల వికాస మహిళ కోఆర్డినేటర్ అన్న మేరీ ,సుజాత మాట్లాడుతూ బాలవికాస్ సంస్థ వాటర్ ప్లాంట్స్ , సేంద్రియ వ్యవసాయం, వాటర్ షెడ్ , మహిళాభివృద్ధి పథకం, హ్యాండ్ బోర్లు వేయడం, చెరువుల పూడికలు పలు కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేయడం జరుగుతుంది అనీ బాలవికాసంస్థ ఆధ్వర్యంలో 1200 మంది అనాధ వృద్ధులకు తెలంగాణ వ్యాప్తంగా దాతల సహకారంతో నిత్యవసర సరుకులు , అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు చల్లారం సుధాకర్ రెడ్డి ,చల్లారం రాజశేఖర్ రెడ్డి లు మాట్లాడుతూ బాలవికా సంస్థ చేసే కార్యక్రమాల్లో ప్రతి కార్యక్రమానికి సహకారం అందిస్తామని అనాధ వృద్ధులకు వికాస పిల్లలకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు మోత్కు కరుణాకర్, కోటి, విష్ణు ,రాజు భారతమ్మ పాల్గొన్నారు.

## జోరుగా గడపగడపకు ప్రచారం



**చేవెళ్ళ అక్టోబర్ 26(నినాదం):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి మద్దతుగా ఆదివారం గడపగడపకు ప్రచారం జోరుగా సాగింది. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్, బీజేపీ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్యతో పాటు చేవెళ్ల బీజేపీ సీనియర్ నాయకులు గౌండ్ల కృష్ణ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌండ్ల కృష్ణ గౌడ్ మాట్లాడుతూ... బీజేపీ గెలుపు జూబ్లీహిల్స్ అభివృద్ధికి మలుపు అవుతుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలను మోసం చేశాయన్నారు. అభివృద్ధి, సంక్షేమం కోరుకునే ప్రతి ఓటరు బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రచారంలో కరికే శ్రీనివాస్, కరికే రవీందర్, బోడపోతుల శ్రీనివాస్ గౌడ్, సామ కృష్ణారెడ్డి తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## సాహిత్యం సమాజ శ్రేయస్సును కాంక్షించాలి



**వికారాబాద్, అక్టోబర్ 26(నినాదం) :** పద్యపద భారతి సాహిత్య సంస్కృతిక కళా వేదిక ఆధ్వర్యంలో ఆదివారం వికారాబాద్ సంకల్ప విద్యాపీఠ్ ఆడిటోరియంలో విశ్రాంత డైట్ ప్రిన్సిపల్ బందప్ప గౌడ్ రచించిన శ్రీ సాయి శతకం ప్రకృతి వైద్య శతకాలను విశ్రాంత డైట్ ప్రిన్సిపల్ అర్ధచంద్ర ప్రకాష్ రెడ్డి, ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు కసిరెడ్డి వెంకటరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శతకం పాల్కురికి సోమన కాలం నుంచి నేటివరకు సమాజ హితాన్ని ఆవిష్కరించిందన్నారు. కవి అనేవాడు తన చుట్టూ ఉన్న సమస్యలను జరుగుతున్న పరిణామాలు నిశితంగా పరిశీలించి పద్య గేయ వచన రూపంలో కవిత్వాన్ని వెలువరిస్తారని చెప్పారు. అదేవిధంగా కవులు తమ శతకాల ద్వారా రచనల ద్వారా సమాజానికి జ్ఞానాన్ని అందించి మనదే విలువలను పెంపొందించాలన్నారు. సాహిత్యంలో శతకం మకుటం కలిగి ఉందని మకుటం అంటే కిరీటమని ఈ కిరీటం ఏ ప్రక్రియకు లేదని శతకానికే ఉందని అందుకే శతకం నాటి నుంచి నేటి వరకు ప్రజల చేత ఆదరించబడుతుందన్నారు. కావున శతక కవులు సమాజ శ్రేయస్సుకై కృషి చేయాలన్నారు. శతకావిష్కరణ చేసిన సిపి రెడ్డి గారు మాట్లాడుతూ సాయి శతకం ప్రకృతి వైద్య శతకం రాయడం అభినందనీయమని నేటి మానవులు ప్రపంచీకరణ నేపథ్యంలో పూర్వం భారతీయులు చెప్పిన ఆహార నియమాలు విడిచిపెట్టి పశ్చాత్య పోకడలు పోతున్నారని అందుకే రోగాల బారిన పడుతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో భారతీయ వైద్య ఆయుర్వేద విధానానికి పూర్వ వైభవం తీసుకొచ్చి ఆధునికరించి ప్రజలకు దగ్గర చేయాలని చెప్పారు. అదేవిధంగా డాక్టర్ తూర్పు మల్లారెడ్డి మాట్లాడుతూ శరీరం ఇంద్రియాలు ఆత్మ కలిస్తేనే ఆయుర్వేదమని ఆ ఆయుష్షును పెంచే శక్తి ప్రకృతికి ఉందని వంటిల్లే మన వైద్యశాల అని అన్నారు. ఆంగ్ల వైద్యం పేరుతో ఈనాటి మనుషులు ఆరోగ్యాలను పాడు చేసుకుంటున్నారని చెప్పారు. అనంతరం జరిగిన కవి సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంటా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పాశ్చాత్యులు భారతీయ ఆయుర్వేదంలో భారతీయ శాస్త్రాలలో ఉన్న విషయాలను అధ్యయనం చేస్తూ ఉంటే భారతీయులు మాత్రం వాటిని నిర్లక్ష్యంగా చూడడం జరుగుతుందన్నారు. మనకు వారసత్వంగా వచ్చిన ఆయుర్వేద శాస్త్రాలు వేదాలు వీటిలో ఉన్న సారాన్ని ఆకలింపు చేసుకుని ప్రపంచానికి చాటి చెప్పాలని అన్నారు. శతక కర్త బంధప్ప గౌడ్ ఈ శతకాలు రాయడానికి ప్రేరణ ప్రకృతి అని నాకు చదివి చెప్పిన గురువులు అని చెప్పారు. శతకం ద్వారా సమాజానికి ఎంతో కొంత మేలు చేయాలన్న సంకల్పంతో ఇవి రాశానని చెప్పారు. అనంతరం జరిగిన కవి సమ్మేళనంలో కవులు తమ కవిత గానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోరంగపల్లి బాగయ్య మ లుగ అంజయ్య శతావధాని, ధన శెట్టి బొబ్లాద్ రాఘవేంద్ర చార్యులు, మల్కనెల్లి లాల్ రెడ్డి,పోలే విశ్వనాథం, సుధాకర్ గౌడ్, డాక్టర్ మున్నూరు రాజు, రెడ్యా రాథోడ్, శ్రీనివాసచారి, దివాకర్ శాస్త్రి శంకరయ్య,మొగులయ్య,కరణం మాణిక్యరావు, కులకర్ణి సుదర్శన రావు వడిచర్ల సత్యం కవులు తదితరులు పాల్గొన్నారు.

# సమైక్యత కోసమే కార్తీక వనభోజనం

**పీఏసీ చైర్మన్ ఆరెక పూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ఆయా కులాలు, సంఘాలలో సమైక్యత చాటడానికి కార్తీక మాస వనభోజనాలు చక్కగా తోడ్పడుతాయని పిఏసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ అన్నారు. ఆదివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని నరేన్ గార్డెన్స్ లో కమ్మ సంఘం పఠాన్ చెరువు, బి.హెచ్.ఇ. ఎల్, శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్ వారి ఆధ్వర్యంలో కమ్మ సంఘం 29వ కార్తీకమాస వన భోజన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మన్నే సతీష్ కుమార్, సీనియర్ నాయకులు బండి రమేష్, కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావుతో కలిసి పిఏసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగా కమ్మ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస వనభోజన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయమని, ఇది ఒక శుభపరిణామం అని అన్నారు. కమ్మ సంఘం సభ్యులు ఐక్యతగా ఉండాలని, కమ్మ సంఘం సభ్యులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని తెలియచేసారు. అదేవిధంగా కమ్మ సంఘం కుటుంబ సభ్యులకు ఎల్లవేళల అందుబాటులో ఉంటానని, తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని అన్నారు. కార్తీక మాస వనభోజనాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఒకే చోట చేరుకుంటామని, సమాచార మార్పిడి వీలుగా ఉంటుందని, అందరి యోగక్షేమాలు, చిరునామాలు తెలుసుకోవడానికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. పఠాన్ చెరువు, బి.హెచ్.ఇ.ఎల్, శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్ కమ్మ సంఘం సభ్యులు డాక్టర్ లయన్ ఘట్టమనేని బాబు రావు, చంద్రమౌళి, కొల్లి వెంకటేశ్వర రావు, రావి పాపారావు, శివ కోటేశ్వరరావు, రాజా, సత్య, బి ఎల్ వి కుటుంబ రావు, అడుసుమిల్లి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## రావి నారాయణరెడ్డి నగర్ ఈస్ట్ కాలనీ అధ్యక్షునిగా భాస్కర్ ఎన్నిక

**భాస్కర్ను అభినందించిన కార్పొరేటర్ రావుల శేషగిరి**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 26 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ రావి నారాయణరెడ్డి నగర్ ఈస్ట్ కాలనీలో కాలనీ సభ్యులందరూ కాలనీ అధ్యక్షున్ని కనుక్కున్నారు. ఎన్నికలలో కాలనీ అధ్యక్షునిగా భాస్కర్ ఎన్నికైనారు. రవి నారాయణ రెడ్డి నగర్ ఈస్ట్ కాలనీ అధ్యక్షునిగా ఎన్నికైన భాస్కర్ ను బిజెపి నేత, డివి జన్ కార్పొరేటర్ రావుల శేషగిరి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం



**అల్వాల్, అక్టోబర్ 26 (నినాదం) :** అల్వాల్ మెయిన్ రోడ్డు శ్రీ బేకరీ దగ్గర రాఘవేంద్ర హోటల్ వద్ద జిహెచ్ఎంసి వారు డ్రైనేజీ పనులు జెసిబి తో చేస్తుండగా భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ వారి పైపులైను ఉండటంతో గ్యాస్ పైప్ కు తగలంతో ఒక్కసారి గ్యాస్ లీకేజ్ అవ్వడం వలన చుట్టుపక్కల వారు భయాందోళనకు గురి అయ్యి నారు. వెంటనే ఫైర్ ఇంజన్ తెలడంతో సిబ్బంది హాజరైనారు. హుటాహుటిన గ్యాస్ సరఫరా దారులకు, అత్యవసర హెల్ప్ లైన్ కు కాల్ చేయడం వలన వెంటనే స్పందించి గ్యాస్ సరఫరాను ఆపి, ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం వారు మరమ్మతులు చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక దళ సిబ్బంది ,జిహెచ్ఎంసి ఏఈ వరుణ్ దేవ్ ,జల మండలి శేఖర్, ఇమ్రాన్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# రాజకీయాలకతీతంగా కాలనీ అభివృద్ధికి కృషి

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**కాప్రా, అక్టోబర్ 26(నినాదం) :** కాలనీ అభివృద్ధికి సంక్షేమ సంఘాల సభ్యులు రాజకీ యాలకతీతంగా సమిష్టిగా కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపు నిచ్చారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఇంది రానగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల అప్పుడే రాజకీయాల ప్రస్తావన ఉండాలే తప్ప మిగిలిన సమయంలో కాలనీలా అభివృద్ధికి సంక్షేమ సంఘాలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాండాల శివకుమార్ గౌడ్, నేమూరి మహేష్ గౌడ్, సిసిఎస్ అధ్యక్షుడు ఎంపల్లి పద్మారెడ్డి తదితరులు ప్రసంగించారు. అనంతరం కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బి.వి. నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి కాటేపల్లి శివారెడ్డి, ఉపాధ్యక్షులు పి. వెంకట కృష్ణారెడ్డి, రమణ నాయక్, సంయుక్త కార్యదర్శులు ఎన్. వెంకట్రావు, టి. వెంకటేష్, కోశాధికారిగా ఎ. వెంకటేష్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల అధ్యక్షులు యాపాపురం రవి, వెంకట్రాంరెడ్డి, కనకరాజు గౌడ్, దాసరి కనకయ్య, భాస్కర్ పటేల్, గంప కృష్ణ గుప్త, వెంకటేష్ నాయక్, కుషాయిగూడ పారిశ్రామిక ప్రాంత అధ్యక్షులు యాదయ్య యాదవ్, గౌరవ అధ్యక్షులు రాఘవరెడ్డి, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్, మహేందర్ వెంకటరమణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్ నారాయణ విద్యార్థుల ప్రభంజనం




అల్వాల్, అక్టోబర్ 26 (నినాదం) సికింద్రాబాద్ జూన్ లో బొల్లారం నారాయణ పాఠశాల లో జరిగిన మాస్టర్ ఓరేటర్ కాంపిటీషన్ లో అల్వాల్ నారాయణ పాఠశాల విద్యార్థు లు తమ అత్యున్నత ప్రతిభను ప్రదర్శించి బహుమతులు వర్షం కురిపించారు. ఒకటవ తరగతి చెందిన విశ్వతేజ. రెండవ స్థానం రెండవ తరగతి హిమాన్విక. మూడో స్థానం మూడవ తరగతి మను ప్రీత్. మొదటి స్థానం నాలుగో తరగతి అనిక. మోక్షిత్ లు రెండో స్థానం, ఐదవ తరగతి కేటగిరీలో 1 లో కాశ్విత. అక్షిత్ శర్మ. మొదటి స్థానం. కేటగిరి-2 లో గెలుపొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈ ఛాన్స్ ఆర్ డి హెడ్ శర్వాణి, ఏజీఎం పురుషోత్తం రెడ్డి,జ్యరీ, శ్రీకాంత్, కోఆర్డినేటర్ దీప్తి, ప్రిన్సిపాల్ ఉమా, పి.వి శ్రీలక్ష్మి, జూన్ పరిధిలోని ప్రిన్సిపాల్ స్టాఫ్ సిల్క్ రీజినల్ హెడ్ జోజి రెడ్డి, టీచర్స్ విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిలందులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**సిద్దిపేట ప్రతినిధి, అక్టోబర్ 26(నినాదం) :** సిద్దిపేట పట్టణం లోని కెసిఆర్ నగర్ లో గల మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ బాలుర గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. రిజిస్టర్ లు చెక్ చేశారు. కామన్ డైట్ మెనూ ను తప్పనిసరిగా వాడాలని విద్యార్థులకు నాణ్యమైన ఆహార పదార్థాలతో రుచికరం గా వండాలని వంట సిబ్బంది ని ఆదేశించారు. స్టోర్ రూమ్ లో కూరగాయలను సరుకుల ను తనిఖీ చేస్తూ వంట గది ఎల్లప్పుడూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఎప్పుడూ డ్రై గా ఉండే విధంగా చూసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు.

## చట్ పూజల సందర్బంగా మహిళలకు చెరుకుగడల పంపిణీ

**మాజీ కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి**



**జిన్నారం అక్టోబర్ 26 (నినాదం) :** బొల్లారం మున్సిపల్ పరిధిలోని బీహార్, ఒడిశా, రాష్ట్రాలకు చెందిన మహిళలు ప్రతి ఏటా ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించే చట్ పూజలు ఈసారి కూడా వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి మహిళలకు చెరుకుగడలను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ బొల్లారం పట్టణం అనేది విభిన్న సంస్కృతులు, ఆచార సంప్రదాయాలు కలిసిన సాంస్కృతిక సమ్మేళనానికి నిదర్శనం. ఇలాంటి పూజలు సామరస్యానికి, ఏకత్వానికి ప్రతీకలు" అని తెలిపారు. పండుగలను ఐకమత్యంతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దినానాద్,లక్కన్,ధర్మేందర్,మా అంబి మహిళా సేవా సమితి సభ్యులు,మహిళలు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం

**కలెక్టర్ ప్రతీక జైన్**



**వికారాబాద్, అక్టోబర్ 26(నినాదం ):** ప్రతి మనిషి ఆరోగ్యాంగా ఉంటేనే జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ఆదివారం ఉదయం అనంతగిరిలో తెలంగాణ రన్నర్స్ అసోసియేషన్ మొదటిసారిగా ట్రయిల్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం లో పాలొన్న కలెక్టర్ మాట్లాడుతూ మనిషి జీవితంలో ఆరోగ్యమే ప్రధానమని, దేశ శ్రేయస్సు ఆరోగ్యకరమైన జనాభా పై ఆధారపడి ఉంటుందని తెలిపారు. అనంతగిరి అటవీ ప్రాంతం ఔషధమొక్కలకు నిలయమని, ఇక్కడి గాలి ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరుస్తుందని, ఈ ప్రాంతములో తెలంగాణ రన్నర్స్ అసోసియేషన్ ట్రయల్ రన్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో 1000 మందికి పైగా తెలంగాణ రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. నిర్వాహకులు 5 కె 10కె , 20కె , 32కె రన్ నిర్వహించి పథకాలు బహుకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనంతగిరి ఎకో అర్బన్ పార్క్ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఎంట్రీ గేట్ బాగుందని ప్రశంసిస్తూ, పనులలో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, అడిషనల్ ఎస్ పి రాము నాయక్,డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,తెలంగాణ రన్నర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్ మరియు హరీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎవరికైనా ఆపద వస్తే సమిష్టిగా ఆదుకునేదే సంఘం

**విఎంఆర్ కాపు సేవా సమితి వనభోజనాల కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 26 (నినాదం) :** కుత్బుల్లాపూర్ హెచ్ఎంటి మైదానంలో వి.ఎం.ఆర్ కాపు సేవా సమితి సభ్యులు ఏర్పాటుచేసిన వనభోజనాల కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రముగా విడిపోయేటప్పుడు ప్రాంతాలుగా విడిపోదాం కానీ అన్నదమ్ముల్లాగా కలిసి ఉందాం అన్నాను అని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.తెలంగాణ గడ్డమీద ఏ సంఘం వారైనా మనవారు అనే భావంతో ఉంటారని పేర్కొన్నారు. పేదవారు హోటల్స్ కు వెళ్లే ఆస్కారం ఉండదు కాబట్టి ప్రతి సంఘానికి ప్రత్యేకంగా కమ్యూనిటీ భవనం ఒకటి ఉంటే అక్కడ కూర్చొని మాట్లాడే వెసులుబాటు దొరుకుతుందన్నారు. సంఘం అంటే సంఘానికి సంబంధించిన వ్యక్తికి అనుకోకుండా ఏదైనా ఆపద వస్తే సంఘంలోని సభ్యులందరూ సమిష్టిగా ఆదుకునేది సంఘం అని ఈటెల రాజేందర్ తెలిపారు.మీకు ఏ సమస్య వచ్చినా, ఆపద వచ్చినా, అవసరం వచ్చినా మీ కుటుంబ సభ్యునిగా నేనున్నానని గుర్తుపెట్టుకోవాలనీ సంఘం సభ్యులకు సూచించారు.

# ఘనంగా గ్యార్వి షరీఫ్ ముబారక్ ఉత్సవాలు



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** కూకట్పల్లి డివిజన్ పరిధిలోని ఆస్ బెస్టాస్ కాలనీలో ఆదివారం గ్యార్వి షరీఫ్ ముబారక్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక గ్యార్వి షరీఫ్ ఉత్సవాలని తెలిపారు. గ్యార్వి షరీఫ్ ఉత్సవాన్ని అందరూ సామరస్యంగా జరుపుకునే వేడుక అని, ఎంతో పవిత్రంగా కొలిచే గ్యార్వి షరీఫ్ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో, శాంతి యుతంగా జరుపుకోవాలని తెలిచేయసారు. ఈసందర్బంగా ముస్లిం సోదరులు గాంధీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, ఎండీ ఇబ్రహీం, నరేష్, నాగేశ్వరరావు, చంద్రమోహన్ సాగర్, శివ, సాగర్, మజర్, యూనిస్, అకిమ్,జలీల్, గఫర్, రఫీక్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా

## శ్రీనివాసుల నామదేయ ద్వితీయ వార్షికోత్సవం



**కరీంనగర్, అక్టోబర్ 26(నినాదం):** తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ రెండవ వార్షికోత్సవం 2500 మంది శ్రీనివాస మిత్రులతో ఒకే వేదిక మీద ఒకే నామంతో ఆత్మీయ సమ్మేళనం మహా అద్భుతంగా విజయవంతంగా సలహా మండలి మిత్రులతో శ్రీనివాస్‌రెడ్డి పుట్టూరి ఆధ్వర్యంలో జరిగింది. ఇందులో పాల్గొన్న శ్రీనివాసులు 300కు పైగా రక్తదానం తల సేమియా బాధిత పిల్లల కోసం రక్తదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ అందజేయడం జరిగింది.తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ కే కాకుండా పార్టిసిపెంట్ అయిన ప్రతి ఒక్క శ్రీనివాసునికి వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. బ్లడ్ డొనేషన్ చేసిన వారి కూడా సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది.కార్యక్రమానికి పివిఆర్ ఫంక్షన్ హాల్ లో సేవే మా లక్ష్యం సేవే మా మార్గం, ధర్మరక్షణ మా ధ్యేయం, తలసేమియా బాధిత పిల్లలకు అండగా నిలవడం, శ్రీనివాసులందరిని ఏకం చేసి సమాజంలో తమ వంతు సేవా కార్యక్రమాలు నిర్వహించడం సనాతన ధర్మాన్ని నిలబెట్టడం మరియు విద్యార్థిని విద్యార్థులకు సరస్వతి కటాక్షం పెన్నులు పంపడం, మోటివేషన్ క్లాసులు ఇవ్వడం వారికి ప్రతిభకు పట్టాభిషేకమని విద్యార్థులను సన్మానించడం, ఆలయ దర్శనాలు ఆధ్యాత్మిక చింతన ఇలాంటి పలు కార్యక్రమాలు ఇప్పటివరకు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి పుట్టూరి అధ్యక్షతన సభను నిర్వహించడం జరిగింది.ఇందులో చిలుకూరు బాలాజీ సుందరేశ్వర శివాయం ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఆత్రాం, తాటిచెర్ల హరికిషన్ శర్మ ఎనగందుల శ్రీనివాస్, వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ డైరెక్టర్ రామ ప్రకాష్ 2500 మంది శ్రీనివాస మిత్రులు పాల్గొన్నారు.

## 144.51 కోట్లతో నియోజకవర్గంలోని రోడ్లకు మహర్దశ



**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 26. (నినాదం):** 144.51 కోట్లతో నిర్మల్ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు. పంచాయితీ రాజ్, రోడ్ల అభివృద్ధి పనులు నిర్మల్ నియోజకవర్గానికి హామ్ (హైబ్రిడ్ అన్యూటీ మోడ్) ద్వారా రోడ్ల అభివృద్ధిలో భాగంగా 144.51 కోట్లు మంజూరు అయినట్లు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు తెలిపారు. పంచాయితీ రాజ్ శాఖ ద్వారా 28 రోడ్లకు గాను రూ.69 కోట్లతో 84.4 కి.మీ లు ఇందులో మండలాల వారిగా రోడ్లు,దిలావర్ పూర్ మండలంలో జిన్నీ రోడ్ నుండి కంజర్ రోడ్ వద్దిపల్లి సాంగ్వి రోడ్ నుండి ముజ్గి చిట్యాల నుండి వద్దిపల్లి వయా మాయాపూర్..లోలం నుండి బీరవెల్లి లక్ష్మణ చాంద మండలంలో కంజర్ నుండి బోరిగాం నుండి వంజర్ రోడ్ నుండి మాచాపూర్ పార్పెల్లి నుండి మల్లాపూర్ వయా పార్పెల్లి తందూమక్తాపూర్ నుండి రాచాపూర్ వద్యాల్ నుండి కోరిటికల్ వయా బాబాపూర్ కంజర్.మామడ మండలంలో రోడ్డు నుండి హరినాయక్ తండా మామడ నుండి భీమ్లా నాయక్ తండా న్యూ సాంగ్వి నుండి రోడ్డు వరకు మామడ నుండి కోరిటికల్ రోడ్ నుండి న్యూ సాంగ్వి వయా వెంకటేశ్వర స్వామి ఆలయం.సర్యాపూర్ మండలంలో 222 నుండి దర్యాపూర్ సర్యాపూర్ జి నుండి అంజనీ తండా రోడ్ వయా కన్నె రోడ్ రాంపూర్ నుండి లెంబార్ని,నిర్మల్ రూరల్ మండలం లోకాంతా నుండి ముజ్గి ముక్తాపూర్ నుండి జప్రాపూర్ రోడ్,నిర్మల్ పట్టణంలో మంజులాపూర్ నుండి గాజుల్ పేట్ సారంగాపూర్ మండలంలోరోడ్డు నుండి వైకుంఠాపూర్ వయా కంటక బోరిగాం నుండి వంజర్ వయా గోపిసెర చించోలి బి నుండి వెంగ్వాపేట్ వయా లక్ష్మీపూర్‌సోన్ మండలంలో వెల్మల్ నుండి జెట్టీ రోడ్ రాచాపూర్ కెనాల్ వరకు. 3 రోడ్లకు గాను, 75.51 కోట్లు మంజూరు ఇందులో..పేత 7 రోడ్ నిర్మల్ టౌన్ ( నిర్మల్ టౌన్ లిమిట్స్) నిర్మల్ అప్రోచ్ రోడ్ వయా చించోలి (బి), సాయి నగర్, ధని, జాం, సారంగాపూర్, కౌట్ల బి, స్వర్ణ, రాంసింగ్ తండా, నిర్మల్ వరకు. సిర్గాపూర్ నుండి కౌట్ల రోడ్ వయా సిర్గాపూర్, కాల్వ తండా, కాల్వ, బీరవెల్లి, వంజర్, మలక్ చించోలి. ఈ రోడ్లకు నిధులు మంజూరు అయినట్లు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు, త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

# నీతివంతమైన పాలనకు పట్టం కట్టండి

ప్యానెల్ కు పట్టం కట్టండి బ్యాంకును అభివృద్ధి బాటలో నడిపిస్తాం

మంత్రుల ఆశీస్సులతో మీ ముందుకొచ్చాం

కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం, ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో ప్యానెల్ అభ్యర్థుల గెలుపు కోసం వెలిచాల రాజేందర్ రావు ప్రచారం



**కరీంనగర్, 26(నినాదం):** నవంబర్ 1న జరిగే అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో నీతివంతంగా నిజాయితీగా సేవలందించే తమ ప్యానెల్ అభ్యర్థులకు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పిలుపునిచ్చారు. మంత్రులు పొన్నం ప్రభాకర్ తుమ్మల నాగేశ్వర రావు ఆశీస్సులతో మీ ముందుకు వచ్చామని అర్బన్ బ్యాంకు ఓటర్లు తమ ప్యానెల్ అభ్యర్థులకు పట్టం కట్టాలని కోరారు. అర్బన్ బ్యాంకును అభివృద్ధి బాటలో నడిపిస్తామని రాజేందర్ రావ్ హామీ ఇచ్చారు. కరీంనగర్లోని అంబేద్కర్ స్టేడియం, ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో ఆదివారం ఉదయం అర్బన్ బ్యాంక్ ప్యానెల్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ వెలిచాల రాజేందర్ రావు మార్నింగ్ వాక్ నిర్వహించారు. రాజేందర్‌రావు వెంట ప్యానెల్ అభ్యర్థులు సైతం పాల్గొన్నారు. అర్బన్ బ్యాంకు ఓటర్లు, వాకర్స్, వివిధ వర్గాలకు చెందిన ప్రజలను ఆకట్టుకునే రీతిలో ప్రచార నిర్వహించారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. అర్బన్ బ్యాంకు ఓటర్లను ఆకట్టుకుంటూ విధిగా ఆలోచించవలసి విధిగా ఓటు వేసి గెలిపించాలని రాజేందర్ రావు కోరారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున వాకర్లు..అర్బన్ బ్యాంకు ఓటర్లు వివిధ వర్గాలకు చెందిన ప్రజలు ప్యానెల్ కు మద్దతు ప్రకటించారు. రాజేందర్ రావు బలపరుస్తున్న ప్యానెల్ కు ఓట్లు వేసి గెలిపిస్తామని స్పష్టం చేశారు. వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ, నిజాయితీగా నీతిమంత మైన సేవాభావంతో పనిచేసేందుకు ముందుకొచ్చిన తమ ప్యానెల్ అభ్యర్థులకు అర్బన్ బ్యాంకు ఓటర్లు.. వాకర్స్ మద్దతు తెలపాలని కోరారు. రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సహకార వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, విప్ ఆది శ్రీనివాస్ ఆశీస్సులు తీసుకొని ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అర్బన్ బ్యాంక్ లో అవినీతి రహితంగా సేవలందించడమే తమ ప్యానెల్ అభ్యర్థుల లక్ష్యమని పేర్కొన్నారు. అర్బన్ బ్యాంకును పూర్తిగా సంస్కరిస్తామని, ఎలాంటి అవినీతికి తావు లేకుండా సేవలందించేలా పాలక వర్గంతో పని చేయిస్తానని రాజేందర్ ర్ రావు హామీ ఇచ్చారు. గతంలో కొందరి వల్ల అవినీతి ఆరోపణలు వచ్చాయని బ్యాంకు పై ఎలాంటి మచ్చ లేకుండా చూసే బాధ్యత తాను తీసుకుంటానని స్పష్టం చేశారు. తమ అభ్యర్థుల వ్యక్తిత్వము ఆ నుభ వం ఆయా పనితీరే తక్కెం గుణగణాలను అన్నింటిని పరిశీలించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాజేందర్రావు కోరారు. అర్బన్ బ్యాంకులో డిపాజిట్లను ఇప్పుడున్న దాని కంటే మూడింతలు పెరిగేలా ప్రత్యేక కృషి చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా బ్యాంకును పూర్తిగా డిజిటలైజేషన్ చేసి ఖాతాదారులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా వెంట వెంటనే పనులు జరిగేలా చూస్తామన్నారు. మాల వెంకట రవీందర్ రెడ్డి, ఇ లక్ష్మణ్ రాజు, అనురాసు కుమార్, వజీర్ అహ్మద్, ఉయ్యాల ఆనందం, చింతం శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, మన్నె అనంత రాజు, మునిపల్లి ఫణిత, దామెర శ్రీలత పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి సహకరించండి



**జమ్మికుంట, అక్టోబర్ 26 (నినాదం) :** జమ్మికుంట మండలంలోని జగ్గయ్య పల్లె గ్రామ శివారులో గల నిర్మించ తలపెట్టిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి నిధులు అందించి సహకరించాలని హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబుకు వినతి పత్రం అందజేసిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ చైర్మన్ పూదరి శివకుమార్ గౌడ్. ఈ సందర్భంగా రేణుక శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ, సుమారు 60 సంవత్సరాల క్రితం నిర్మించిన రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని ప్రణవ బాబును కోరినట్లు తెలిపారు. జమ్మికుంట మండలంలోని రంగమ్మ పల్లె మాచనపల్లి ఆబాది జమ్మికుంట కేశవాపూర్ జగ్గయ్య పల్లె పెద్దంపల్లి గ్రామాల గౌడ కులస్తులందరూ కూడా ఈ ఆలయంలోని ప్రతి సంవత్సరం అమ్మవారి బోనాలు నిర్వహించడం జరుగుతుందని ఇక్కడ సరైన సదుపాయాలు లేకుండా ఉన్నాయని ఎల్లమ్మ తల్లి బోనాల సమయంలో సుమారు 500 నుండి 1000 మంది గౌడ కులస్తులు ఇక్కడ బోనాలు పట్నాలు నిర్వహిస్తారని ఆమె పేర్కొన్నారు. గతంలో ఎంతోమంది ప్రజా ప్రతినిధులను కలిసి ఆలయ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని కోరినప్పటికీ ఎవరూ సహకరించలేదని మీ ఆధ్వర్యంలో నిధులు మంజూరు చేసి గౌడ కులస్తుల చిరకాల కోరికను నెరవేర్చాలని వారు ఈ సందర్భంగా ప్రణవ్ బాబును కోరినట్లు తెలిపారు. జమ్మికుంట కరీంనగర్ ప్రధాన రహదారిపై రంగమ్మ పల్లె జగ్గయ్య పల్లె గ్రామాల మధ్యలో రోడ్డు పక్కన ఉన్న ఈ ఆలయ అభివృద్ధి చేస్తే ఈ రోడ్డుపై ప్రయాణం చేస్తే ప్రయాణికులకు అందుబాటులో ఉంటుందని ఆలయ నిర్మాణం చేస్తే అక్కడ కరెంటు సౌకర్యం మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. గౌడ కులస్తుల ఆకాంక్షలు దృష్టిలో పెట్టుకొని ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి సహకరించాలని కోరగా తప్పకుండా మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు కొంతమంది గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

-బాలానగర్‌లో కొనుగోలు కేంద్రం ప్రారంభం




**వేములవాడ, అక్టోబర్ 26(నినాదం) :** రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు అన్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు వేములవాడ పట్టణం బాలనగర్ గ్రామంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ తో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోలు జరగాలని, రైతులను ఎవరైనా ఇబ్బంది పడితే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. అవినీతికి పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి రైతు కష్టం ఫలించేలా చర్యలు కొనసాగుతున్నాయని, రైతు సంతోషంగా ఉండడమే తెలంగాణ అభివృద్ధికి మూలం అని పేర్కొన్నారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగర%శీ% వెంకటస్వామి, డైరెక్టర్లు ఖమ్మం గణేష్, కత్తి కనకయ్య, విద్యాసాగర్ ,పరశురాం నాయకులు కూరగాయల కొమరయ్య, సంఘ స్వామి యాదవ్, తోట రాజు, పులి రాంబాబు, అన్నారం శ్రీనివాస్, పుల్కం రాజు, పీర్ మహమ్మద్, దాడి మల్లేశం, అంబాటి చందు, సాయిని అంజయ్య, కుతాడి రాజేశం, కొక్కుల బాలు, కొండ శేఖర్, నాగుల విష్ణు, రమేష్, గంటల ప్రకాష్, బాబున్, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భీమేశ్వరాలయంలో భక్తుల రద్దీ



**వేములవాడ, అక్టోబర్ 26(నినాదం) :** ప్రముఖ పుణ్య క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి అనుబంధ ఆలయం భీమేశ్వరాలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. కార్తీక మాసం పురస్కరించుకుని వివిధ ప్రాంతాల నుండి వేములవాడకు తరలి వచ్చిన భక్తులు భీమేశ్వరాలయంలో కోడె మొక్కు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజన్న ఆలయంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్న నేపథ్యంలో భక్తులకు తాత్కాలికంగా భీమేశ్వరాలయంలో ఏర్పాట్లు చేసిన విషయం తెలిసింది. ఈ క్రమంలో భక్తులు స్వామివారికి సమర్పించాల్సిన మొక్కులను భీమేశ్వరాలయంలో చెల్లించుకున్నారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణంలో సందడి నెలకొంది.

## నూతన వస్త్రపుష్పాలంకరణ కార్యక్రమాల్లో పాల్గొన్న పాడి ఉదయ్ నందన్ రెడ్డి



**జమ్మికుంట, అక్టోబర్ 26 (నినాదం):** వీణవంక గ్రామంలో రెడ్డి రాజుల భాస్కర్ జ్యోతి దంపతుల కూతురు సాత్విక, రాయిశెట్టి శ్రీనివాస్ రాధ దంపతుల కూతురైన అక్షయ నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన యాప్ టీవీ సీఈవో పాడి ఉదయ్ నందన్ రెడ్డి. ఉదయ్ నందన్ రెడ్డి ఎక్కడ ఉన్నా కన్న ఊరు పైన మమకారంతో గ్రామానికి ఎప్పుడు వచ్చిన తనను ఆహ్వానించిన వారి ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలు తెలుసుకొని వారికి అండగా నిలబడడమే ఉదయ్ నందన్ రెడ్డి నైజం. యాప్ టీవీ సీఈవోగా బిజీగా ఉన్నప్పటికీ తనను నమ్ముకున్న వారికోసం తన పనులను సైతం పక్కనపెట్టి ఇలాంటి కార్యక్రమాలకు హాజరై వారిని ఆశీర్వదించడం ఆయనకు మాత్రమే సాధ్యమని ఆయన అభిమానులు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దాసారపు ప్రభాకర్, మేకల సమ్మిరెడ్డి, అమృత ప్రభాకర్, మంతెన శ్రీధర్, తాళ్ల పెల్లి కుమారస్వామి, సమీన్ల చిట్టి, తొట్ల రాకేష్, దాసరపు చందు, అశోక్, లోకేష్, వంశీకృష్ణ, సిరిగిరి రాజశేఖర్, పస్తం కుమార్, రెడ్డి రాజుల సమ్మయ్య, రవి, కూర రాజిరెడ్డి, మర్రి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# దర్జాగా డ్రైనేజీని కబ్జా చేసి భవన నిర్మాణం

-రోడ్డుపైనే మురికి నీరు

ఇబ్బందుల్లో ప్రయాణికులు

**జమ్మికుంట, అక్టోబర్ 26 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని శివాలయం ఎదురుగా గల ఓ ప్రైవేట్ ఆసుపత్రి నిర్వాహకుడు దర్జాగా ఆ ప్రాంతంలో ఉన్న డ్రైనేజీని పూర్తిగా కబ్జా చేసి దాని నుండి భవన నిర్మాణం చేపడుతున్నారు. డ్రైనేజీ ని కబ్జా చేయడంతో ఆ మార్గంలో ఉన్న మురికి నీరు అంతా రోడ్డుపైకి వచ్చి చెరువును తలపించేలా ఉంది. ప్రతినిత్యం ఆ మార్గం గుండా వందలాది మంది ప్రజలు విద్యార్థులు శివాలయం తో పాటు పాఠశాలకు ఆసుపత్రికి వెళుతూ ఉంటారు. అంతేకాకుండా భవన నిర్మాణానికి సంబంధించిన సామాగ్రిని సైతం ఎలాంటి అనుమతులు లేకుండా రోడ్డుపైనే పెట్టడం వల్ల వాహదారులు ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. గత కొద్ది మాసాలుగా ప్రవేట్ ఆసుపత్రి నిర్వాహకుడు తన భవన నిర్మాణాన్ని డ్రైనేజీని కబ్జా చేసి నిర్మాణం చేపడుతున్నప్పటికీ మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి.

**అధికారుల పర్యవేక్షణ లోపం..**

బిజెపి నాయకులు దొంతర వేన రమేష్ యాదవ్ పట్ల బిజెపి నాయ కులు దొంతర వేన రమేష్ యాదవ్ అ ధికారుల పనితీరు పట్ల అసహనం వ్య క్తం చేశారు. ప్రతిని త్యం ఆ మార్గం గుండా వెళ్లే ప్రయా ణికులు సైతం భవన నిర్మాణానికి సంబంధించిన వస్తువులు రోడ్డుపైనే పడడం వల్ల పిల్లలు ఆసుపత్రికి వచ్చే తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా మునిసి పల్ అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



జమ్మికుంట పట్టణ నడిబొడ్డులో ఉన్న కొం దూరు కాంప్లెక్స్ లో ఎలాంటి అనుమతి లేకుం డా డ్రైనేజీ కోసం ఏర్పాటుచేసిన కాల్వను పూర్తి గా మూసివేసి ఒక ప్రైవేటు ఆసుపత్రి నిర్వా హకుడు యదేచ్ఛగా భవన నిర్మాణం చేపడుతు న్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం

**పరిశీలించి చర్యలు తీసుకుంటాం టిపిఓ**



కాగా ఈ విషయంపై జమ్మికుంట మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీధర్ ను వివరణ కోరగా తమ దృష్టికి వచ్చిందని సోమవారం ఆ స్థలాన్ని పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాలాలను ఆక్రమించి అక్రమ నిర్మా ణాలు చేస్తే ఎవర్ని ఉపేక్షించేది లేదని ఆయన తెలిపారు.

## అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

-జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్


-అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ పట్టివేత




**జమ్మికుంట, అక్టోబర్ 26 (నినాదం) :** ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడు తెలిపారు. ఆదివారం ఉదయం ఎలాంటి అనుమతులు లేకుండా మూడు ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుక ను తరలిస్తున్న కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన పుల్ల సురేష్ నెహ్రూ ప్రశాంత్ దండే బోయిన రాజు బొచ్చు రాజకుమార్ బొచ్చు వెంకటయ్యలపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. అలాగే ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అర్ధరాత్రి లారీ ద్వారా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వీరమల్ల వినయ్ మడగొని అశోక్ వీరిని ఆర్గనైజ్ చేస్తున్నేస్తున్న జమ్మికుంట గ్రామానికి చెందిన జక్కెన సదానందం లపై కేసు నమోదు చేసినట్లు సిఐ పేర్కొన్నారు.

**అధికారులు హెచ్చరించిన ఆగని ఇసుక రవాణా..**

ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సంబంధిత శాఖ అధికారులు హెచ్చరించినప్పటికీ చట్టం మా చట్టం అంటూ కొంత మంది తమకున్న పలుకుబడిని ఉపయోగించి సమయ పాలన పాటించకుండా ప్రతిరోజు అర్ధరాత్రి తర్వాత లారీల ద్వారా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమ రవాణా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి లక్షలాది రూపాయలు గండి కొడుతున్నారు. ఈ విషయంపై ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిని ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇసుక రవాణాను అడ్డుకుంటే లారీ తో తొక్కిస్తామని బెదిరింపులకు గురి చేస్తున్నట్లు స్థానిక ప్రజాప్రతినిధి ఒకరు తెలిపారు. ఆదివారం అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీని ఆపి ప్రశ్నించినందుకు పరోక్షంగా ఒక ప్రజాప్రతినిధిని ఇసుక రవాణా చేస్తున్న స్థానికుడు బెదిరించినట్లు తెలిసింది. ఆ ప్రజా ప్రతినిధి ఫిర్యాదు మేరకే పోలీసులు రంగ ప్రవేశం చేసి లారీని పోలీస్ స్టేషన్కు తరలించినట్లు సమాచారం. ఈ అక్రమ ఇసుక రవాణాకు తెరలేపిన వారి పూర్తి వివరాలు వారు చేస్తున్న అక్రమాలపై త్వరలో నినాదం మరిన్ని కథనాలను ఆధారాలతో సహా అందించనుంది.



## మోడ్రన్ కబడ్డీకి విశేష స్పందన




**జమ్మికుంట, అక్టోబర్ 26 (నినాదం):** మోడ్రన్ కబడ్డీ రాష్ట్రస్థాయి సమావేశం ఆదివారం జగిత్యాల పట్టణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోడ్రన్ కబడ్డీ రాష్ట్ర అధ్యక్షుడు (ఫౌండర్) డా. కుంభం రాంరెడ్డి హాజరు కావడం జరిగిం ది. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు తోపాటు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొ న్నారు.ఈ సందర్భంగా సంపత్ రావు మాట్లాడుతూ పురాతన కాలం నాటి నుండి కబడ్డీ ఆట గ్రామీణ ప్రాంతాలల్లో ఎంతో ప్రముకంగా వుండే దని అన్నారు. ప్రాశ్చత్య సంస్కృతిలో పడి మన సంస్కృతి, సాంప్రదయ ఆటలను మర్చిపోతున్న తరుణంలో మోడ్రన్ కబడ్డీ లాంటి ఆటల ద్వారా మళ్ళీ పూర్వ వైభవం వస్తుందని సంపత్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ తరానికి అనుకూల మైన విధం గా మోడ్రన్ కబడ్డీని రూపొందించారని కితాబిచ్చారు. రాబోయే రోజుల్లో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అనేక మంది క్రీడాకారులను తయారు చేయడం కోసం ప్రయత్నిస్తామని సంపత్ రావు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు కుంభం రామ్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు సంప త్ రావు ప్రధాన కార్యదర్శి మా ఉనూరి అంజయ్య, సింగిరెడ్డి తిరుపతి పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం రచనల్లో ప్రతి బింబించాలి



**కరీంనగర్, అక్టోబర్ 26 (నినాదం):** యువరచయితలు ,కవులు,కవయిత్రులు సామాజిక న్యా యం కోసం సాహిత్యాన్ని సృష్టించాలని మాజీ బి.సి. కమీషన్ చైర్మన్ బి.ఎస్.రాములు పిలుపునిచ్చారు.తాను దేశమంతా పర్యటించి ప్రత్యామ్నాయ సాహిత్య సృష్టితో ప్రజా ఉద్యమాలను నిర్మించానని తెలిపారు.దళిత బహుజ నులు చైతన్యవంతులై రాజ్యాధికారం చేపట్టిన నాడే సామా జిక న్యాయం సాధ్యపడుతుందని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భారతీయ సాహిత్యం అనువాద ఫౌండేషన్ సౌజన్యంతో విమలా సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రముఖ కవి డా.బిక్కి కృష్ణ అధ్యక్షతన రెండు పుస్తకాల ఆవిష్కరణల సభ జరిగింది.ఈ సందర్భంగా బి.ఎస్.రాములు రాసిన "అఖిల భారత పర్యటన,మామిడి పెల్లి ఇంద్రాణి రాసిన"ఇంద్ర-కమలం పుస్తకాలను బైస దేవదాస్,బి.ఎస్.రాములు ఆవిష్కరించారు. ఇంద్రాణి చిన్న వయసులోనే అద్భుత కవిత్వం రాశారని అతిథులు కొనియాడారు.సరళమైన భాషతో, వస్తువైవిధ్యంతో సరికొత్త అభివ్యక్తి తో ఇంద్రాణి అద్భుత కవిత్వం రాశారని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సాహితీవేత్తలు సంగిశెట్టి శ్రీనివాస్,డా.జెల్లి విద్యాధర్,నారగోని,బైస దేవదాస్, డా. అనంతభద్మనాభరావు ,ముద్దా శ్రీనివాసరావు ,కవయిత్రులు జ్వలిత,జాజుల గౌరి,డా.రాధా కుసుమ, తదితరులు పాల్గొని ప్రసంగించారు.బి.ఎస్.రాములు ఎందరో దళిత బహుజన యువతీ యువకులను కవులుగా, కథారచయితలుగా తీర్చి దిద్దిన ప్రత్యామ్నాయ సాహిత్యోద్యమ నిర్మాతగా,బహుజన తాత్విక సిద్ధాంత కర్తగా అతిథులు అభివర్ణించారు.యువ కవయిత్రి ఇంద్రాణి "ఇంద్ర కమలం" కవితా సంపుటిలో అనేక అంశాలపై,అధునాతన ప్రతీకలతో సహజ భావోద్వేగాలతో అద్భుత కవిత్వం పండించారన్నారు.బి.ఎస్.రాములు,మరెందరో సహకారం వల్లనే తాను కవయిత్రిగా వెలుగులోకొచ్చానని,తన కుటుంబసభ్యులు సహకారం వల్లనే కవయిత్రిగా మారానని తెలిపారు.ఈ సందర్భంగా అతిథులతో పాటు గ్రంథ రచయితలను ఘనంగా సన్మానించారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**జమ్మికుంట, అక్టోబర్ 26 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని గౌతమి హైస్కూల్లో 1996- 97 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకచోట కలుసుకున్నారు.గౌతమి స్కూల్ 1996-97 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ గురువులైన రాజిరెడ్డి కరుణాకరరెడ్డి ,విజయభాస్కర్ ,రమణారెడ్డి అశోక్ ,చంద్ర మోహన్ లను సన్మానించారు. చిన్నతనంలో విద్యార్థులు గడిపిన మధుర అనుభూతులను గుర్తుకు తెచ్చుకొని ఒకరికొకరు ఆప్యాయ ఆలింగనం చేసుకొని సంతోషంగా గడిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆనాడు గురువులు చెప్పిన చదువుతో మా జీవితాలు ఈ స్థాయికి వచ్చాయని వారి ఆశీస్సులతోనే మంచి స్థానంలో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, అశోక్ రవి ,సురేష్, సతీశ్, శ్రీనివాస్ సలీం తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహాన్ని నింపిన జిల్లా సైక్లింగ్ ఎంపిక పోటీలు



**కరీంనగర్, అక్టోబర్ 26 (నినాదం):** సైక్లింగ్ చేయడం వలన ఎన్నో లాభాలు చేకూ రుతాయని ముఖ్యంగా ఆరోగ్యకరమైన జీవి తాన్ని గడుపుతారని బిళ్ళ కోటేశ్వర్, కొత్త పల్లి సీఐ కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసి యేషన్ ప్రతినిధులు డాక్టర్ కెప్టెన్ బి మ.మధుసూదన్ రెడ్డి , కార్యదర్శి సురభి వేణుగోపాల్, ప్రతినిధులతో కలిసి స్థానిక శాతవాహన విశ్వవిద్యాలయంలో నిర్వహించిన టువంటి జిల్లా స్థాయి సైక్లింగ్ ఎంపిక పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, సైకిల్ క్రీడకు చాలా ప్రత్యేకత ఉన్నదని, సైక్లింగ్ చేయడం వలన ఆరోగ్యంగా ఉండటమే కాకుండా పరోక్షంగా సమాజానికి సేవ అందించగలుగుతామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా కాలుష్యం మహమ్మారి భయభ్రాంతులకు గురి చేస్తున్నదని ఆలోచించే అటువంటి విషయమని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి చేయూతనివ్వాలని కృషి చేయాలని కోరారు. అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, నేడు నిర్వహించినటువంటి అండర్ 14, అండర్ 16, అండర్ 18, 21 సంవత్సరాలకు పైగా బాల బాలికలకు పోటీలను నిర్వహించడం జరిగినది మరియు అపూర్వ స్పందన వచ్చినదని చెప్పారు.ఈ పోటీలలో ఎంపికైన విద్యార్థులు క్రీడాకారులు నవంబర్ 1, 2 రంగారెడ్డి సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని అంబీటస్ పాఠశాలలో రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ ను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఎంపికైన క్రీడాకారులకు జిల్లా కేంద్రంలో శిక్షణ ఇప్పించబడునని, రాష్ట్రస్థాయి పోటీలలోను కరీంనగర్ జిల్లా కీర్తి పతాకాన్ని ఎగురవేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పాఠశాలల యజమాన్యాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాము కాటుతో చిన్నారి మృతి



**వేములవాడ, అక్టోబర్ 26(నినాదం) :** పాము కాటుతో 18 నెలల చిన్నారి మృతి చెందిన సం ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన చేకూట సుమలత, రమేష్ దంపతుల 18 నెలల కూతురు వేదాన్షి శనివారం రాత్రి ఇంటి ముందు ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు పాము కాటు వేసింది. చిన్నారి గట్టిగా ఏడవడంతో పాప వద్దకు తన తల్లి వెళ్లి చూడగా కాలి వేళ్ల వద్ద రక్తస్రావం గమనించింది. ఏదో విష పురుగు కుట్టిందని నిర్ధారణ చేసుకొన్నా తల్లి హుటాహుటిన వేములవాడ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో ఎల్లారెడ్డిపేట ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించింది. పాప తండ్రి రమేష్ ఉపాధి నిమిత్తం గత ఆరు నెలల క్రిందట జీవనోపాధి కోసం దుబాయ్ వెళ్ళాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు చందుర్తి ఎస్సై రమేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. చిన్నారి మృతితో గ్రామంలో తీరని విషాదం నెలకొంది.

# రైతులకు తుఫానులతో అపార నష్టం

**కొనుగోలు కేంద్రాలలో ఎక్కడి ధాన్యం అక్కడే తడిసి ముద్దయి మొలకలు ఎత్తుతుంది**

**అయోమయ స్థితిలో రైతన్నలు**

**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 26(నినాదం) :** అకాల తుఫానులతో రైతులకు అపారం నష్టాన్ని మిగిల్చింది. ఒకపక్క భారీ వర్షాలు మరో పక్క ధాన్యం కొ నుగోలు సెంటర్లలో పేరుకుపోయిన ధాన్యాన్ని కొనుగోలు చేసే దిక్కులేక యావత్ రైతాంగం తీవ్రఆందోళ నలో మునిగి తేలుతున్నా రు. గత నెల రోజులుగా వరికోతలు ప్రా రంభించిన రైతన్న కోసిన వరి ధాన్యాన్ని ధా న్యం కొనుగోలు కేంద్రా ల్లో పోశారు. అదేసమయంలో కోయకుండా పొలాల్లోనే మిగిలిన వ రిచేలు భారీ వర్షాలకు అడ్డంపడి తీవ్రనష్టం వాటిల్లుతోంది. జిల్లాలో అంతటా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ప్రభు త్వం నల్లగొండ జిల్లా ఇంకా కొన్ని మండలాల వ్యాప్తంగా వ్యాప్తంగా ఇప్ప టివరకు ధాన్యం కొనుగోలు ప్రా రంభించక పోవడం రైతులను ఆందోళ న గురిచేసే అంశంగా వ్యక్త మవు తోంది. తాము ధాన్యం పోసి సు మా రు పక్షం రోజులు దాటు తోందని ఇప్పటి వరకు ధాన్యం కాంటాలు ప్రారంభం కాలేదని రైతులు అంటున్నా రు. వరి ధాన్యం తేమ శాతం కోసం ఆర బోయడం సాయంత్రానికల్లా భారీ వర్షాలు రావడంతో ఆరబోసిన ధా న్యాన్ని కుప్పలుగా చేయ డం భారంగా మారిందని రైతులు అంటున్నా రు. ఏక్షణాన భారీ వ ర్షం వస్తుందో ఎ ప్పుడు ఎండ వస్తుందో తెలియని ప రిస్థితి నెలకొ న్నాయని ఇలాంటి పరిస్థితులు ఉన్న దృష్ట్యా అధికారులు తక్షణమే కాంటాలు ప్రారంభించాల ని రైతుల కోరుతున్నారు. ఖరీఫ్ ఆరంభ కాలంలో వర్షాలు లేక ఇబ్బందులు పడ్డ రైతాంగానికి పం ట చేతికి వచ్చే సమయానికి వర్షా లు శాపంగా మారాయని రై తులు అంటున్నారు . ఇప్పటికే పత్తి చేను వర్షార్పణం కాగా వరి చే లు కూడా భారీ వర్షాలకు నేల వాలాయి. అడ్డంపడిన వరిచేలపై నుండి నీటి ప్రవాహం వెళ్లడంతో వరిచేలన్నీ నీట తడిసిన ముద్ద య్యా యి. దాదాపు నెల రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కు రుస్తుండ డంతో అన్నదా తలకు ఏం చేయాలో అర్థం కాని పరిస్థితు లు నెలకొన్నా యి. కనీసం తడిసిన ధాన్యాన్ని ఆరబెట్ట డానికి కూడా వర్షాలు కురుస్తు న్నాయి. ప్రభుత్వం తక్షణమే వర్షాల వ ల్ల నష్టపోయిన పత్తి చేలకు వరిచేల కు నష్టపరిహారం అందించే దిశగా స్పందించాలని యావత్ రైతాంగం కోరుతోంది. గతంలో ప్రకృతి బీభత్సం ఏర్పడినప్పుడు అ ప్పట



ికి అ ప్పుడే పంట నష్టం అంచనా వేసి కనీసం రైతులకు ఎం తో కొంత ఆర్థిక సహాయం అందించే వారిని ప్రస్తు తం మాత్రం ఇప్ప టివరకు పంట నష్టం అంచనాగు అధికారులు ప్రయత్నించకపోవ డం విచారక రమని రైతులు అంటున్నారు. ఇప్పటికైనా ధాన్యం కొ నుగోలు సెంటర్లలో ధాన్యం తూకాలు ప్రారంభిం చాలని వర్షం వల్ల నష్టపోయిన రై తాంగానికి నష్టపరిహారం అందించే దిశగా అధికా రులు ముందుకు రావాలని రైతుల కోరుతున్నారు. తుఫాన్లకు నష్టపోయిన కింద పడి పోయిన పొలాలను నేటికీ ఏ అధికారులు ప్రాథమిక అంచనాలకు కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కాళేశ్వరంలో కార్తీక సందడి



**మహాదేవపూర్ అక్టోబర్ 26, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం లో కార్తీక మాసం సందడి ప్రారంభమైంది. కార్తీక మాసం ఆదివారం కావడంతో వివిధ ప్రాంతాల నుండి కాళేశ్వరం చేరుకున్న భక్తులు పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి అభిషేకాలు, శుభానంద దేవి ఆలయంలో అర్చనలు, ఆలయ ఆవరణలో ఉన్న ఉసిరి చెట్టు కింద లక్ష వత్తి దీపాలను వెలిగించారు. ఆలయంలో ప్రతిరోజు సాయంత్రం లక్ష పత్రి పూజలను నిర్వహిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుండా ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు.

# వివాహ వేడుకల్లో మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 26 (నినాదం) :** హైదరాబాద్ లో మాజీ మంత్రి సోదరుడు కుమారుని వివాహానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి సోదరుడి కుమారుని వివాహం ఆదివారం జరిగింది. ఈ వివాహానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హైదరాబాదులో చీమర్ల అమరావతి, మధుసూదన్ రెడ్డి ల కుమార్తె మేఘన, దిలీప్ ల వివాహానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత




**జాతీయ యోగ మాస్టర్ వావిలాల కిష్టయ్య**

**మహాముత్తారం, అక్టోబర్ 26(నినాదం):** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా గుర్తించాలని జాతీయ యోగ మాస్టర్ వావిలాల కిష్టయ్య అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం పెగడపల్లి గ్రామంలో ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్దాలు, యువత చెడు అలవాట్లపై ఆయన అవగాహన సదస్సు, 2కె రన్ నిర్వహించారు. పెగడపల్లి ఆశ్రమ పాఠశాల వద్ద 2కె రన్ ను కాటారం మార్కెట్ డైరెక్టర్ జాటోత్ రాజారాం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ వంశీ రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల వాతావరణంతో పాటు భూమి కలుషితమవుతుందన్నారు. తద్వారా భవిష్యత్ తరాలపై చెడు ప్రబావం చూపుతుందన్నారు. యువత మద్యపానం దూమపానం వల్ల చెడు వ్యసనాలకి లోనై తమ బంగారు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని వివరించారు. యువత తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. అనంతరం 2కె రన్ లో ప్రథమ బహుమతి రాహుల్, ద్వితీయ బహుమతి పుల్యాల నాగరాజు, తృతీయ బహుమతి గుమ్మడి కార్తీక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రామగిరి రాజయ్య, లచ్చిరాం నాయక్, వీరన్న, మల్లన్న, జాటోత్ శ్రీరామ్ నాయక్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండలఅధ్యక్షులు రాజు, ఖరాబర్ రాజు, వావిల్ల రవి, అరున్, సంజీవ్, శ్రీనివాస్, అశోక్, రాకేష్, గుగులోత్ జెపాల్, బోర్లగూడెం వంశీ తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా కార్తీక వనభోజనాలు



**చింతపల్లి, అక్టోబర్ 26(నినాదం) :** మండలంలోని శ్రీ హరిహర క్షేత్ర సమీపంలోని తోటలో ఆదివారం తెరటుపల్లి గురునాథం విద్యావతి దంపతుల ఆధ్వర్యంలో కార్తీక మాస వన భోజనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ దామోదర స్వామి వారి పూజాకార్యక్రమాన్ని ఉసిరి చెట్టుకింద మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో శ్రీ లలితా సహస్ర నామావాళి, శ్రీ లింగాష్టక పఠనం చేశారు. అనంతరం వన భోజనాలు చేశారు. ఈ వేడుకల్లో శ్రీ హరిహర క్షేత్ర ఆలయ వ్యవస్థాపకులు కావేటి యాదమ్మ ఫకీరా, చెట్లపల్లి సత్యనారాయణ, బాద నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# అందరివాడు రామ్మూర్తి యాదవ్

**మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి**



**మిర్యాలగూడ అక్టోబర్ 26(నినాదం):** మిర్యాలగూడ డివిజన్ మాడుగులపల్లి మండల కేంద్రంలో చలకుర్తి శాసనసభ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కీ.శే గుండెబోయిన రాంమూర్తి యాదవ్ విగ్రహాన్ని సిఎల్పి మాజీ నాయకులు, మాజీ మంత్రి, రామ్మూర్తి మిత్రుడు కుందూరు జానారెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఆయన సేవలను స్మరించుకున్నారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో నాగార్జున సాగర్, మిర్యాలగూడ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్, బిఆర్ఎస్ మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఇతర కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు వారికి ఘన నివాళులు అర్పించి వారి సేవలను స్మరించుకున్నారు.

# పెద్దతూండ్లలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీ ఎన్నిక



**మల్హర్ అక్టోబర్ 26(నినాదం):** తెలంగాణ రాష్ట్ర ఐటీ, వాణిజ్యం ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాలమేరకు మరియు డివిజన్ అధ్యక్షులు చీమల సందీప్ సూచన మేరకు మలహార్ రావు మండలం పెద్ద తూండ్ల గ్రామంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం క్రాంతి ఆధ్వర్యంలో ఆదివారం యూత్ కాంగ్రెస్ పెద్ద తూండ్ల నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. పెద్దతూండ్ల యూత్ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ అధ్యక్షులు మద్దుల లక్ష్మణ్ ఉపాధ్యక్షులు అడ్డూరి శివ, ప్రధాన కార్యదర్శి జక్కుల రవితేజ, మరియు మంత్రి అక్షయ, కార్యదర్శి బొబ్బిలి వినయ్, మరియు బియ్యని విష్ణు, కోశాధికారి జంగ రాజశేఖర్ అధికార ప్రతినిధి ఓరుగంటి నాగరాజు ప్రచార కమిటీ కన్వీనర్ గిట్ల విద్యసాగర్ రెడ్డి లనుఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహర్ రావు,,ప్యాక్స్ ఛైర్మెన్ ఇప్ప మొండయ్య ,ఆడువాలపల్లి మాజీ సర్పంచ్ రాజు నాయక్ , బండారి నరసింగరావు, జక్కుల వెంకట స్వామి ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మంత్రి రాజ సమ్మయ్య ,కాంగ్రెస్ నాయకులు బండ విష్ణువర్ధన్ రెడ్డి, తాళ్ళ రవీందర్ రెడ్డి, అజ్మీరా రాజు నాయక్, ఆడువాల శ్రీనివాస్, జక్కుల రమేష్,బియ్యని రాజమౌళి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 20 కొనసాగుతున్న అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



**కోదాడ, అక్టోబర్ 26(నినాదం):** తెలంగాణ శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి సూచనలతో 58 రోజులపాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా 20వ రోజు శుక్రవారం 415 పైగా అయ్యప్ప మాలదారులు పాల్గొని బిక్షను స్వీకరించారు. అత్యంత నిష్ఠతో అయ్యప్ప మాలదారులు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి దాతలు సహకారం అందించాలని ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు గురు స్వామి కోరారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి వాసు గురుస్వామీ,ఈదుల యాదగిరి, గోళ్ళ పున్నయ్య, పాలిక నరసింహారావు, గాదం శ్రీను,తోకల మహేష్ కొండపల్లి కిషన్ రావు, తదితరులు పాల్గొన్నారు

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**ఏఎస్ఐ ఎంఏ ఘఫార్**



**మిర్యాలగూడ అక్టోబర్ 26(నినాదం):** ప్రజలు ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాలకు, గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని టూ టౌన్ ఎఎస్ఐ ఎం.ఎ.ఘఫార్ కోరారు. స్థానిక ఎన్ఎస్పి క్యాంపులో రాజీవ్ స్టేడియం ముందు ప్రజలు, యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ మత్తుపదార్థాలకు బానిసై ఆర్థికంగా, ఆరోగ్యపరంగా నష్ట పోవద్దన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాలు ఎవరైనా విక్రయిస్తే, వినియోగిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. మత్తు రహిత మిర్యాలగూడగా తీర్చి దిద్దేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో హెడ్ కాన్స్టేబుల్ డి.భిక్కునాయక్, కాన్స్టేబుల్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ జాబ్ మేళాలో ప్రభుత్వ యంత్రాంగ భాగస్వామ్యం తగునా..!

**యువతను మభ్య పెట్టేందుకే ప్రైవేట్ జాబ్ మేళాలు**

**ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా**

**యువతనుధోఖా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**ప్రశ్నించిన నిరుద్యోగులపై అక్రమ కేసులు లాఠీల దెబ్బలు**

**రానున్న రోజుల్లో కాంగ్రెస్కు బుద్ధి**

**చెప్పాలని యువతకు మాజీ ఎమ్మెల్యే బొల్లం పిలుపు**



**కోదాడ, అక్టోబర్ 26(నినాదం):** అసెంబ్లీ ఎన్నికల్లో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని యువతను నమ్మబలికి జాబు క్యాలెండర్ ప్రకటించిఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఉద్యోగాలు భర్తీ చేయకుండా అదే యువత ఆశలను గల్లంతు చేస్తుందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.. ఆదివారం ఆయన కోదాడలో విలేకరులతో మాట్లాడుతూ హుజూర్నగర్ లో భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన జాబు మేళ నిజమైన ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలను యువతకు అందించడం లేదని. విమర్శించారు... .. ప్రచార ఆర్భాటమే కానీ యువతకు ఒరిగిందేమీ లేదన్నారు... తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేక యువతను మభ్య పెట్టేందుకే ప్రైవేట్ జాబ్ మేళాను నిర్వహిస్తుందన్నారు..... ఆవగింజంత పోస్టులకు ఏనుగంత ప్రచారమని ఎద్దేవా చేశారు.. 100 రోజుల్లో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తానని వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పై అశోక్ నగర్ చౌరస్తా తోపాటు తెలంగాణ వ్యాప్తంగా శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే ప్రభుత్వ యంత్రాంగం లాఠీ దెబ్బలతో అక్రమ అరెస్టులతో అణచివేసిన విషయాన్ని గుర్తు చేశారు.. యువతను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కి ప్రభుత్వ యంత్రాంగాలు కూడా ఒక భాగం అవ్వడం సమాజానికే ప్రమాదకరమన్నారు.. టిఆర్ఎస్ ఇచ్చిన ఉద్యోగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం నియామక పత్రాలు అందించటం తప్ప యువతకు వరగబెట్టింది ఏమీ లేదు అన్నారు.... ఔట్సోర్సు కాంట్రాక్టు ఉద్యోగాల ఎంపికలో కాంగ్రెస్ నాయకులుఏజెన్సీల నుంచి లక్షల సొమ్మును కమిషన్లుగా దండుకుంటున్న విషం ఆయన గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ప్రైవేటు ఉద్యోగాలను కూడా అధికార యంత్రాంగాన్ని ప్రైవేటు జాబ్ మేళాలో భాగం చేసి యువత భావోద్వేగాలను తమ పార్టీ ప్రచారకోసం వాడుకుంటుందన్నారు.... గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో వలె ప్రైవేట్ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఫైనాన్షియల్ లాజిస్టిక్ ఏ విధమైన ఒప్పందాలు చేసిందా అని ప్రశ్నించారు.. ప్రైవేట్ జాబ్ మేళా నిర్వహించడం కోసం ఉపయోగించిన ప్రభుత్వ సిబ్బంది ఫీజులు బోనస్ ఇతర సదుపాయాలు ఎక్కడ నుంచి చెల్లించబడ్డాయన్నారు.. రాజకీయ లబ్ది కోసం ఈ జాబ్ మేళా ను వాడితే రాష్ట్ర ప్రభుత్వము జిల్లా యంత్రాంగం ఏ మేరకు జవాబు దారిగా ఉంటుందన్నారు..... యువతకు కావాల్సింది అబద్ధాల మేళాలు కాదని నిజమైన అవకాశాలన్నారు.. యువత వాస్తవాలను గమనించి కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని గమనంలోకి తీసుకొని రానున్న రోజుల్లో ఆ పార్టీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు

# కనపడుటలేదని కుటుంబ సభ్యుల ఫిర్యాదు



**మిర్యాలగూడ అక్టోబర్ 26(నినాదం):** మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీలో నివాసం ఉంటున్న బొడ్డు వెంకటేశ్వర్లు కనిపించడం లేదని కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఈ. సైదిరెడ్డి ఆదివారం తెలిపారు. అతనికి మతిస్థిమితం సరిగా లేదు. ఈ నెల 25న ఉదయం సుమారు 11 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్ళినాడు. అలా వెళ్ళిన వ్యక్తి ఇప్పటివరకు తిరిగి రాలేదు. వారి కుటుంబ సభ్యులు బంధువుల, స్నేహితుల, తెలిసిన వారి వద్ద వెతికిన అతని ఆచూకీ లభించలేదు దాంతో అతని కుమారుడు బొడ్డు నిఖిల్ మిర్యాలగూడ ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారని ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు. తప్పిపోయిన వ్యక్తి బయటకు వెళ్లేటప్పుడు గోధుమ రంగు గళ్ళ చొక్కా, నీలిరంగు పాయింట్ ధరించి, ఎత్తు 5 అడుగుల 7 అంగుళాలు, చామనఛాయ రంగులో ఉంటాడు. బరువు 70 కేజీల వరకు ఉంటాడు. ఈ పోలికలతో ఉన్న వ్యక్తిని ఎప్పుడైనా చూసిన అతని ఆచూకీ తెలిసిన వారు వెంటనే మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో తెలపాలని కోరారు. ఆచూకీ తెలిసినవారు ఫోన్ నెంబర్లు. 9014555290, ఎస్ఐ 7995629372 సంప్రదించాలన్నారు.

# మున్నూరుకాపు జర్నలిస్టులు సంఘటితంగా వుండాలి

**సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 26( నినాదం) :** మున్నూరు కాపు జర్నలిస్ట్ లు సంఘటితంగా ఉండి సామాజిక సేవతో పాటు కాపు కుల అభివృద్ధికి కృషి చేయాలని తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్ కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం ఫోరం రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బీసీల్లో అన్ని కులాలకు కార్పొరేషన్లు పెట్టి వేల కోట్ల రూపాయల ఆర్థికసాయం చేస్తుండగా మున్నూరుకాపులకు మాత్రం ఆర్థికసాయం లేదని తెలిపారు. మున్నూరు కాపులే ప్రభుత్వాన్ని నడిపించే స్థాయికి ఎదగాలని, నాటి నుండి నేటి వరకు ఎమ్మెల్యేలు, కేంద్రమంత్రులుగా ఉన్న సీఎం స్థాయిలో లీడర్ మున్నూరు కాపులో లేకపోవడంతో పక్కకు చూడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. తూడి జనార్దన్ పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపులు సంఘటితం కావాలన్న లక్ష్యంతోనే 2019 లో ప్రారంభమైన మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించిందని తెలిపారు. జర్నలిస్ట్ ఫోరం



బీసీ జేఏసీ లో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కు జర్నలిస్ట్ ఫోరం పూర్తి మద్దతు తెలియజేస్తున్నదన్నారు. జర్నలిస్ట్ ఫోరం ద్వారా ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్నూరుకాపుల జనగణన కు జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో కార్యాచరణ చేపట్టినట్లు వెల్లడించారు. తమ జర్నలిస్ట్ ఫోరం ఏర్పాటు తర్వాతనే మిగిలిన కులాల జర్నలిస్ట్ ఫోరంలు ఏర్పాటయ్యాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ అధ్యక్షుడు సంఘాని రజనీకాంత్ మాట్లాడుతూ గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ ఏర్పాటు చేసి ప్రపంచ వ్యాప్తంగా వున్న మున్నూరుకాపు లను ఏకం చేసే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడ మున్నూరు కాపులు ఉన్న ఒక్క చోటనే కాలవాలన్న నెపంతో అమెరికాలో పెద్ద ఎత్తున గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమ నిర్వహణకు జర్నలిస్ట్ ఫోరం సహకారం అందించడం అభినందనీయమన్నారు. మున్నూరు కాపులు ఐక్యత తో కులాభివృద్ధికి కృషి చేయాలని, సమాజంలో వెనుకబడిన వర్గాలకు తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు.

**సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా కొక్కు ఫణీంద్ర..**

ఈ సమావేశం సందర్భంగా సూర్యాపేట జిల్లా నూతన కమిటీ అధ్యక్షుడిగా కొక్కు ఫణీంద్ర ను ఎన్నుకున్నారు. జిల్లాలో జర్నలిస్ట్ ఫోరం చేపట్టే కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఫణీంద్ర తెలిపారు. అదే విధంగా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లుగా ఏనుగు వీరంజనేయులు, బుక్క రాంబాబు, గట్టు అశోక్ కుమార్, అవునా మల్లికార్జున్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర, జిల్లా నాయకులు ఉచికల రమేష్, జోగం తారక్, పురుషోత్తం, నిద్ర శ్రవణ్ కుక్కర్, దేగల జనార్ధన్, ఉపేందర్, సురేందర్, చల్లా రామారావు తదితరులు పాల్గొన్నారు.

# రంగాపురం లంబాడీ జేఏసీ నూతన కమిటీ ఎన్నికలు ఘనంగా నిర్వహణ

**నల్లబెల్లి అక్టోబర్ 26 (నినాదం):** వరంగల్ జిల్లా ఖానాపురం, నర్సంపేట నియోజకవర్గ లంబాడీ జేఏసీ కన్వీనర్ డాక్టర్ జాటోత్ ఉదయ్ సింగ్ నాయక్ ఆదేశాల మేరకు, ఖానాపురం మండలంలోని రంగాపురం గ్రామంలో లంబాడీ జేఏసీ నూతన కమిటీ ఎన్నికలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం మండల లంబాడీ జేఏసీ అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్, సలహాదారులు జాటోత్ బాలు నాయక్, బాధవత్ బాలకిషన్, జాటోత్ సదర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. గ్రామ స్థాయి నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ, కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా భూక్యా నర్సింహా నాయక్, ఉపాధ్యక్షుడిగా గుగులోతు నర్సు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. కమిటీ ఎన్నికల సందర్భంగా సలహాదారులు భూక్యా హార్జీ



నాయక్, గుగులోతు వెంకన్న నాయక్, కున్సాత్ రామ్మూర్తి నాయక్, భూక్య వెంకటేష్ నాయక్, భూక్య రమేష్ నాయక్, భూక్య రవీందర్ నాయక్, భూక్యా గబ్బర్ సింగ్ నాయక్, భూక్య యాకూబ్ నాయక్, భూక్య వీరు నాయక్, భూక్య సదర్ లాల్ నాయక్, భూక్య బద్రు నాయక్, నున్సత్ ప్రశాంత్ నాయక్, బాదావత్ రాము నాయక్, లావుడ్యా వెంకన్న నాయక్, గుగులోతు రాజేందర్ నాయక్ తదితర తండా వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్త కమిటీ సభ్యులకు నాయకులు అభినందనలు తెలుపుతూ గ్రామాభివృద్ధి, విద్య, యువత సశక్తీకరణ, మరియు లంబాడీ సమాజ ఐక్యతకు కృషి చేయాలని సూచించారు. కొత్త కమిటీ సభ్యులు కూడా తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తామని తెలిపారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**ఏఎస్ఐ ఎంఏ ఘఫార్**



**మిర్యాలగూడ అక్టోబర్ 26(నినాదం):** ప్రజలు ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాలకు, గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని టూ టౌన్ ఎఎస్ఐ ఎం.ఎ.ఘఫార్ కోరారు. స్థానిక ఎన్ఎస్పి క్యాంపులో రాజీవ్ స్టేడియం ముందు ప్రజలు, యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ మత్తుపదార్థాలకు బానిసై ఆర్థికంగా, ఆరోగ్యపరంగా నష్ట పోవద్దన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాలు ఎవరైనా విక్రయిస్తే, వినియోగిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. మత్తు రహిత మిర్యాలగూడగా తీర్చి దిద్దెందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో హెడ్ కాన్స్టేబుల్ డి.భిక్కునాయక్, కాన్స్టేబుల్ కళ్యాణ పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయానికి మైక్ సెట్ వితరణ

### ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ ఏ గోలపు సదయ్య గౌడ్



**సుల్తానాబాద్, అక్టోబర్ 26 (నినాదం):** పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీ రాంపూర్ మండల కేంద్రం లోని అయ్యప్ప ఆలయానికి ఏగోల పు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మైక్ సెట్ డా క్టర్ ఏగోలపు సదయ్య గౌడ్ అందజేశారు.అనంత రం ఆయన మాట్లాడుతూ, పెద్దపల్లి నియోజకవ ర్గంలోని పలు గ్రామాల్లో ఇప్పటి వరకు115 మైక్ సెట్స్ పంపిణీ చేశామని అన్నారు. గుడికి మైక్ సె ట్ అడగగానే వెంటనే స్పందించి మైక్ సెట్ ఇచ్చి నందుకు అయ్యప్పస్వామి సేవా కమిటీ సభ్యులు ట్రస్టు అధ్యక్షులు డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్ కి శాలువతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలి పారు.ఈ కార్యక్రమంలో శ్రీ అయ్యప్పస్వామి సేవా సంఘం అధ్యక్షులు పెద్దిరెడ్డి వీరారెడ్డి, ఒరుగంటి కొమురయ్య, కాసర్ల తిరుపతి రెడ్డి, గుంటి శ్రీనివా స్, దంతేనపల్లిస్వామి తాటిపెల్లి రాజేంద్రప్రసాద్, అల్లం దేవేందర్, తొట్ల రవి,కొక్కిస దేవేందర్ గౌడ్, చల్ల చంద్రమౌళి,డాక్టర్ ఉప్పు కుమార్, గుడ్ల నరే ష్, కూస రాజు,ముల్కోజు వెంకటేశ్వర్లు తదితరు లు పాల్గొన్నారు.

## భక్తాంజనేయస్వామి గుడి పునరుద్ధరణకు విరాళం

### -బిజెపి నాయకుడు మిట్టపల్లి ప్రవీణ్‌కుమార్



**సుల్తానాబాద్, అక్టోబర్ 26 (నినాదం):**
సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి గ్రామంలోని హ ను మాన్ నగర్లో గల భక్తాం జనేయ స్వామి గుడి పునరుద్ధ రణకు మిట్టపల్లి ప్రవీణ్ కు మార్ 10 వేల 116 వందల రూపాయలు అందించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ, ఇలాంటి దేవాలయా లు మన హిందూత్వాన్ని కాపాడడానికి దోహదప డతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీ య జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు సౌ దరి మహేందర్ యాదవ్, మండలం జనరల్ సెక్రెట రీ కొల్లూరి సంతోష్ కుమార్, శేఖర్ మాస్టర్ తదిత రులు పాల్గొన్నారు.

### మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్

## అధికారుల నిర్లక్ష్యం మూగ జీవి మృతి

### డ్రైనేజీలో పడి దుడ్డె మృతి

### ఈ నిర్లక్ష్యానికి కారణం ఎవరు?

### డ్రైనేజీతో మనుషుల ప్రాణాలకు ముప్పు



**చెన్నూర్ అక్టోబర్ 26(నినాదం):**
మంచిర్యాల పట్టణం సాయి కుంటలోని రోడ్డు పక్కన గల పాత డ్రైనేజీ లో పడిపోయి దుడ్డె మృతి.ప్రమాదకర స్థితిలో ఓపెన్ గా డ్రైనేజీ ఇప్పటి వరకు చూడని అధికారులు చెట్లే పొదల మధ్యలో కనబడకుండా ఉన్న 25 ఫీట్ల లోతైన ఈ డ్రైనేజీ సొరంగం ఒకవేళ మనిషి పడిపోతే శవం కూడా లభ్యం కానీ స్థితిలో ఈ డ్రైనేజీ సొరంగం ఇప్పటికైనా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని సాయి కుంట కాలనీ వాసులు కోరుతున్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అవినీతి... అక్రమాలపై విచారణ చేపట్టాలి

ప్రస్తుత రాష్ట్ర కార్యవర్గానికి పదవుల్లో కొనసాగే అర్హతలేదు

తప్పులు సవరించుకోకుంటే సంఘాన్ని స్వాధీనం చేసుకుంటాం

పి.ఆర్.టి.యు తెలంగాణ స్టేట్ రాష్ట్ర అధ్యక్షులు కంటెస్టెడ్ అభ్యర్థి కర్రు సురేష్



**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 26 (నినాదం):**
జిల్లా సబ్ రిజిస్ట్రారును మోసం చేసి పిఆర్టియుటీఎస్ హౌసింగ్ బోర్డ్ సొసైటీకి చెందిన ఓపెన్ ప్లాట్లను అక్రమంగా బయట వ్యక్తులకు విక్రయించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీ. పాల్ రెడ్డి అవినీతిపై విచారణ జరిపి కేసులు నమోదు చేయాలని పిఆర్టియు తెలంగాణ ప్రెసిడెంట్ కంటెస్టెడ్ అభ్యర్థి కర్రు సురేష్ డిమాండ్ చేశారు.ఆదివారం ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2021లో ఉపాధ్యాయ సంఘ సొసైటీ యొక్క ఓపెన్ ప్లాట్ల అమ్మకంలో శ్రీపాల్ రెడ్డి బూటకపు తీర్మానాలు చేసి, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీనివాస్ నాయుడు,ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జాలి మహేందర్రెడ్డి,మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కమలాకరరావు, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్రావు సంతకాలను ఫోర్జరీ చేశారని ఆరోపించారు. బాధ్యతాయుత పదవిలో ఉండి నీచపనులు చేయడం సభ్య సమాజానికి అవమానకరమన్నారు. ఇలాంటి అవినీతిపరులకు చట్టసభల్లో కొనసాగే అర్హతలేదన్నారు.సంఘ నాయకుల అక్రమాలను ఎండగడుతున్న వారిని క్రమశిక్షణ చర్యల పేరుతో విచ్చలవిడిగా తొలగిస్తూ, అక్రమ నియామకాలతో సంఘ నియమావళిని తుంగలో తొక్కుతున్నారని దుయ్యబట్టారు. 2019 నుండి సంఘ బైలా,నూతన మేనేజిమెంటు కమిటీ అప్రూవల్ కాలేదని కాబట్టి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనధికార వ్యక్తులుగానే పరిగణించబడతారని స్పష్టం చేశారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల అసమర్థత,అవగాహనలోపం, తీవ్ర నిర్లక్ష్యం వలన సంఘ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సభ్యత్వము రద్దయ్యే ప్రమాదం పొంచి ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమాలపై కమిషనర్ అండ్ ఐజి, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖకి,జి.ఏ.డీ.కి ఫిర్యాదు చేయడం జరిగిందని వివరించారు. ఒంటెద్దు పోకడలతో వెళుతూ సంఘానికి నష్టం జరిగేతే, పోరాటాన్ని తీవ్రతరం చేసి త్వరలోనే పిఆర్టియు టీఎస్ రాష్ట్ర సంఘం అన్ని జిల్లా శాఖలకు ఎన్నికలు నిర్వహించి రాష్ట్ర సంఘాన్ని స్వాధీనం చేసుకుటామని సురేష్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియుటిఎస్ రాష్ట్ర నాయకులు బొంతల సతీష్, బాబు,వంతడుపుల రఘు,సత్యనారాయణ,కుంట రామన్న, మోగురం సుధాకర్,శ్రీధర్ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజమౌళి, రఘుబాబు, శ్రీనివాస్ రెడ్డి,ఆడెపు రవి, నాగరాజు, కిష్టయ్య,మల్లేష్,రామన్న, ఓదెలు,సతీష్ కుమార్,అరుణ్,కేశవ్, కృష్ణ, రవి, కృష్ణారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలో మాజీ మంత్రి పర్యటన





**ధర్మారం అక్టోబర్ 26 (నినాదం) :**
మండలంలో ఈరోజు మాజీ రాష్ట్ర ఎస్సీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పర్యటించారు. మల్లాపూర్ లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించారు అనంతరం కాసేపు రైతులతో మాట్లాడారు తడిసిన ధాన్యాన్ని రైతుల నుండి ఎలాంటి షరతులు గానీ కటింగ్ గానీ లేకుండా మొలకెత్తిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని రైతులకు మద్దతు ధర వచ్చే విధంగా ఇప్పుడున్న మంత్రి చొరవ చూపాలని అన్నారు. అలాగే బూటకపు వాగ్దానాలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ రైతులకు సన్నరకం వడ్లకుఇస్తామన్న 500 రూపాయల బోనస్ ఇప్పటివరకు చెల్లించలేదని దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 1300 కోట్ల రూపాయలు బకాయి ఉన్నదని ఇదే విషయానికి వచ్చినట్లయితే నియోజకవర్గం లో 11 కోట్ల రూపాయలు రైతులకు బోనస్ బాకీ చెల్లించాలని, ఇప్పటివరకు ప్రభుత్వం దీనిపైన శ్రద్ధ చూపడం లేదని రైతులను పట్టించుకున్న పాపాన కాంగ్రెస్ ప్రభుత్వం లేదని అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాల పాలనలో ఏనాడు కూడా రైతు యురియా కోసం రోడ్డు ఎక్కలేదని ఈ ప్రభుత్వంలో రైతులు రోడ్డు ఎక్కవల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రతి విషయానికి అలాగే నియోజకవర్గంలో కూడా లక్ష్మణ్ కుమార్ రోడ్డెక్కి ధర్నాలు చేశాడు కానీ ఇప్పుడు రైతులకు చెల్లించాల్సిన బకాయిల విషయంలో నోరు మెదపడం లేదని సూటిగా లక్ష్మణ్ కుమార్ ను ప్రశ్నించాడు. అనంతరం కొప్పుల ఈశ్వర్ ఎర్రగుంటపల్లి లో కార్యకర్త కూతురు వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరై ఆమెను ఆశీర్వదించి మండల కేంద్రంలో ప్రైవేటు హాస్పిటల్ ను ప్రారంభించాడు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్రం మోహన్ రెడ్డి సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు పుష్కూరి జితేందర్రావు, టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు రాచూరి శ్రీధర్, మేడారం ప్యాక్స్ చైర్మన్ బలరాం రెడ్డి, నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## డబ్బులున్న వారికే బిసి పదవులు దక్కడం విచారకరం



దాసరి ఉషను పదవి నుంచి తొలగించాలి

బి.సి సంఘాలకు రాజీనామా చేసిన శ్రీ.మాన్

**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 26 (నినాదం):**
బి.సి.ల ఆత్మగౌరవాన్ని బి.ఆర్.ఎస్ పార్టీకి కట్టబెట్టడం తనను తీవ్ర మనస్థాపానికి గురిచేసిందని పేర్కొంటూ జాతీయ బి.సి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీ మాన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, బి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన దాసరి ఉషను పెద్దపల్లి జిల్లా బి.సి జే.ఏ.సి చైర్మన్ పదవిలో నియమించడం దారుణమన్నారు. డబ్బులతోనే బహుజన ఉద్యమాలు నడుస్తాయనే అభిప్రాయాన్ని శ్రీ మాన్ ఖండించారు. 20 యేళ్ళుగా బి.సి ఉద్యమాల్లో పాల్గొని,బహుజనులను ఐక్యం చేసే పనిలో కార్యోన్ముఖుడినై ఉన్న తనను సంప్రదించకుండా చైర్మన్ పదవిని ఇతరులకు కట్టబెట్టడం అన్యాయమన్నారు.దాసరి ఉషను వెంటనే పదవి నుండి తప్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఆర్ క్రిష్ణయ్య తీరుకు నిరసనగా అన్ని బిసి పదవుల నుండి తప్పుకుంటున్నట్లు శ్రీమాన్ ప్రకటించారు.త్వరలో భవిశ్యత్ కార్యాచరణ ప్రకటించి,బి.సి ఉద్యమాన్ని మరింత బలంగా నిర్మిస్తానని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో నాయకులు భూతగడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్,భూతగడ్డ అజయ్,ముక్కెర్ల రాజేశం,రాజు తదితరులు పాల్గొన్నారు.

## మియ్యాపూర్ గ్రామ రైతుకు దక్కిన అరుదైన గౌరవం

సేంద్రియ వ్యవసాయం చేస్తూ ఉత్తమ రైతుగా గుర్తింపు



**సుల్తానాబాద్, అక్టోబర్ 26 (నినాదం):**
సుల్తానాబాద్ మండలం మియాపూర్ గ్రామానికి చెందిన నలువల సుధాకర్ గత 20 సం. గా సేం ద్రియ వ్యవసాయం ద్వారా వరి, కూరగాయలు, పప్పు దినుసులు, ఎద్దు గానుగ నూనె, మిరప, పసుపు, వంటి పంటలు పండిస్తూ, గ్రామ రైతులలో పెద్దపల్లి రైతు ఉత్పత్తి సంస్థ ఏర్పాటు చేసి రైతులకు వివిధ రకాల సేవలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. వారి సేవ లను గుర్తించి రైతు నేస్తం, స్వర్ణ భారత్ స్వచంద సంస్థ ద్వారా ఉత్తమ రైతు గా గుర్తించి ప్రశంసా పత్రాన్ని ఆదివారం హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా అందుకున్నారు.

## 108 అంబులెన్స్‌లో మార్గమధ్యలో మహిళా ప్రసవం



**కాగజ్ నగర్ నినాదం అక్టోబర్ 26:** మండలంలోని బోడేపెల్లిచెందిన భాగ్య అర్ధరాత్రి పురిటి నొప్పులు రావడంతో కగజ్ నగరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో భట్టుపెల్లి గ్రామం వద్ద అర్ధ రాత్రి వేళ 11:55 సమయంలో ప్రసవం జరగగా మగ బిడ్డను జన్మనిచ్చింది. 108 సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి కాగజ్ నగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించరు తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని ఈ ఎం టీ నేరెళ్ల శంకర్ పైలట్ రాజకుమార్ తెలిపారు

## ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో కొట్టె సదానందంకు జర్నలిస్టుల సత్కారం

-రీ క్రియేషన్ క్లబ్ ప్రధాన కార్యదర్శికి సన్మానం




**పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 26 (నినాదం):**
ఇటీవల జరిగిన పెద్దపల్లి రీ క్రియేషన్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా విజయం సాధించిన సీనియర్ జర్నలిస్టు కొట్టె సదానందం ను తోటి జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు.ఆదివారం ప్రెస్ క్లబ్బులో జరిగిన వేడుకల్లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ,భవిశ్యత్తులో మరిన్ని విజయాలను సొంతం చేసుకోని తోటి పాత్రికేయులకు మరిన్ని సేవలను అందించాలని ఆకాంక్షించారు. అ నంతరం సదానందం మాట్లాడుతూ నాపై నమ్మకంతో భారీ విజయాన్ని అందించిన రీ క్రియేషన్ క్లబ్ సభ్యులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో పెద్దపల్లికి మంచి పేరును తీసుకు వచ్చేలా, రీ క్రియేషన్ క్లబ్బును తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపాల్, ఉపాధ్యక్షులు బెజ్జంకి నరేష్,తిర్రి తిరుపతి గౌడ్,కోశాధికారి ఆరెల్లి మల్లేష్,కీర్తి రమేష్,లైశెట్టి రాజు,కత్తెర్ల తిరుపతి, శిలారపు కిషన్,ఇజ్జగిరి వెంకటేష్, మారుపాకల అంజన్న, నల్లారపు తిరు పతి, నాగపూరి తిరుపతి గౌడ్, సంతోష్, లచ్చన్న, తిర్రి సుధాకర్ గౌ డ్, కళ్యాన్, నగునూరి శ్రీనివాస్, లక్ష్మణ్,తోట సతీష్,కత్తెరల చందర్, మచ్చార్ల వంశీ,కొయ్యాడ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి నిర్మాణంతో దేశం నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం




**నిర్మల్ ప్రతినిధి, (భైంసా) అక్టోబర్ 26(నినాదం):**
వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ దక్షిణ మధ్య క్షేత్ర సేవాప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ భైంసా శాఖ ఆధ్వర్యంలో స్థానిక వ్యవ సాయ మార్కెట్ యార్డ్ లో పథ సంచలన్ సార్వజనికోత్సవం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొని ఆయన ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పారిశ్రామిక వేత్త నాగ్ నాథ్ పటేల్ మాట్లాడుతూ... ఆర్ ఎస్ ఎస్ ఈ దేశ అఖండతకు, వ్యక్తి నిర్మాణానికి, హిందుత్వ పరిరక్షణకు చేపడుతున్న చర్యలు అందరూ స్వాగతించాలని,దేశ వ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆర్ ఎస్ ఎస్ ను ప్రజలకు చేరువ చేసిందని అన్నారు.స్వయం సేవకులు పట్టణంలోని పలు పురవీధుల గుండా పథ సంచలన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామారావు పటేల్, జిల్లా సంఘచాలక్ నూకల విజయ్ కుమార్, జిల్లా సహ సంఘ చాలక్ సాదుల కృష్ణ దాస్, పలువురు స్వయంసేవకులు, మహిళలు పుర ప్రముఖులు పాల్గొన్నారు.



### సత్వ ప్రకృతి వైద్య ఆసుపత్రిని ప్రారంభించిన

## పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ

### -ప్రముఖ వైద్యులు డా ప్రకాష్ ఆమ్టి డా.మందాకిని ఆమ్టి



**చెన్నూర్ అక్టోబర్ 26(నినాదం):**
చెన్నూర్ మండలంలోని శివలింగాపూర్ గ్రామంలో సత్వ ప్రకృతి వైద్య ఆసుపత్రిని ప్రారంభించిన పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ ఘనంగా పుష్పగుచ్ఛం అందించి మేళ తాళాలతో స్వాగతం పలికిన ఆసుపత్రి యాజమాన్యం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మహారాష్ట్రకు చెందిన ప్రముఖ డాక్టర్ ప్రకాష్ ఆమ్టి ఆయన సతీమణి డాక్టర్ మందాకిని ఆమ్టి మరియు స్మైల్ అహ్మద్ జుల్ఫేకర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు నేటి కాలంలో ప్రకృతి వైద్యం అందించడం చాలా గొప్ప విషయమని ఎంపీ వంశీ కృష్ణ పేర్కొన్నారు అనంతరం మాట్లాడుతూ ఇంతమంచి ప్రకృతి ఆసుపత్రి స్థాపించిన స్థాపకులకు అభినందనలు మన చెన్నూర్ ప్రాంతంలో ఇలాంటి వైద్య సేవలు అందించడం చాలా ఆనందంగా ఉంది నేచురల్ లైఫ్ ను మనం ఈ కాలంలో వాడుకోవడం లేదు.ఇప్పుడు అన్నిటిలోనూ కెమికల్స్ విపరీతంగా వాడకం జరుగుతుంది ఆసుపత్రి మంచి అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను పద్ధతిలో వైద్యం అందించి రోగాల నివారణకు కృషి చెయ్యాలని ఆయన అన్నారు.

# యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యం





అన్నిరంగాల్లో పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

ఎంపి గడ్డం వంశీ


**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 26 (నినాదం):**
పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని యువతకు ఉపాధి కల్పించడమే తన లక్ష్యమని, అందులో భాగంగా త్వరలో పెద్దపల్లి లో మెగా జాబ్ మేళా నిర్వహిస్థామని ఎంపీ గడ్డం వంశీ కృష్ణ అన్నారు. ఆదివారం పెద్దపల్లి నూతన ప్రెస్ క్లబ్బును సందర్శించిన ఆయన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఎన్నికల నాటినుంచి నేటివరకు ప్రభుత్వ పనితీరుని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఒకప్రాంతం అభివృద్ధి చెందాలంటే రోడ్లు, రైల్వే, విమాన సర్వీసు సేవలు విస్తృతంగా ఉన్నప్పుడే సాధ్యపడుతుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీక్రిష్ణ అభిప్రాయం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో టూరిజాన్ని అభివృద్ధి చేసినట్లయితే సందర్శకుల తాకిడి పెరుగుతుందని దీనివల్ల ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు పెట్టుబడులు వచ్చే అవకాశాలు ఉంటాయన్నారు. పెద్దపల్లి ప్రజల ఆశీర్వాదంతో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో భారతదేశ ప్రతినిధిగా మాట్లాడే అవకాశం దక్కిందన్నారు. 'ఆర్థిక వ్యవస్థ మరియు ప్రస్తుత సవాళ్లు' అనే అంశంపై ప్రసంగించడం నాకు గౌరవంగా ఉందన్నారు. పెద్దపల్లి ప్రజల విశ్వాసం వల్ల నాకు ఈ వేదిక దక్కిందని అందుకే ఆ అనుభవాలను, ఆ ఆలోచనలను నా ప్రజలతో పంచుకోవడం నా బాధ్యతగా భావిస్తున్నాను," అన్నారు. కాకా వెంకటస్వామి పెన్షన్ హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేశారు, జెనీవాలో ప్రసంగించారు కూడా. 40 ఏళ్ల తర్వాత మన తెలంగాణ నుంచి మళ్లీ నేను వేదికపై మాట్లాడడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఇటీవల దుబాయ్‌లోని ఇన్వెస్టర్లను కలసి, పెద్దపల్లి మంచిర్యాల ప్రాంతాల్లో పెట్టుబడుల పెట్టాలని విజ్ఞప్తి చేశానని తెలిపారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కుమార్ 10,000 మందికి పైగా యువతకు ఉపాధి కల్పించే మెగా జాబ్ మేళా నిర్వహించారు ఇది ఎంతో గొప్ప కార్యక్రమం. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో ఇటువంటి జాబ్ మేళాలు, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి గారికి సూచించానని అన్నారు. రామగుండం ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్టు కోసం కృషి కొనసాగుతోంది. ఎన్ని అడ్డంకులు ఉన్నా, కేంద్రాన్ని ఒప్పించి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిర్మించి తీరుతామన్నారు. అలాగే ఆర్ఎఫ్‌సీఎల్ హెడ్‌ఆఫీస్‌ను రామగుండంకు మార్చడం ద్వారా యూరియా సరఫరా సమస్యలను శాశ్వతంగా పరిష్కరించగలమని ఆ దిశగా తనవంతు ప్రయత్నాలు చేస్తున్నానారు. రామగిరి ఖిల్లాను టూరిస్ట్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు 5 కోట్ల నిధులతో రోప్‌వే ప్రాజెక్టు సహా అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, న్యూ ప్రెస్ క్లబ్ సభ్యులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఎంపికి జర్నలిస్టుల సన్మానం..**
నూతన ప్రెస్ క్లబ్ ఏర్పడ్డ తర్వాత మొదటిసారి వచ్చిన ఎంపి గడ్డం వంశీకి జర్నలిస్టులు ఘన స్వాగతం పలికారు. ప్రెస్ మీట్ అనంతరం ఆయనను సన్మానించారు. జర్నలిస్టులకు అందవలసిన సదుపాయాల గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో గుండేటి ఐలయ్య యాదవ్, తురకల మద్దికుంట మాజీ సర్పంచ్ సజ్జాద్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### మహాలక్ష్మి విగ్రహ ప్రతిష్ఠలో

## పాల్గొన్న ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి





**నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 26.(నినాదం) :**
సారంగాపూర్ మండలంలోని చించోలి గ్రామం లో మహాలక్ష్మి అమ్మవారి విగ్రహా ప్రతిష్టాన కార్యక్రమంలో పాల్గొని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి . ఈ సందర్భంగా విడిసి సభ్యులు ఎమ్మెల్యేని శాలు వాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నరేష్, నాయకులు తక్కల రమణ రెడ్డి, రాంశంకర్ రెడ్డి, గంగారెడ్డి, సాహెబ్ రావ్, గంగాధర్, వెంకటేష్, జమాల్, మైస శేఖర్, కార్తీక్, ముత్యం, లక్ష్మణ్, గంగాధర్, లింగారెడ్డి, విడిసి సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పట్టాలిచ్చే వరకు పోరాడతాం

### ఆత్మహత్యల ఆలోచనలు వద్దు

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 26 (నినాదం):** రైతులకు పట్టాలు ఇచ్చే వరకు వారి తరఫున పోరాడుతామని, ఆత్మహత్యల ఆలోచనలు వద్దంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రైతులకు ధైర్యం చెప్పారు. జాగృతి జనం బాటలో భాగంగా నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం బైరాపూర్ గ్రామంలో పోడు రైతులను ఆదివారం కవిత పరామర్శించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు పంట ధ్వంసం చేయడంతో ఆత్మహత్యయత్నం చేసిన రైతు రామావత్ ప్రకాశ్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వచ్చాక మంచిప్ప ప్రాజెక్ట్ పెద్దగా చేసుకోవాలని ప్రయత్నించాం. కానీ అది చేసుకోలేకపోయాం అన్నారు. రేవంత్ రెడ్డి మాత్రం ఇక్కడకు ప్రచారానికి వచ్చినప్పుడు ఈ ప్రాజెక్ట్ కట్టను అని చెప్పారని గుర్తు చేశారు. అలాంటప్పుడు రైతులకు ఈ భూములను పట్టా చేయాలని, ఇవాళ కాకపోతే రేపైనా రైతులకు పట్టా చేయిస్తాం అని అన్నారు. ప్రాజెక్ట్ కట్టనప్పుడు ఫారెస్ట్ అధికారులు వచ్చి పోడు రైతులను ఇబ్బంది పెట్టవద్దని నేను ప్రభుత్వాన్ని, ఇక్కడి మంత్రులను, జిల్లా కలెక్టర్ ను కోరుతున్నానని తెలిపారు. అదే విధంగా ఇక్కడి 9 తండాలు, 3 గ్రామ పంచాయితీలకు పట్టాలు వచ్చే అవకాశం ఉంది. వాటిని వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాళేశ్వరం కట్టబోమని ప్రభుత్వం స్టాండ్ తీసుకున్నప్పుడు ఇక్కడి పోడు రైతులకు పట్టాలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. మిగతా పట్టా ల్యాండ్ ల విషయంలో ఫారెస్ట్ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించవద్దని కోరారు. చేతికొచ్చిన పంటపై విషం చల్లటమంటే ఎంత దారుణం? ఎంత అన్యాయం ఇది? రైతు ఎంత ఆగమైతడు? రైతులను పంట కోసుకొనివ్వచ్చు కదా? ఇంత నిరంకుశంగా, కర్కషంగా ప్రభుత్వాలు ఉండటం కరెక్ట్ కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ప్రజలను పిల్లల మాదిరిగా చూసుకోవాలని, ఇంత దారుణంగా ఉండటం అన్యాయమని అన్నారు. మంచిప్ప చుట్టుపక్కల ఉన్న రైతులను ఫారెస్ట్ వాళ్లు ఇబ్బంది పెట్టకుండా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు.

## మట్టి కుప్పలు వేసి వదిలేసిన సబ్ కాంట్రాక్టర్

### ఏపుగా పెరిగిన చెట్లు.. తిరుగుతున్న విషసర్పాలు

### భయందోళనలో కాలనీప్రజలు



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 26 (నినాదం):** వదిలేసిన మట్టి కుప్పలు.. ఏపుగా పెరిగిన చెట్లు...విష సర్పాల భయంతో కాలనీవాసులు.. సబ్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే కారణమని అంటున్న ప్రజలు.. వివరాల్లోకి వెళితే.. వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో ఇటీవల సిసి రోడ్లు వేశారు. సీసీ రోడ్లు వేస్తున్న సమయంలో మట్టిని తొలగించి పక్కనే కుప్పలు, కుప్పలుగా సబ్ కాంట్రాక్టర్ వేశాడు. సీసీ రోడ్లు వేసిన తర్వాత మట్టి కుప్పలు సదరం చేస్తానని చెప్పాడని, కానీ సిసి రోడ్లు పూర్తయిన మట్టి కుప్పలు లెవలింగ్ చేయకుండా వదిలేశాడని కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యుడు బలరాం వెంకటేష్ ఆరోపించారు. కాలనీలో ఇంటర్నల్ సిసి రోడ్లు వేసి కుప్పలు, కుప్పలుగా వదిలేసిన మట్టి తొలగించకపోవడం లేదా సదరం చేయకపోవడంతో మట్టి కుప్పలపై పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో విష సర్పాలు ఇండ్లలోకి వస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఏపుగా పెరిగిన చెట్లతో అపార్ట్మెంటులోకి విషసర్పాలు వస్తున్నాయని, సబ్ కాంట్రాక్టర్ కు ఎన్నిసార్లు చెప్పిన మట్టిని రోడ్డు వేశాక లెవెల్ చేస్తానని చెప్పినట్లు ఆయన గుర్తు చేశారు. మున్సిపల్ అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లిన స్పందన లేదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీ ప్రజలు విష సర్పాల బారిన పడకుండా పిచ్చి మొక్కలను తొలగించి మట్టిని సదరం చేయాలని బలరాం వెంకటేష్ డిమాండ్ చేశారు.

## సింగరేణి రిటైర్డ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వార్షిక సమావేశం




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్26(నినాదం):** సింగరేణి రిటైర్డ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం హైదరాబాద్‌లో జరిగింది. ఈ సమావేశంలో వంశీధర్, సీఎంపిఫ్ ప్రాంతీయ కమిషనర్ -Iకొత్తగూడెం, పి. చిరంజీవి అసిస్టెంట్ కమిషనర్ కొత్తగూడెం హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు పెన్షనర్లకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ గురించి అవగాహన కల్పించడానికి, ప్రచారం చేయడానికి సీఎంపిఎఫ్ సంస్థ ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. సింగరేణి రిటైర్డ్ అధికారులతో ప్రాంతీయ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ సింగరేణి మేనేజ్‌మెంట్‌తో ఒప్పందం కుదుర్చుకుని కోల్ బెల్ట్ ప్రాంతాలలో, హైదరాబాద్‌లో కూడా శిబిరాలను కలిగి ఉండటానికి ఒక కార్యక్రమాన్ని రూపొందించారు.. డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్‌లను ఉత్పత్తి చేసే విధానాన్ని సభ్యులకు వివరంగా వివరించారు. స్వీయ పెన్షన్ లేదా వితంతు పెన్షన్‌ను కొనసాగించడానికి వారు జీవన్ ప్రమాణ్ యాప్ లేదా ఉమాంగ్ యాప్‌ను ఉపయోగించి లైఫ్ సర్టిఫికేట్‌ను రూపొందించవచ్చని వివరించారు.. డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు, సవరించిన రివైజెడ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాపీలు, వితంతు పెన్షన్ క్లెయిమ్‌ల పరిష్కారంపై సభ్యులు లేవనెత్తిన సందేహాలకు రీజినల్ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ ద్వారా సమాధానం ఇవ్వబడుతుందని.. పదవీ విరమణ చేసిన ఉద్యోగుల ఫిర్యాదులను ఎప్పుడైనా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఫోన్ ద్వారా లేదా వ్యక్తిగతంగా వారిని సంప్రదించాలని సూచించారు. పి వాసుదేవరావు అధ్యక్షతన జరిగిన వార్షిక జనరల్ బాడీ సమావేశం అధ్యక్షుడు, జెవి దత్తాత్రేయులు, ప్రధాన కార్యదర్శి, ఇతర ఆఫీస్ బేరర్లు, దాదాపు 200 మంది అధికారులు సమావేశానికి హాజరయ్యారు. సమావేశానికి హాజరైన సభ్యులందరూ సంతోషం వ్యక్తం చేశారు. సీఎంపిఎఫ్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మాడ్రన్ కబడ్డీ అసోసియేషన్ సమావేశం

### పాల్గొన్న హనుమకొండ జిల్లా ప్రతినిధులు




**భీమదేవరపల్లి అక్టోబర్ 26 (నినాదం):** జగిత్యాల జిల్లాలో ఆదివారం గ్లోబల్ హైస్కూల్ ఆవరణలో తెలంగాణ మాడ్రన్ కబడ్డీ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది ఈ సమావేశంలో వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొనగా, వారితోపాటు హనుమకొండ జిల్లా అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజ్ ప్రధాన కార్యదర్శుల పచ్చునూరి కరుణాకర్ సహాయ కార్యదర్శులు బొల్లంపల్లి శ్యాం కుమార్ చంటి జనరల్ బాడీ మీటింగ్ పాల్గొనడం జరిగింది ఈ మీటింగ్ లో వ్యాయమ ఉపాధ్యాయులకు మాడ్రన్ కబడ్డీ క్రీడాకారులకు కొన్ని సలహాలు సూచనలు తెలియజేయడం జరిగినది రానున్న రోజుల్లో హనుమకొండ జిల్లా మాడ్రన్ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు కు అవకాశం ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులను కోరడం జరిగినది ఈ జనరల్ బాడీ మీటింగ్ లో 33 జిల్లాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యదర్శులు కోశాధికారులు పాల్గొనడం జరిగినది ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో వనపర్తి ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 26 (నినాదం):** హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎర్రగడ్డ బూత్ నెంబర్ 384 శంకర్ లాల్ నగర్ లో ఎమ్మెల్యే మేఘారెడ్డి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ప్రచారానికి వెళ్లిన ఎమ్మెల్యేను తమ ఓటు తప్పకుండా నవీన్ యాదవ్ కే వేస్తామని భరోసానిచ్చారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

## ప్లానింగ్‌లో కుమారి 21ఎఫ్ సీక్వెల్




చిన్న సినిమాగా వచ్చి బాక్సాఫీస్ వద్ద భారీ హిట్ అందుకున్న చిత్రాల్లో ‘కుమారి 21ఎఫ్’ ఒకటి. హెబ్బా పటేల్, రాజ్ తరుణ్ జంటగా నటించిన ఈ చిత్రం లవ్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కి ఎంతో మంది యూత్‌ను ఆకర్షించింది. దీనికి పల్నాటి సూర్య ప్రతాప్ దర్శకత్వం వహించగా.. డైరెక్టర్ సుకుమార్ కథనందించాడు. అప్పట్లో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిన ఈ మూవీకి ఇప్పుడు సీక్వెల్ రాబోతున్నట్లు నెట్టింట వార్తలు వైరల్ అవుతున్నాయి. ఫిలిమ్ నగర్ నుంచి వార్తల మేరకు.. ‘కుమారి 21ఎఫ్’ సీక్వెల్‌కు ‘కుమారి 21ఎఫ్’ అనే టైటిల్ కూడా ఫిక్స్ చేసినట్లు తెలుస్తుండగా.. సుకుమార్ సతీమణి తబిత సుకుమార్ తన కొత్త ప్రొడక్షన్ బ్యానర్‌లో నిర్మించనుండటం విశేషం. త్వరలోనే ఈ క్రేజీ సీక్వెల్ ప్రకటన ఉండబోతున్నట్టు ఇన్‌సైడ్ టాక్. అయితే.. కుమారి 21ఎఫ్‌కు దర్శకత్వం వహించిన డైరెక్టర్ పల్నాటి సూర్య ప్రతాప్.. ఇప్పుడు సీక్వెల్‌కు దర్శకత్వం వహిస్తాడా లేదా.. ఇందులో ప్రధాన పాత్రలో నటించిన మెబ్బా పటేల్ మళ్లీ హీరోయిన్‌గా చేస్తుందా లేదా అనే విషయాలపై క్లారిటీ రావాల్సి ఉంది.

## సమంత డబుల్ రోల్ ..

### ‘మా ఇంటి బంగారం’తో తిరిగి బరిలోకి!

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు చాలా రోజుల తర్వాత మళ్లీ కెమెరా ముందుకు వచ్చింది. హెల్త్ ఇష్యూస్ కారణంగా లాంగ్ బ్రేక్ తీసుకున్న సామ్, ఇప్పుడు ఫుల్ ఎనర్జీతో రీ-ఎంట్రీకి రెడీ అయ్యారు. అభిమానులు ఎప్పటినుంచో ఎదురు చూస్తున్న ఆమె సోలో పర్ఫార్మెన్స్ ఇప్పుడు పెద్ద తెరపై కనిపించబోతోంది. ‘ఖుషి’ (2023) తర్వాత సమంతని మళ్లీ ఒక పవర్‌ఫుల్ లీడ్ రోల్‌లోచూడాలని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈసారి ఆమె కేవలం హీరోయిన్‌గానే కాకుండా ప్రొడ్యూసర్‌గా కూడా బరిలోకి దిగుతున్నారు.





## త్వరలో బ్యాడ్ బాయ్ కార్తీక్

త్వరలో ‘బ్యాడ్ బాయ్ కార్తీక్’ సినిమాతో రాబోతున్నాడు యంగ్ హీరో నాగశౌర్య. డిఫరెంట్ కంటెంట్‌తో ఆడియన్స్‌ను ఆకట్టుకుంటోన్న ఈ హీరో.. ఈసారి యాక్షన్ ప్యాక్డ్ మూవీ కోసం సిద్ధం అవుతున్నాడు. దీనిని రామ్ దేశిన తెరకెక్కిస్తుండగా.. విధి యాదవ్ హీరోయిన్‌గా నటిస్తోంది. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ఇందులో నుంచి ఓ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. “బ్యాడ్ బాయ్ కార్తీక్’ నుంచి లవ్ వైబ్ అండ్ పెప్పీ మ్యాడ్‌నెస్ కోసం సిద్ధంగా ఉండండి.. ‘అందమైన ఫిగరు నువ్వా’ సాంగ్ అక్టోబర్ 27న డ్రాప్ అవుతుంది’ అని తెలుపుతూ ఓ పోస్టర్ షేర్ చేశారు. కాగా.. ఇందులో సముద్రఖని, వీకే నరేష్, సాయికుమార్, గోపి, శ్రీదేవి విజయ్ కుమార్, వెన్నెల కిషోర్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఈ మూవీని శ్రీవైష్ణవి ఫిల్మ్స్ బ్యానర్‌పై శ్రీనివాసరావు చింతలపూడి నిర్మిస్తున్నారు.



## ‘దేవ్ పారు’ నుంచి నా ప్రాణమంత..

ఏకే ప్రోడక్షన్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ‘దేవ్ పారు’ చిత్రం నుంచి తాజాగా ‘నా ప్రాణమంత’ అనే పాట విడుదల అయింది. సింగర్ కాలభైరవ పాడిన ఈ సాంగ్ డైరెక్టర్ కృష్ణ చైతన్య చేతుల మీదుగా విడదల కాగా.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ‘దేవ్ పారు మూవీ ఒక ఫ్రెష్, ఎమోషనల్ లవ్ స్టోరీ. ఇది కచ్చితంగా యూత్‌ను ఆకట్టుకుంటుంది. సినిమాకు అందరూ రిలేట్ అవుతారు. ‘నా ప్రాణమంత’ సాంగ్ చాలా బాగుంది. కాలభైరవతో కలిసి పనిచేశాను. ఈ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. ఆడియన్స్ సపోర్ట్‌తో సినిమా పెద్ద విజయం సాధిస్తుంది’ అని తెలిపాడు. ఇక హీరో మిహాస్ రోమి మాట్లాడుతూ.. ‘జగ్గయ్యపేట నుంచి హైదరాబాద్ వరకు నా సినీ ప్రయాణంలో ఎన్నో అవమానాలు, అడ్డంకులు ఎదురైనా నా పాషన్‌తో ఈ స్థాయికి చేరాను. ఈ సినిమా రిలీజ్ అయిన తర్వాత మంచి పేరు వస్తుందని భావిస్తున్నా. కచ్చితంగా ఈ సినిమాను ఆడియన్స్ సపోర్ట్ చేస్తారు’ అని ధీమా వ్యక్తం చేశారు. కాగా.. మిన్హాజ్ రూమి, యష్నా ముత్తులూరి, తనుజా మధురపంతుల, ధీరజ్ బండి తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ‘దేవ్ పారు’ చిత్రానికి అఖిల్ రాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. లోడీ ఫాహద్ అలీఖాన్ నిర్మిస్తున్నాడు.

## గ్లామర్ షో చేయడం తప్పేమీ కాదు..



ఇండస్ట్రీలో కొందరు హీరోయిన్లు సినిమా అవకాశాలు రాకపోవడంతో గ్లామర్ షో చేస్తూ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నారు. కొంతమంది హీరోయిన్‌గా అవకాశాలు రాకపోయినప్పటికీ క్యారెక్టర్, ఆర్టిస్ట్‌గా, విలన్‌గా, స్పెషల్ సాంగ్స్ వంటివి చేస్తూ తమ పాపులారిటీని పెంచుకుంటున్నారు. ఇక తెలుగు, తమిళ, మలయాళ సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్న వారిలో మడోన్నా సెబాస్టియన్ ఒకరు. ప్రేమమ్, శ్యామ్ సింగరాయ్ వంటి చిత్రాలతో ప్రేక్షకుల మన్ననలు పొందిన ఈ భామ పెద్దగా ఫేమ్ సంపాదించుకోలేకపోయింది. అయినప్పటికీ కొద్ది కాలంపాటు సైలెంట్‌గా ఉన్న మడోన్నా.. గత కొద్ది రోజులుగా అందరి హీరోయిన్లలా గ్లామర్ షో చేస్తూ జనాలను ఆశ్చర్యపరుస్తోంది. పొట్టి బట్టలు ధరిస్తూ గ్లామర్ షోతో రెచ్చిపోతూ అందరికీ షాకిస్తోంది. దీంతో వాటిని చూసిన నెటిజన్లు కొందరు అసభ్య కామెంట్లు చేస్తూ అవకాశాల కోసమే ఇలా చేస్తుందని దారుణంగా విమర్శలు చేస్తున్నారు. ఇక ఈ కామెంట్లు చూసిన మడోన్నా సోషల్ మీడియాలో ద్వారా స్పందించి తనను విమర్శిస్తున్న వారికి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. “గ్లామర్ షో చేయడం తప్పేమీ కాదు. కానీ గ్లామర్‌కు, అసభ్యతకు మధ్య వ్యత్యాసం ఏంటనేది తెలిస్తే చాలు. మీరెవరు నాకు సలహాలు ఇవ్వాల్సిన అవసరం లేదు. ప్రతిదీ నాకు తెలుసు. నేనేం చేస్తున్నానో కూడా నాకు తెలుసు. కాబట్టి ఎవరి పని వారు చూసుకుంటే మంచిది. ఒకరు ఎలాంటి దుస్తులు ధరించాలనేది మీరు నిర్ణయించేది కాదు. నా బాడీ నా ఇష్టం నాకు నచ్చిన బట్టలు వేసుకుంటాను. మీకు చూడాలని లేకపోతే చూడకండి” అని చెప్పుకొచ్చింది. మొత్తానికైతే గ్లామర్ షో చేయడానికి సిద్ధమని క్లారిటీ ఇచ్చింది. ఈ భామ సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసి ఇప్పుడిప్పుడే తెలుగులో అవకాశాలు అందుకుంటుంది. ప్రస్తుతం ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న ‘స్పిరిట్’ సినిమాలో అవకాశం దక్కించుకున్నట్లు సమాచారం. షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం వచ్చే ఏడాది విడుదల కానుంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787